ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి



విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY






ఆదివారం 08 ఫిబ్రవరి 2026 | సంపుటి: 27 సంచిక: 279
Sunday 08 February 2026 | Vol.No 27 Issue No .279
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in


# మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే

## మరో మూడేళ్లు అధికారంలో ఉండేది మేమే

- అభివృద్ధి చేస్తున్నాం..ఇంకా చేసి చూపిస్తాం
- వికారాబాద్, పరిగి, తాండూర్‌లకు గోదావరి నీళ్లు పారిస్తాం
- కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలేశ్వరంగా మారింది
- దళితుడిని సిఎం చేస్తానని మోసం చేసిన చరిత్ర దాగదు
- బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొట్టండి
- వికారబాద్ జిల్లా పర్యటనలో సిఎం రేవంత్ పిలుపు

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేది మళ్లీ కాంగ్రెస్ పార్టీయేనని సిఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మీరిచ్చిన అధికారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని అంటూ..వికారాబాద్, తండూర్, పరిగి ప్రాంతాలకు గోదావరి జలాలను తరలిస్తామని అన్నారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబే సాక్ష్యం అంటూ హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నారాయణపూర్‌లో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతిబాట బహిరంగ సభ పాల్గొన్నారు.






హైదరాబాద్,ఫిబ్రవరి 7 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంజూరైన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ తన స్వార్థం కోసం అటకెక్కించారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాకు 3 టీఎంసీల గోదావరి జలాలను అందిస్తే లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చేవేనని, కానీ కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల జిల్లా రైతాంగం బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ లక్ష కోట్లు వెచ్చించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడు ఏళ్లలోనే 'కూలేశ్వరం'గా మారిందని, ఆ ప్రాజెక్టు నిధులతో ఆయన కుటుంబ సభ్యులు ఫామ్ హౌసులు కట్టుకుని వ్యాపారాలు చేసుకున్నారని ఆరోపించారు. తాండూరు, పరిగి , వికారాబాద్ ప్రాంతాలను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, తప్పులను సరిదిద్దుకుంటూ తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం ముందుకు వెళుతోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్, కేంద్రంలో పన్నెండేళ్లుగా ఉన్న మోదీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించిన ఆయన, బీజేపీ , బీఆర్ఎస్ పార్టీల మధ్య 'చీకటి ఒప్పందాలు' ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ కార్యకర్తలు తమ బీ-ఫామ్‌లను బీఆర్ఎస్ ఆఫీసుల మిగతా 2లో..

# మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు

- కౌలాలంపూర్‌లో ప్రధాని మోడీ ప్రకటన
- ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు




కౌలాలంపూర్,ఫిబ్రవరి 7 : మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు చేయనున్నట్టు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రెండ్రోజుల మలేసియా పర్యటన నిమత్తం శనివారంనాడు కౌలాలంపూర్ చేరుకున్న ఆయనకు మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సాదర స్వాగతం పలికారు. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ప్రవాస భారతీయులు ఆహ్వానం పలికారు. అనంతరం కౌలాలంపూర్ లోని భారత సంతతి ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో మోదీ పాల్గొన్నారు. భారత్ పదేళ్లలో మిగతా 2లో..

# మున్సిపాలిటీలన్నీ మా ఖాతాలోకే

- అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్‌కే ప్రజల మద్దతు
- విపక్షాలు అభివృద్ధికి అడ్డం పడుతున్నాయి
- మంత్రి పొన్నంతో కలసి మీడియా సమావేశంలో తుమ్మల



సిద్దిపేట,ఫిబ్రవరి 7 : పంచాయితీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తామని, మెజార్టీ సీట్లను కాంగరెస్ గెలుచుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండు సంవత్సరాలుగా అసాధ్యమని భావించిన ఎన్నో సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరించిందని స్పష్టం చేశారు. కేవలం అసూయతోనే ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, ప్రజలు వారిని ఎప్పుడో తిరస్కరించారని ఆయన ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వేదికగా జరిగిన మీడియా సమావేశంలోతుమ్మల నాగేశ్వర్ రావు ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక నిర్ణయాలను మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలోనే మిగతా 2లో..

# విద్యతో పాటు సంస్కారం కూడా నేర్పండి

- పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలదే
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు




విశాఖపట్నం,ఫిబ్రవరి 7 : విద్యాసంస్థల్లో పిల్లలకు విద్యతో పాటు సంస్కారాన్ని కూడా నేర్పించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. పిల్లలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలపై ఉందన్నారు. చదువు అంటే కేవలం ఉద్యోగం సంపాదించడమే కాదని, సమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తులుగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. అభివృద్ధి అంటే భవనాలు కట్టడం మాత్రమే కాదని, ప్రకృతిని కాపాడుకునే బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. పెందుర్తిలోని బాలాజీ హై ఫీల్డ్స్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం.. భారతదేశమని అన్నారు వెంకయ్యనాయుడు. ఈ మధ్యకాలంలో కొంతమంది నాయకులు విర్రవీగుతూ బూతులు తిడుతున్నారని విమర్శించారు. అలాంటి వారికి ప్రజలు పోలింగ్ బూత్‌లోనే తగిన సమాధానం చెప్పాలన్నారు. రాజకీయ నాయకులకు బూతులు మిగతా 2లో..

# ఆధిపత్య పోరు కావాలా..అభివృద్ధి కావాల?

- తూప్రాన్‌లో నేతల గొడవలతో అభివృద్ధి వెనక్కు
- మున్సిపల్ ప్రచారంలో హరీష్ రావు విమర్శలు



గజ్వేల్,ఫిబ్రవరి7 : తూప్రాన్‌లో కాంగ్రెస్ నాయకుల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోందని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు అన్నారు. నర్సారెడ్డి, మైనంపల్లి మధ్య ఆధిపత్యం కోసం ప్రజలను బలి చేస్తున్నారని మండిపడ్డారు. మీకు ఆధిపత్య రాజకీయాలు కావాలా? లేక అభివృద్ధి కావాలా? ఆలోచించండని ప్రజలకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తూప్రాన్‌లో హరీశ్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా అల్లాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో హరీశ్‌రావు ప్రసంగించారు. అక్కడి నుంచి తూప్రాన్ బస్టాండ్ వరకు భారీ రోడ్ షో నిర్వహించారు. మిగతా 2లో..

# పోచారం కాంగ్రెస్‌లోకి ఎందుకెళ్లారు

- ప్రజలంతా ఆయనను నిలదీయాల్సిందే
- గతంలో తిట్టిన కాంగ్రెస్ పంచన చేరిన పోచారం
- అమలుకాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్
- బాన్సువాడ కార్నర్ మీటింగ్‌లో కెటిఆర్ విమర్శలు



కామారెడ్డి,ఫిబ్రవరి7 : కాంగ్రెస్ పార్టీలోకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు పోయారో బాన్సువాడ ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో స్వర్ణయుగం నడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పేదల కోసం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. కానీ అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ముందుగా కొయ్యగుట్టలో అమర వీరుల స్తూపం వద్ద కేటీఆర్ నివాళు లర్పించారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి మిగతా 2లో..

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

- బస్తర్ జిల్లాలో లొంగిపోయిన 51మంది మావోలు




రాయపూర్,ఫిబ్రవరి 7 : మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ జిల్లా బస్తర్ డివిజన్‌లో 51 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు ఉంది. వీరంతా బస్తర్ ఎస్పీ జితేందర్ యాదవ్ సమక్షంలో శనివారంనాడు లొంగిపోయారు. బస్తర్ జిల్లా మిగతా 2లో..

# దేశ ప్రగతిని చాటేలా కేంద్ర బడ్జెట్

- భవిష్యత్ దిక్సూచిగా ప్రతిపాదనలు
- బడ్జెట్‌పై చర్చలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు




రాజమహేంద్రవరం,ఫిబ్రవరి7 : బడ్జెట్ ప్రజలకు మేలుచేసేదిగా, దేశ అభివృద్ధికి దోహదపడేదిగా ఉందని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు మిగతా 2లో..

# దేశ సాంకేతిక రంగంలో మలుపురాయి

- అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీ
- 50 ఎకరాల్లో కార్యాలయాలకు శంకుస్థాపన



అమరావతి,ఫిబ్రవరి 7: దేశ భవిష్యత్తు సాంకేతిక రంగాన్ని మలుపు తిప్పే చరిత్రాత్మక ఘట్టానికి అమరావతి వేదిక అయ్యింది. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో రూపొందించిన 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం పునాదిరాయి పడింది. హైదరాబాద్ హైటెక్ సిటీతో మారిన టెక్నాలజీ గతి, ఇప్పుడు అమరావతి క్వాంటమ్ వ్యాలీతో మరింత జోరుగా ముందుకు సాగనుంది. ప్రపంచంలోనే మిగతా 2లో..

## క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్

- ఆనాడు హైటెక్ సిటీతో టెక్నాలజీ రంగంలో పెనుమార్పులు
- ఇప్పుడు ప్రపంచానికి దిక్సూచిగా అమరావతి క్వాంటమ్
- శంకుస్థాపన కార్యక్రమంలో సిఎం చంద్రబాబు



# టెక్నాలజీ కన్నా ముందే బాబు ఆలోచనలు

- క్వాంటమ్ గురించి అందరికన్నాముందే చర్చ
- క్వాంటమ్ టెక్నాలజీ హబ్‌గా అమరావతి
- ఎపి ఐటి శాఖ మంత్రి లోకేశ్



అమరావతి,ఫిబ్రవరి7 : భారతదేశ ఐటీ విప్లవానికి హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా నిలిస్తే.. రాబోయే రోజుల్లో ప్రపంచ 'క్వాంటం విప్లవానికి' అమరావతి ప్రధాన కేంద్రంగా మారుతుందని ఏపీ మంత్రి నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి క్వాంటం టెక్నాలజీస్ హబ్ మిగతా 2లో..

## విద్యతో పాటు సంస్కారం కూడా నేర్పండి

మాట్లాడటం ఒక ఫ్యాషన్‌లా మారిపోయిందని మండిపడ్డారు. ఎంత ఎక్కువ బూతులు మాట్లాడితే అంత పబ్లిసిటీ వస్తుందని కొందరు భావిస్తున్నారని విమర్శించారు. రాజకీయ నాయకులు అందరికీ ఆదర్శంగా ఉండాలని మాజీ ఉపరాష్ట్రపతి సూచించారు. కార్యక్రమంలో పెందుర్తి శాసనసభ్యులు కంచికల రమేశ్ బాబు, విశాఖపట్నం మేయర్ పీల శ్రీనివాస్‌లతో పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్కూల్ పిల్లలతో కొంతసేపు సరదాగా మాట్లాడిన మాజీ ఉపరాష్ట్రపతి.. ఆ తర్వాత స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.

## టెక్నాలజీ కన్నా ముందే బాబు ఆలోచనలు

ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన తన మనసులోని మాటను పంచుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. 'క్వాంటం టెక్నాలజీ అంటే ఏమిటో నేను మొదటిసారి చాట్ జీపీటీని అడిగి తెలుసుకున్నాను. కానీ, అప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తు గురించి మాట్లాడుతున్నారు. ఆయన విజన్ ఎప్పుడూ టెక్నాలజీ కంటే ముందే ఉంటుంది' అని కొనియాడారు. అమరావతి నగరం కేవలం పరిపాలనకే పరిమితం కాదని.. అది టెక్నాలజీ, కమ్యూనికేషన్, ఇన్నోవేషన్‌కు హబ్ అని లోకేష్ స్పష్టం చేశారు. అమరావతిని ప్రపంచంలోని టాప్ 3 'క్వాంటం వ్యాలీ'లలో ఒకటిగా నిలబెట్టడం తమ లక్ష్యమని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఒక 'స్టార్టప్ స్టేట్' అని, అభివృద్ధి కోసం తాము ఎంతో ఆకలితో ఉన్నామని, అందుకే శరవేగంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టును ఏపీకి కేటాయించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే 'క్వాంటం వ్యాలీ' అనే వినూత్న ఆలోచనకు మూలకారకులైన కామకోటి గారికి లోకేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌ను చంద్రబాబు నాయుడు ఐటీ రంగంలో ప్రపంచ పటంలో నిలిపారని, నేడు అమరావతిని క్వాంటం టెక్నాలజీ ద్వారా గ్లోబల్ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలుపుతామని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సెమీకండక్టర్, క్వాంటం రంగాల్లో వస్తున్న భారీ పెట్టుబడులు ఏపీ యువతకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తాయని ఆయన పేర్కొన్నారు.

## దేశ ప్రగతిని చాటేలా కేంద్ర బడ్జెట్

రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం కేంద్ర బడ్జెట్ 2026-27పై మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బ్జడెట్ ఎన్నికల బ్జడెట్ కాదని, రాజకీయాలు పక్కనపెట్టి 140 కోట్ల మంది భారతీయుల కోసం బ్జడెట్‌ను ప్రవేశపెట్టారని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. 2014కు ముందు ప్రపంచంలో అత్యంత బలహీన దేశాల్లో భారత్ ఒకటిగా ఉండేదన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఇప్పుడు నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదో సారి బ్జడెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. 7 శాతం వృద్ధి రేటు సాధించేందుకు తయారీ రంగంపై ప్రధానంగా దృష్టి పెట్టారని అన్నారు. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించేందుకు ఏపీకి కేంద్రం సహకరిస్తుందని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని.. ప్రపంచ దేశాలు భారత్‌తో కలిసి పనిచేయడానికి ముందుకు వస్తున్నాయని కేంద్రమంత్రి వెల్లడించారు. తంవ్యాప్తంగా 74 ఎయిర్‌పోర్టులు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 164కు పెంచామని కేంద్రమంత్రి చెప్పారు. విమానాల తయారీకి బ్జడెట్‌లో అవకాశాలు కల్పించామని తెలిపారు. ఏపీలో తాగునీటి అవసరాల కోసం రూ.840కోట్లు కేటాయించారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం రూ.13 వేల కోట్లు కేంద్రం కేటాయించిందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 52 ఎకరాల భూమి కేటాయించిందని, పనులు వేగవంతంగా జరుగుతున్నాయని కేంద్రమంత్రి చెప్పారు. 2026 బ్జడెట్‌లో ఏపీకి అనేక కేటాయింపులు జరిగాయన్నారు. ఏపీలో నూతన రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.10,134 కోట్లు ప్రకటించారని, అమరావతి కోసం రూ.1,120 కోట్లు కేటాయించారని వివరించారు. అమరావతిలో ఇప్పుడు 24 గంటలూ పనులు జరుగుతున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. హకారంతోనే గత 20 నెలల్లో కూటమి ప్రభుత్వం అనేక విజయాలు సాధించిందన్నారు. ఈ విజయాలు మరో 20 సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షించారు. 'పండ్లు కాసే సమయంలో కసాయి వాడికి అప్పగించవద్దు' అని అన్నారు. రాష్ట్రానికి బలమైన పునాదులు పడుతున్నాయని వ్యాఖ్యానించారు. గతంలో రాజధాని అంటే చెప్పుకోలేకపోయామన్నారు రామ్మోహన్ నాయుడు. పోలవరాన్ని సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రం నిధులు ఇస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషితో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.13 వేల కోట్లు కేంద్రం ఇచ్చిందన్నారు. ఇటీవల జనవరిలో విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ తొలిసారిగా రూ.52కోట్ల లాభాలు సాధించిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

ప్రధాన కార్యాలయమైన జగదల్‌పూర్‌లో బస్తర్ పాండుమ్ 2026 ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర మంత్రి అమిత్‌షా రాయపూర్ వచ్చిన రోజునే ఇంత పెద్దసంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ÷ూగా, జిజాపూర్ జిల్లాలో 20 మంది మహిళా క్యాడర్‌తో సహా 30 మంది మావోయిస్టులు లొంగిపోయారని, మరో 21 మంది సుక్మా జిల్లాలో లొంగిపోయారని ఎస్పీ సుందరరాజ్ తెలిపారు. వీరిలో 14 మంది మహిళా క్యాడర్ ఉన్నారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి కా÷-డగ్గ÷క్స్ వైర్‌లు, జెలటిన్ స్టిక్‌లో స్వాధీనం చేసుకున్నామన్నారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు 50 వేల తక్షణ ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పునరావాస చర్యలతో స్వచ్ఛందంగా వీరంతా లొంగిపోయినట్టు చెప్పారు. కాగా, తక్కిన మావోయిస్టు క్యాడర్ కూడా హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలవాలని, వారికి భద్రత, గౌరవంగా జీవించేందుకు అవసరమైన పునరావసం కల్పిస్తామని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ కోరారు.

## ఆధిపత్య పోరు కావాలా..అభివృద్ధి కావాల?

అనంతరం బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. తూప్రాన్ అభివృద్ధిని గుర్తుచేస్తూ, కాంగ్రెస్ పాలనను ఎండగట్టారు. ఒకప్పుడు తూప్రాన్‌లో మంచినీళ్లు కావాలంటే మూడు రోజులకోసారి వచ్చేవని.. గీతారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బిందెలతో అడ్డం పడి నిరసన తెలిపేవాళ్లు అని హరీశ్‌రావు గుర్తుచేశారు. కానీ కేసీఆర్ వచ్చాక ప్రతి ఇంటికి నల్లా పెట్టి ఆడబిడ్డలకు నీటి కష్టాలను తీర్చారని తెలిపారు. తూప్రాన్‌ను మున్సిపాలిటీ చేసింది, ఆర్డీవో ఆఫీస్ తెచ్చింది, ఫోర్ లైన్ రోడ్లు వేసి హైవేలా మార్చింది కారు గుర్తు కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్ రాకముందు తూప్రాన్‌కు పిల్లనియ్యాలంటే నీళ్లు మోపిస్తారని భయపడేవాళ్లు.. కానీ ఇప్పుడు తూప్రాన్‌కే పిల్లనియ్యాలన్నట్టు పరిస్థితి మారిందని అన్నారు. పది లక్షలు లేని భూమిని కోటి రూపాయలు చేసింది కేసీఆర్. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక భూముల ధరలు పాతాళానికి, బంగారం ధరలు ఆకాశానికి చేరాయని హరీశ్‌రావు అన్నారు. రెండేళ్ల నుంచి తూప్రాన్ అభివృద్ధిని అడ్డుకున్నారని హరీశ్‌రావు తెలిపారు. రోడ్లకు గుంతలు పడితే డాంబర్ వేసే దిక్కు కూడా ఈ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. ?కేసీఆర్ ఉన్నప్పుడు పంట పంటకు రైతుబంధు పడేది. కరోనా కష్టకాలంలో కూడా ఆపలేదని తెలిపారు. రేవంత్ రెడ్డి రెండు రైతుబంధులు ఎగ్గొట్టాడన్నారు. బతుకమ్మ చీరలు బంద్, కేసీఆర్ కిట్ బంద్, గొర్రెల పంపిణీ బంద్, చేప పిల్లలు బంద్, దళిత బంధు బంద్.. అన్నీ బంద్ పెట్టి ప్రజలను గోస పెడుతున్నాడని పేర్కొన్నారు. సద్ది తిన్న రేవు తలవాలి.. మనకు అన్నం పెట్టిన కేసీఆర్ ను మర్చిపోవద్దని అన్నారు. బీజేపీ వాళ్లు ఓట్ల కోసం గిర్ర గిర్ర తిరుగుతున్నారని. వాళ్లు తూప్రాన్‌కు ఏమైనా చేశారా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఒక్క హాస్పిటల్ కట్టించారా? కల్యాణ లక్ష్మి ఇచ్చారా? రూ. 15 లక్షలు వేస్తామని 12 ఏళ్లుగా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు ఇవ్వలేదన్నారు. పువ్వు గుర్తుకు ఓటేసినా, ఓటును మోరీలో పారేసినా ఒక్కటే. అది దండుగ అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే రేవంత్ రెడ్డికి కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. పెన్షన్ ఎప్పుడు ఇస్తావ్ అని అడిగితే లాగుల తొండలు వేస్తా అంటాడని.. హామీలు అడిగితే పేగులు మెడలో వేసుకుంటా అంటాడని.. తులం బంగారం ఏది అంటే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడని అన్నారు. ఇది ఒక ముఖ్యమంత్రి మాట్లాడే భాషేనా? ఇలాంటి బూతుల ముఖ్యమంత్రికి ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ?ఐదేళ్ల కోసం కౌన్సిలర్లను గెలిపించాలని సూచించారు. రెండేళ్ల తర్వాత వచ్చేది మళ్లే కేసీఆర్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. తూప్రాన్ అభివృద్ధి బాధ్యత నాది. ఏ పని ఉన్నా నేను చేసి పెడతా అని హామీ ఇచ్చారు.

## మున్సిపాలిటీలన్నీ మా ఖాతాలోకే

మొట్టమొదటిసారిగా బీసీ కులగణన చేపట్టిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన గర్వంగా ప్రకటించారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకునే నేడు కేంద్ర ప్రభుత్వం కూడా తలవంచి కులగణన చేపట్టబోతోందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ విషయంలో దశాబ్దాల నాటి కల సాకారం చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 13,000 కోట్లు వెచ్చించి పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని ఆయన వెల్లడించారు. గత పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన వారే నేడు నీతులు మాట్లాడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతాంగం, పేదలు, నిరుద్యోగులు సంతోషంగా ఉంటే ఓర్వలేక ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ , పంచాయతీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పని అయిపోయిందని ప్రచారం చేశారు, కానీ ప్రజలు తమ ఓటుతో మమ్మల్ని ఆశీర్వదించి వారికి బుద్ధి చెప్పారు' అని తుమ్మల గుర్తు చేశారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో ప్రతిపక్షాల విమర్శలకు ప్రజలు సమాధానం చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆశించిన స్థాయిలో సహకరించకపోయినప్పటికీ, అవసరమైతే తల తాకట్టు పెట్టయినా సరే అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల తేల్చి చెప్పారు. తాము చేసే పనులే తమకు రక్షణ అని, కాంగ్రెస్ పార్టీ ఎవరి విమర్శలకూ బెదరదని ఆయన స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 100 శాతం కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతోందని ఆయన జోస్యం చెప్పారు.

# మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే

నుండి తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేస్తూ, గల్లీలో పనిచేసే నాయకుడిని చూసి కాకుండా ఢిల్లీలో ఉండే పెళ్లి పెద్దను చూసి ఓట్లు వేయడం ఏమిటని ప్రజలను ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి పలు కీలక ప్రకటనలు చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణను త్వరలోనే పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. మక్తల్, నారాయణపేట , కొడంగల్ నియోజకవర్గాలకు కృష్ణా జలాలను తరలించి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ రోడ్డు పూర్తి కాకపోవడం వల్ల జరిగిన ప్రాణనష్టానికి కేసీఆర్, సబితా ఇంద్రారెడ్డిలే బాధ్యులని విమర్శించిన రేవంత్ రెడ్డి, ప్రస్తుతం కోర్టు కేసులను పరిష్కరించి ఆ రోడ్డు పనులను వేగవంతం చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో రీజనల్ రింగ్ రోడ్డు , రేడియల్ రోడ్లు రాబోతున్నాయని, వికారాబాద్ త్వరలోనే ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చరిత్రను తాను చెరిపేయాలని చూస్తున్నానని కేటీఆర్, హరీష్ రావు చేస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ దొంగ పాస్‌పోర్టుల చరిత్ర, దొంగ నోట్ల వ్యవహారం , దళితుడిని సీఎం చేస్తానన్న దొంగ హామీల చరిత్ర తెలంగాణ ఉన్నంత కాలం చెరిగిపోదని, ఆ 'పాపాల భైరవుడి' చరిత్ర ప్రజలకు గుర్తుండేలా చేసే బాధ్యత తనదని ఆయన వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ లాంటి చిల్లర పనులకు నోటీసులు ఇవ్వక ఏం చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే 70 వేల ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి హామీలను అమలు చేశామని గుర్తు చేస్తూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విషం చిమ్మే పాములకు మళ్ళీ పాలు పోయకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం. అప్పులున్నా.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు చేసుకొని ఫెవికాల్ బంధంతో భాజపా, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నాయి. బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారు. కాంగ్రెస్‌తో పోరాడటం మావల్ల కాదని భాజపాతో బీఆర్ఎస్ కలిసిపోయింది. భాజపా అభ్యర్థుల బీఫామ్‌లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి ఏర్పడింది. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, భాజపా ప్రయత్నించలేదు. ప్రధాని మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, భాజపా నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదు. అడగకుండానే ప్రజలు ఓటేసేవారు. ఓట్లు కావాలి కానీ, ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. తెలంగాణ ఉద్యమ నాయకుడినని చెప్పుకొని కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాలకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మాది అని సీఎం హామీ ఇచ్చారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, కల్లకుంట్ల కిషన్ రావు గుర్తు పెట్టుకోండి తెలంగాణలో మళ్లీ గెలిచేది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐదేండ్ల కోసం ఎన్నికైనం.. మరో ఐదేళ్లు పదవిలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లు పవర్‌లో ఉన్న బీఆర్ఎస్.. 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ఏనాడు మన సమస్యలని పట్టించుకోలేదని విమర్శించారు. మూసీ నది ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని.. అభివృద్ధి పనులకు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ పేరుతో పెళ్లాంమొగుళ్ల మాటలు కుడా విన్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అనైతిక పనులు, తప్పులు చేస్తే నోటీసులు ఇవ్వకపోతే ఏం చేస్తారని ప్రశ్నించారు. దళితలను సీఎం చేస్తానన్న మీ చరిత్రను నేనేలా తూడ్చుతానని.. కేసీఆర్ తెలంగాణ ద్రోహిగా మిగిలిపోతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మొఖం చెల్లకే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదని విమర్శించారు. రెండేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చాం. గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళు తున్నామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలంతా ఆలోచించి ఓటేయాలని సూచించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు స్థానిక నేతలు సభలో పాల్గొన్నారు.

# దేశ సాంకేతిక రంగంలో మలుపురాయి

అత్యాధునిక క్వాంటమ్ హబ్‌ల సరసన అమరావతిని నిలపాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టును సీఎం చంద్రబాబు తలపెట్టారు. క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్నాలజీ సంస్థల పెట్టుబడులు, స్టార్టప్ ఎకో సిస్టం విస్తరణ, లక్షల మంది యువతకు నైపుణ్య శిక్షణ, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించాలని ముఖ్యమంత్రి ఆశిస్తున్నారు. ఆగస్టు నాటికి క్వాంటమ్ వ్యాలీ భవనం సిద్ధం చేసి, డిసెంబరు కల్లా క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దీని ద్వారా దేశంలో క్వాంటమ్ విప్లవానికి నాయకత్వం వహించే అవకాశం రాష్ట్రానికి దక్కనుంది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం గ్రామంలో 'క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీని కోసం ప్రభుత్వం 50ఎకరాలు కేటాయించింది. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు. భారతదేశపు మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావడానికి ఐబీఎం, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ సంస్థలు కీలకంగా వ్యవహరిస్తున్నాయి. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సర్స్, కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ౖ÷నాన్స్ లాంటి కీలక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ చోటు దక్కనుంది. ప్రపంచంలో బోస్టన్, సింగపూర్, షాంఘై లాంటి క్వాంటం కేంద్రాలతో సమానంగా ఇది నిలవనుంది. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' ప్రాజెక్ట్ రాష్ట్రానికి, దేశానికి మైలురాయిగా నిలవనుంది. భారతదేశంలోనే మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌కు అమరావతి వేదిక కానుంది. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సార్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ౖ÷నాన్స్ వంటి కీలక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు, ఉత్పత్తులు, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ విస్తృత అవకాశాలు ఉంటాయి. ప్రపంచంలోనే అత్యాధునిక క్వాంటమ్ హబ్‌ల సరసన అమరావతిని నిలబెట్టాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఈ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్ సంస్థల పెట్టుబడులు, స్టార్టప్ ఎకోసిస్టమ్ విస్తరణ, లక్షలాది మంది యువతకు అధునాతన నైపుణ్య శిక్షణ అందుబాటులోకి వస్తాయి. ఆగస్టు నాటికి భవన నిర్మాణం పూర్తిచేసి, డిసెంబర్‌లోపు క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. క్వాంటమ్ టెక్నాలజీ ద్వారా సామాన్యుడి జీవితంలో గణనీయమైన మార్పులు వస్తాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. దీంతో ఫార్మా రంగంలో పరిశోధనలు వేగవంతం కానున్నాయి. వ్యవసాయంలో వాతావరణ అంచనాలు, నీటి వినియోగం, దిగుబడి అంచనాలు కచ్చితంగా ఉండటం, బ్యాంకింగ్ డిజిటల్ లావాదేవీల భద్రత పెరగడం వంటి అనేక ప్రయోజనాలు లభించనున్నాయి. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రపంచంలోని బోస్టన్, సింగపూర్, షాంఘై వంటి క్వాంటమ్ కేంద్రాలతో సమానంగా నిలవనుంది. భవిష్యత్తులో అమరావతి.. క్వాంటమ్ కంప్యూటర్ల తయారీకి ప్రపంచ కేంద్రంగా మారనుందని ప్రభుత్వ వర్గాలు ధీమా వ్యక్తం చేశాయి. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో క్వాంటమ్ కంప్యూటర్ సెంటర్‌ను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. క్వాంటమ్ వ్యాలీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సహా ఏపీ మంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్, తాడికొండ ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్

అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ భవన నిర్మాణానికి కేంద్రమంత్రి జితేంద్రసింగ్‌తో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. ఆనాడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటుతో టెక్నాలజీ రంగంలో విప్లవం సాధించామని, ఇప్పుడు క్వాంటమ్‌తో మరింత ముందుకు వెళుతున్నామని అన్నారు. ఈ టెక్నాలజీ ద్వారా ఇక్కడి పరిశోధనలు ప్రపంచానికి దిక్సూచి అవతాయనడంలో సందేహం లేదన్నారు. ఇకపోతే రాష్ట్ర భవిష్యత్తు అంతా విద్యార్థులపైనే ఆధారపడి ఉంది. అందుకే నా ఆశన్నీ వారిపైనే. చరిత్ర రాయాలన్నా, దాన్ని తిరగరాయాలన్నా యువతకే సాధ్యం. మన యువత సాంకేతిక రంగంలో క్వాంటం వేగంతో దూసుకెళ్తోంది. క్వాంటమ్ ప్రాజెక్టుకు ఇప్పుడే శంకుస్థాపన చేసుకున్నాం. భవిష్యత్తులో ఇక్కడి నుంచే ఉత్పత్తి, సరఫరా చేస్తాం అని వివరించారు. వాజ్‌పేయ్ హయాంలో హైటెక్ సిటీ.. హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్‌గా మారింది. కానీ, ఈ క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుంది. ప్రపంచానికి సరికొత్త ఆవిష్కరణలు అందించే అవకాశాలు ఇక్కడే ఉన్నాయి. వచ్చే 40 ఏళ్ల అవసరాలు దృష్టిలో పెట్టుకుని ఇవన్నీ చేపట్టాం అని చంద్రబాబు అన్నారు. దేశానికి సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. క్వాంటమ్ మిషన్ కార్యకలాపాలు ఏపీ నుంచే ప్రారంభం కావాలని కోరా. టీసీఎస్, ఐబీఎం, ఎల్‌అండ్‌టీ ప్రతినిధులతో మాట్లాడా. ఒకట్రెండు నెలల్లోనే ఒప్పందాలు పూర్తి కావాలని కంపెనీలను కోరామని అన్నారు. ఈ ఏడాది చివరి నాటికి మొదటి క్వాంటమ్ కంప్యూటర్ రావాలని చెప్పా. ఏప్రిల్ 14న ఇక్కడ మరో రెండు క్వాంటమ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. 2030లోగా 2.5 లక్షల మంది క్వాంటమ్ నిపుణులు కావాలి. దేశంలోని వందమంది ఐటీ నిపుణుల్లో 35శాతం మంది తెలుగువాళ్లే. క్వాంటమ్ కంప్యూటింగ్, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలు ఏపీకి గేమ్ ఛేంజర్లు కానున్నాయని ధీమా వ్యక్తం చేశారు. క్వాంటమ్ వ్యాలీకి శంకుస్థాపన చేసిన ఈరోజు చరిత్రలో నిలిచిపోతుంది. అమరావతి కూడా జితేంద్రసింగ్‌ను ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. ఐటీశాఖను మంత్రి లోకేశ్ సమర్థంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 16న బిల్‌గేట్స్ అమరావతికి వస్తున్నారని సీఎం తెలిపారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పోచారం కాంగ్రెస్‌లోకి ఎందుకెళ్లారు

ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ .. పోచారం శ్రీనివాస్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని నమ్మి గెలిపిస్తే ఏం చేశాడని ప్రశ్నించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన తనయులు దోచుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి గతంలో అన్న విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక ఆంబోతు, రెండు దున్నపోతు లంటూ విమర్శించలేదా అని ప్రశ్నించారు. అయినప్పటికీ వెళ్లి రేవంత్ రెడ్డి పక్కకు చేరాడని విమర్శించారు. ఈ సందర్భంగా గతంలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని రేవంత్ రెడ్డి తిట్టిన తిట్లను ఫోన్‌లో పెట్టి ప్రజలకు వినిపించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బండ కట్టుకొని బాయిలో దుంకాలె అని మండిపడ్డారు. కాంగ్రెస్‌లోకి ఎందుకు వెళ్లారో పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని ఓటేసి గెలిపించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని గల్లా పట్టి అడగాలని సూచించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ సిగ్గు తీసిండని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని కేటీఆర్ అన్నారు. తామే బాన్సువాడను మున్సిపాలిటీ చేశామని గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బాన్సువాడ నియోజకవర్గంలో 10వేల కోట్లతో అభివృద్ధి జరిగిందని వివరించారు. భవనాలు, ఆస్పత్రి, కులసంఘాల భవనాలకు రూ.500 కోట్లు ఇచ్చామని తెలిపారు. 42వేల మందికి ఆసరా పెన్షన్లు, 70 వేల మందికి రైతుబంధు, 14వేల మందికి రైతుబీమా ఇచ్చామని పేర్కొన్నారు. 15 వేల మందికి కల్యాణ లక్ష్మి, 30 వేల మందికి కేసీఆర్ కిట్లు అందించామని చెప్పారు. ఆ నిధులు అన్నీ కేసీఆర్ ఇచ్చిందని.. పోచారం పీకిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌లోకి వెళ్లాక ఒక్క రూపాయి కూడా పోచారం తీసుకురాలేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దని సూచించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేసీఆర్ ఏం అన్యాయం చేశాడని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వేసే ఎంగిలి మెతుకులకు పోచారం ఎగిరెగిరి పడ్డాడని విమర్శించారు. బాన్సువాడ ప్రజలు గులాబీ జెండా ఎగురాలని అనుకుంటున్నారని అన్నారు. పోచారం లాంటి దొంగలకు సద్దులు కట్టింది చాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు.. మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లే బ్యాచ్ అని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు దండుపాళ్యం బ్యాచ్.. స్టువర్టుపురం దొంగలని ఎద్దేవా చేశారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని.. వాటిలో ఒక్క హామీనైనా నెరవేర్చిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో తులం బంగారం లేదు.. స్కూటీలు లేవు.. ఆరు గ్యారెంటీలు లేవని విమర్శించారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదని అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్ చెప్పిన నాలుగు వేల పెన్షన్ ఎవరికైనా వస్తుందా అని ప్రశ్నించారు. ఫ్రీ బస్సు పేరుతో రేవంత్ రెడ్డి మహిళలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మనిషి కాదు అని అన్నారు. మోదీ, రేవంత్ రెడ్డి ఇద్దరూ తోడు దొంగలని ఆరోపించారు. రేవంత్, ప్రధాని మోదీ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌నే గెలిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి ఏనాటికైనా బీజేపీ మనిషే, ఆయన కప్పుకున్న ముసుగు తొలగించి చూడాలని కేటీఆర్ ప్రజలను కోరారు. రేవంత్ ఏనాటికీ కాంగ్రెస్ మనిషి కాలేదని, ఆయన ముందు నుంచి బీజేపీ మనిషి అని, రేవంత్ ముమ్మాటికి బడే భాయ్ తమ్ముడు అని కేటీఆర్ అన్నారు. అందుకే రాష్ట్రంలోని మైనారిటీలు, మత రాజకీయాలను వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ రేవంత్ రెడ్డి కప్పుకున్న బీజేపీ ముసుగును తొలగించి చూడాలని, ఆయన లోపల ఉన్న బీజేపీ నాయకుడిని గుర్తించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.అధికారంలో ఉన్నాం కాబట్టి మున్సిపల్ ఎన్నికల్లో మాకు ఓటు వేయాలని కాంగ్రెస్ చెప్తున్న వాదన అర్థరహితమన్నారు. అధికారంలో ఉండి గత రెండు సంవత్సరాల్లో ఏం చేశారో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాలన్నారు. ఒకవేళ రానున్న రెండు సంవత్సరాల పాటు అధికారంలో ఉంటే.. ఆ తరువాత మా ప్రభుత్వం వస్తుందని, అప్పుడు ఖచ్చితంగా పట్టణాలను కాంగ్రెస్ కంటే గొప్పగా గతంలో మాదిరి అభివృద్ధి చేస్తామని కేటీఆర్ అన్నారు. మైనారిటీలకు, బీసీలకు భారీ ఎత్తున బ్జడెట్ ఇస్తామని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఖచ్చితంగా ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలైతే కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలు పొందిన వాళ్లు మాత్రమే ఆ పార్టీకి ఓటు వేయాలని, మిగిలిన వాళ్లు ఆ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రూ. 4000 పెన్షన్, రూ. 2500 రూపాయలు మహిళలకు, మరోవైపు విద్యా భరోసా కార్డు గానీ, రైతు భరోసా గానీ, కళ్యాణ లక్ష్మి, తులం బంగారం వచ్చిన వాళ్లు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

### మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు

వేగంగా సాధిస్తున్న ప్రగతిని ఈ సందర్భంగా మోదీ వివరిస్తూ, పదేళ్ల క్రితం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం ప్రస్తుతం మూడో స్థానానికి చేరిందన్నారు. ఇండియాలో చదువుకునే విద్యార్థులకు త్వరలోనే తిరువళ్లువర్ స్కాలర్‌షిప్‌లు ఇస్తామని చెప్పారు. యూకే, యూఏఈ, అస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుందని, విశ్వాసం భారతదేశపు బలమైన కరెన్సీగా మారిందని పేర్కొన్నారు. ఇండియాను ఒక పెద్ద మార్కెట్‌గానే గతంలో చూసేవారని, ఇప్పుడు పెట్టుబడులు, వాణిజ్యానికి హబ్‌గా మారిందని మోదీ తెలిపారు. అభివృద్ధికి విశ్వసనీయమైన భాగస్వామిగా భారత్ నిలుస్తోందన్నారు. యూకే, యూఏఇ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, యూఎస్ఏ సహా అనేక దేశాలు ఇండియాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాయని చెప్పారు. మలేసియాను ప్రపంచం లోనే అతిపెద్ద భారతీయ ప్రవాస జనాభాను కలిగిన రెండో దేశంగా మోదీ పేర్కొన్నారు. భారత్-మలేసియా ప్రజల హృదయాలను కలుపుతూ, రెండు దేశాల మధ్య వారధిగా ప్రవాస భారతీయులు నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆహారపు అలవాట్లు, భాషా పరంగా ఎన్నో ఇరుదేశాల ప్రజల మధ్య ఎన్నో సామీప్యాలు ఉన్నాయని అన్నారు. భారతీయ సంగీతం, చలనచిత్రాలకు మలేసియాలో ఎంతో ఆదరణ ఉన్నట్టు విన్నానని, ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా బాగా పాడతారనే విషయం ఇక్కడి వారందరికీ తెలిసిందేనని అన్నారు. భారత్‌కు తిరిగి వచ్చిన చాలామందికి ఈ విషయం తెలియదని, తాను గత పర్యటనలో ఆశ్చర్యానికి గురయ్యానని చెప్పారు. ఇండియాలోని పాపులర్ హిందీ గీతాలను అన్వర్ ఇబ్రహీం ఆలపిస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయని, లెజెండ్రీ ఎంజీఆర్ తమిళ పాటలను ఆయన బాగా ఇష్టపడతారని అన్నారు. దీనికి ముందు, భారత్‌కు చెందిన 800 మందికి పైగా నృత్యకారులు ప్రధానికి విమానాశ్రయం వద్ద స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి మోదీ, అన్వర్ ఇబ్రహీం కలిసి ఒకే కారులో ప్రయాణించారు. భారత సంతతి ఆత్మీయ సమ్మేళనం వద్ద 'భారత్ మాతా కీ జై', 'మోదీ, మోదీ' అనే నినాదాలతో ఆయనకు సాదర స్వాగతం లభించింది.

# సంపాదకీయం

## విపక్షంగా కాంగ్రెస్ వైఫల్యం

దేశంలో రాజకీయ నేతలు బానిస భాజాలంతో బతుకుతున్నారు. అధికారపక్షంపై బట్టకాల్చి మీద పడేస్తే.. తరవాత అధకారం మనదే అన్న ధోరణిలో ఉన్నారు. ఎవరి లక్ష్యమైనా అధికారమే. అధికారంలో ఉన్నవారు దానిని కాపాడుకునే ప్రయత్నం..లేనివారు అధికారంలోకి వచ్చే ప్రయత్నాల్లో విన్యాసాలు చేస్తున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఎవరి పేరుందో వెతికి మరీ విమర్శలకు దిగుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇందులో ముందున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతన్న వేళ సమస్యలపై పోరాటం ఆపేశారు. ప్రజల పక్షాలన పోరాడలేక చతికిల పడ్డారు. పార్లమెంట్‌కు రావడం గోల చేయడం, వాకౌట్ చేయడం ఇదీ విపక్షాలు అలవాటు చేసున్న నమూనా. అధికార బిజెపి ఏదయితే కోరుకుంటుందో అదే చేస్తున్నారు. మనదేశంలో జరిగిన దారుణ ఘటనలకు సంబంధించి కాశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్‌పై చర్చ అసవరం లేదు. దేశంలో జరుగుతున్న సమస్యలపై చర్చ పట్టదు. ఉపాధిపతకానికి గాంధీ పేరు తొలగించారని ఆందోళన చేస్తారు. ఇది ప్రజలకు కూడాగుడ్డా పెట్టేది కాదు. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో రాహుల్ ఓ అసమర్థ నేత అని ఉంది. అది నిజమే అన్నట్లుగా గత పదేళ్లుగా రాహుల్ ప్రజల సమస్యలపై ఒక్కటంటే ఒక్క పోరాటం చేయలేదు. పార్లమెంట్‌లో పోరాడడం లేదు. నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకోవడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఏమైంది అన్న ఆందోళన కలుగుతోంది. నాయకత్వ సమస్య ఈ పార్టీని పట్టిపీడిస్తున్నది. సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిన ఆ పార్టీ నాయకత్వం ఇప్పుడు వెలవెలబోవడానికి కారణం కేవలం రాహుల్ అన్నదే గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీ జవసత్వాలు పొందడానికి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ పాదయాత్ర చేసి ఇప్పుడేమో అచేతనంగా ఉండిపోయారు. పార్టీ జవసత్వాలు కోల్పోవడానికి ఆ పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. నవతరం ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీని తీర్చిదిద్దడంలో, విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం పూర్తిగా విఫలమవుతోంది. వరుస ఓటములతో పార్టీ భవిష్యత్తు మసకబారిన సమయంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ పెద్దగా కార్యాచరణ చూపడం లేదు. మోడీ వైపల్యాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. పార్లమెంటులో వివిధ అంశాలను లేవనెత్తి వాటిపై చర్చించే అవకాశం ఉంటుంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం కావచ్చు, బడ్జెట్ ప్రసంగం కావచ్చు...వీటిపై చర్చలో ప్రభుత్వ విధానాలను ఏకిపారేయవచ్చు. కానీ దానిని ఉపయోగించు కోవడంలో విపక్షనేతగా రాహుల్ పూర్తిగా విఫలం అయ్యారనే చెప్పాలి. సంబంధం లేని మాజీ ఆర్మీ చీఫ్ నరవాణెళి రాతలను ప్రస్తావిచడం ద్వారా అభాసుపాలయ్యారు. ఎందుకంటే ఆ పుస్తకం ఇంకా అచ్చు కాలేదు. ఇలా వరుస వైఫల్యాలను చూసిన తరవాత కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకం కలగడం లేదు. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ ఎందుకు వెనుకబడుతున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్నది పట్టించుకోవడం లేదు. వారి ఆలోచన ల్లో వచ్చిన మార్పు ఏమిటి అన్నది పసిగట్టలేకపోవడమే కారణంగా కనిపిస్తోంది. ప్రజల ఆలోచనల్లో వస్తున్న మార్పును గుర్తించడానికి నిరాకరిస్తూ తుప్పు పట్టిన భావజాలాన్నే కొనసాగించడం వల్లనే కమ్యూనిస్టు పార్టీలు అంతర్థానం అయ్యాయి. వారు ఇప్పటికీ అది గమనించడం లేదు. అమెరికాతో ఒప్పందాన్ని కూడా వ్యతిరేకించడమంటే అంతకు మించిన దౌర్భాగ్యం మరోటి లేదు. ప్రపంచంలో మనదేశం మనుగడ సాగించాలంటే ఒప్పందాలు తప్పవు. ట్రంప్ బెదరింపుల కారణంగా ఇంతకాలం మోడీ నిశ్శబ్దంగా ఉన్నారు. ఇప్పుడు ఒప్పందానికి ఓకే చెప్పిన తరవాత కాంగ్రెస్, కమ్యూనిస్టులు విమర్శలు చేస్తున్నారు. ఇదే వారి నాయకత్వ లోపానికి, అంతర్జాతీయ అవగాహన లేదనడానకి నిదర్శనంగా చూడాలి. ప్రపంచీకరణ కారణంగా కష్టపడే వారికి ఉపాధి అవకాశాలకు కొదవ లేదు. జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడ్డాయి. ఫలితంగా మనవాళ్లు ఏదేశమైన వెళ్లి పనిచేసుకో గలుగుతున్నారు. రాజకీయ పార్టీలు ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా సాగాలి. అవి మన ప్రజలకు ఎలా ఉపయోగమో ఆలోచన చేయాలి. అలా చేయకపోవడం వల్లనే కాంగ్రెస్, కమ్యూనిస్టులు కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమయ్యారు. యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఆలోచనా పరులు లోపించారు. ఒకరిద్దరు రాహుల్‌ను కంట్రోల్ చేస్తున్నారు. అందుకే ఆయన ఆలోచనలు ఎంతసేపు మోడీని దింపడమెలా అన్న ధోరణిలో సాగుతున్నారు. మోడీని దింపేముందు మోడీ పనులను నిలదీవ ప్రయత్నాలు చేయడం లేదు. మోడీని దోషజగా నిలబెట్టే యత్నాలు చేయడం లేదు. తొలి తరం కాంగ్రెస్ నాయకత్వం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహించింది. ఆ తర్వాత దశలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రైవేటీకరణను ప్రోత్సహించారు. పివి నరసింహారావు సంస్కరణ పుణ్యమా అని ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే పేదల సంక్షేమం చేపట్టవచ్చని నమ్మారు. సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగి, మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్న పార్టీ నాయకుడి చర్యలు కాలానుగుణంగా ఉండడం లేదు. ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ, నాయనమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లు అనుసరించిన విధానాలను రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం వల్ల దౌర్భాగ్యంగా చూడాలి. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణంగా వ్యూహ రచన చేస్తూ భారతీయ జనతా పార్టీని విజయపథంలో నిలబెడుతున్నారు. '75 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ యువతను ఆకర్షించడానికి కారణం ఏమిటన్నది ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ తన నాయకత్వ పటిమను బలపర్చుకోకుంటే రాణించడం కలష్టమన్న విషయం రాహుల్ ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

## గచ్చిబౌలి డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి .ఫిబ్రవరి 7 ( విజన్ ఆంధ్ర): రూ.10 కోట్ల 38 లక్షల 50 వేల రూపాయలతో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్ మోహర్ కాలనీ, నల్లగండ్ల విలేజ్ ,నల్లగండ్ల హుడా కాలనీ, సాయి రాం కాలనీ, డైమండ్ హైట్స్, గోపన్ పల్లి తండా, ఎన్టీఆర్ నగర్, సోఫా కాలనీ, గౌల్ దొడ్డి, కేశవ నగర్, నానక్ రాం గూడ,కాజాగుడా, మధుర నగర్,రాయదుర్గం, వినాయక నగర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం, వరద నీటి కాల్వ నిర్మాణము పనులకు,కమ్యూనిటీ హాల్ నిర్మాణము,స్మశాన వాటిక, థీమ్ పార్క్, ఓపెన్ జిమ్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన, వార్డ్ కార్యాలయం ప్రారంభోత్సవం చేసిన పీఏసీ చైర్మన్ . గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్ మోహర్ కాలనీ, నల్లగండ్ల విలేజ్ ,నల్లగండ్ల హుడా కాలనీ, సాయి రాం కాలనీ, డైమండ్ హైట్స్, గోపన్ పల్లి తండా, ఎన్టీఆర్ నగర్, సోఫా కాలనీ, గౌల్ దొడ్డి, కేశవ నగర్, నానక్ రాం గూడ,కాజాగుడా, మధుర నగర్,రాయదుర్గం, వినాయక నగర్ కాలనీలలో రూ. 10 కోట్ల 38 లక్షల 50 వేల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం, వరద నీటి కాల్వ నిర్మాణము పనులకు,కమ్యూనిటీ హాల్ నిర్మాణము,స్మశాన వాటిక, థీమ్ పార్క్, ఓపెన్ జిమ్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన, వార్డ్ కార్యాలయం ప్రారంభోత్సవంను కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి రాగం నాగేందర్ యాదవ్ , నార్నె శ్రీనివాసరావుతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ . ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం గచ్చిబౌలి డివిజన్ పరిదిలోని పలు కాలనీల లో రూ. 10 కోట్ల 38 లక్షల 50 వేల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీల వాసులకు ఉపశమనం లభించింది అని, మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని , శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్చి 15 లోపు పెండింగ్ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలి

**- ఇంజనీరింగ్ అధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**- సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ కొత్త డిజైన్ పై సూచనలు**



కడప,ఫిబ్రవరి 7(విజన్ ఆంధ్ర) జిల్లాలో పెండింగ్ లోవున్న అన్ని రకాల ఎన్ఆర్ఈజీఎస్ పనులను.ఈ ఆర్థిక సవత్సరంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనుల పురోగతిపై.ఎన్ఆర్ఈజీఎస్, పంచాయతీ రాజ్ శాఖ ఇంజినీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లా అభివృద్ధిలో భాగంగా. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను ఈ ఆర్థిక సంవత్సరంలోగా ప్రత్యేకించి మార్చి 15 లోగా పూర్తి చేయాలన్నారు. 100% పూర్తి చేయగల పనులను గుర్తించి వారం రోజుల్లోగా ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 2059 పనులు మంజూరయ్యాయని ఇప్పటికే చాలా పనులు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే పనులు మొదలు పెట్టి పురోగతిలో ఉన్న వాటిని మార్చి 15 లోపు పూర్తి చేయాలన్నారు. కంకా మొదలు పెట్టాల్సిన పనులను కూడా నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయగలిగితేనే మొదలు పెట్టాలన్నారు. త్వరితగతిన చేయగలిగిన గోకులం షెడ్స్, సిసి రోడ్లు, బిటి రోడ్లు, డబ్ల్యూ ఎం రోడ్లు, కాంపౌండ్ వాల్ మొదలైన పనులను ఎంపిక చేసుకుని 100% పూర్తి చేసేలా మొదలు పెట్టాలన్నారు. ఈ విషయంలో లక్ష్యం మేరకు పనుల పూర్తితో పాటు నాణ్యతతో ఎలాంటి రాజీ లేకుండాచూడాలన్నారు. ఆకాంక్ష జిల్లాల అభివృద్ధిలో భాగంగా జిల్లాలో ఎంపికైన మండలాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. అంతేకాకుండా ఆయా మండలాల్లోని అన్ని గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. అలాగే.. ఆయా గ్రామాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల సమన్వయ సహకారంతో.. ఆయా నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న అన్ని రకాల పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ కొత్త డిజైన్ పై.సూచనలు జిల్లాలో చేపడుతున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ల నూతన నమూనాలను పవర్ పాయింట్ ద్వారా ఇంజినీరింగ్ అధికారులకు చూపించిన జిల్లా కలెక్టర్.. కిచెన్ షెడ్ ఔట్ లుక్ డిజైన్ ప్రత్యేకతలను వివరించి అదేలాగున పనులను చేపట్టాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో డ్వామా పీడి అదిశేషారెడ్డి,పంచాయతీరాజ్ ఎస్ఈ మద్దయ్య, ఆయా శాఖల డివిజనల్ స్థాయి ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే సరైన నాయకున్ని ఎన్నుకోవాలి




మున్సిపాలిటీ లు అభివృద్ధి చెందాలంటే వార్డుల కోసం పాటుపడే సరైన నాయకులని ఎన్నుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో డి.ఆర్.డి.ఓ నాగిరెడ్డి, భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ రామలింగం , ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో ఆర్డిఓ కృష్ణారెడ్డి, మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో అడిషనల్ డి ఆర్ డి ఓ సురేష్, పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో తహసిల్దార్ శ్రీనివాస్, కమిషనర్ అంజన్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఆర్డీవో శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా ఓటర్లతో తమ ఓటును డబ్బుకు ,మద్యానికి, ఇతరత్ర ప్రలోభాలకు లొంగకుండా నిజయమైన , ఒక మంచి వార్డు మెంబర్ ను ఎంచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కుప్రజాస్వామ్య పునాది అని,ఓటరు గా నమోదు అయిన ప్రతీ ఒక్కరు ఓటు వేయాలన్నారు.ఓటు హక్కు వినియోగం, అవగాహన ర్యాలీలు చేయడం వలన మార్పువస్తుందన్నారు.ఇప్పుడు విద్యార్థుల కావొచ్చు కానీ రాబోయే రోజుల్లో విద్యార్థులందరూ ఓటర్ లు అవుతారన్నారు.ఓటర్లు డబ్బులకు , మద్యానికి ,గిఫ్ట్ లకి,బిర్యానీకి లేక వేరే ఇతర కానుకలలు ఇచ్చేవారికి ఓటు వేస్తే ఎన్నికల తర్వాత గెలిచిన అభ్యర్థిని వార్డు అభివృద్ధి పై అడిగే హక్కుని కోల్పోతాం అన్నారు.మీ ఇంట్లో లేదా మీరు కలిసి పని చేసే చోట మంచి నాయకులను ఎంచుకోవడం వలన మన వార్డు లు అభివృద్ధి చెందుతుందని చర్చించుకోవాలన్నారు.అభ్యర్థులు ఇచ్చే ప్రలోభాలకు లోబడకుండా ఒక మంచి వ్యక్తిని అందరూ మెచ్చే విధంగా ఎంచుకోవాలన్నారు. ఎవరికి ఓటు వేస్తే మనకి ఉపయోగం ఉంటుందని, అవసరానికి ఎవరైతే అందుబాటులో ఉంటారో, ఎవరు అభివృద్ధి చేస్తారో వారికి ఓటు వేసేలా అందరూ కలసి చర్చించుకోవాలన్నారు. ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవడం వలన వార్డు ల అభివృద్ధిలో ముందు వుంటాయని తెలిపారు.మీరు మీ వార్డులలో కూడా మా ఓటు ని అమ్ముకోము స్వచ్ఛందంగా ఓటు ని వినియోగించుకుంటాం అని బోర్డులు ఏర్పాటు చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విద్యార్థులు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

**07, 08 తేదీల్లో ఫెసిలిటేషన్ సెంటర్లలో ఓటు హక్కు వినియోగం : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6( విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వారావుపేట ఇల్లందు మరియు కొత్తగూడెం మున్సిపాలిటీల పరిధిలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల విధుల్లో నియమితులైన అధికారులు ఉద్యోగులు పోలింగ్ సిబ్బంది మరియు సహాయక సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉండటం వలన పోలింగ్ రోజున తమ స్వంత పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేయలేని సిబ్బంది ప్రజాస్వామ్య హక్కును కోల్పోకుండా ఉండేందుకు, Conduct of Elections Rules, 1961 లోని రూల్ 27A, రూల్ 28 మరియు Representation of the People Act, 1951 లోని సెక్షన్ 60 ప్రకారం ఈ పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు అశ్వారావుపేట, ఇల్లందు మరియు కొత్తగూడెం మున్సిపాలిటీలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఓటు హక్కు కలిగిన ఎన్నికల సిబ్బంది కొత్తగూడెం మరియు పాల్వంచ మున్సిపాలిటీ కార్యాలయాలలో, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్లు ఇల్లందు మున్సిపాలిటీ కార్యాలయంలో, అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో ఓటు హక్కు కలిగిన వారు అశ్వారావుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో ఈ నెల 07 మరియు 08 తేదీల్లో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల విధుల్లో నియమితులైన అన్ని శ్రేణుల అధికారులు, ఉద్యోగులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిఘా బృందాలు డ్రైవర్లు భద్రతా సిబ్బంది తదితరులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఇందుకోసం ఎన్నికల విధుల ఉత్తర్వు ప్రతిలిపి ఉద్యోగ గుర్తింపు కార్డు ఓటర్ గుర్తింపు కార్డు (ఈ పి ఐ సి) మరియు ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. ఫెసిలిటేషన్ సెంటర్లలో అవసరమైన పత్రాల ధృవీకరణ అనంతరం పోస్టల్ బ్యాలెట్ పేపర్ జారీ చేయబడుతుందని నిర్ణీత విధానంలో గోప్యంగా ఓటు వినియోగించి సీల్ చేసిన ఎన్వలప్‌ను రిటర్నింగ్ అధికారి సమక్షంలో ఏర్పాటు చేసిన సీల్ చేయబడిన పోస్టల్ డ్రాప్ బాక్స్‌లో వేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియ పూర్తిగా గోప్యతతో ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి మరియు సిబ్బంది తమ ప్రజాస్వామ్య హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఇందుకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడినదని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. నిర్ణీత తేదీల్లో అందరూ వ్యక్తిగతంగా హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ తీరు 'పాత పనులకు కొత్త రంగులు పూయడమే'

**బిఆర్ఎస్ యువనేత, కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ విమర్శ**

**15వ వార్డులో జోరుగా కుందుటి మహేశ్వరి నరేందర్ ప్రచారం**

రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 07(విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా చేసిన అభివృద్ధి ఏమీ లేదని, గతంలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన పనులనే ఇప్పుడు కొత్తగా చూపిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని బిఆర్ఎస్ యువనేత రవీందర్ యాదవ్ విమర్శించారు. శనివారం 15వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కొందుటి మహేశ్వరి నరేందర్ మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మోసపూరిత పాలనను ప్రజలు గమనిస్తున్నారని, మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పేలా ప్రజలు నిర్ణయం తీసుకుపోతున్నారని ఆయన వివరించారు. కాంగ్రెస్ మోసపూరిత పథకాలతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. షాద్నగర్ మున్సిపల్ పీఠం మరో మారు టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోబో తుందని అన్నారు. ఈ వార్డు లో ఉన్న మా పార్టీ అభ్యర్థి ఇప్పటికి రెండు పర్యాయాలు కౌన్సిలర్‌గా చేసిన అనుభవం ఉందని, ఆ అనుభవంతో వార్డును మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తారని ఆయన ప్రజలకు వివరించారు.



వార్డు ఏదైనా.. అభివృద్ధి ఒక్కటే మా లక్ష్యం

మున్సిపల్ మాజీ చైర్మన్

ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్ మాట్లాడుతూ, పదవులు ఉన్నా లేకపోయినా తమ లక్ష్యం ఎప్పుడూ ప్రజల సేవ, అభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. వార్డు పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతంలో తాము చేపట్టిన అభివృద్ధి పనులే మహేశ్వరి నరేందర్‌ను గెలిపిస్తాయని పేర్కొన్నారు. ప్రజలు ఆలోచించి, అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల వేళ పోలీసుల తనిఖీలు



నిజాంపేట : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. రామాయంపేటలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 11న మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తారన్నారు. ప్రధాన చౌరస్తాల వద్ద క్యాంపులను ఏర్పాటు చేసి మున్సిపాలిటీలోకి వచ్చి వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. 50 వేల కంటే అధిక మొత్తంలో డబ్బులు రవాణా చేయవద్దని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా మద్యం, డబ్బులు పంచినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కొప్పునూరు గెలుపు.. కోటి కాంతులకు మలుపు..

**7వ వార్డులో మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి ప్రచారం..**

**కాంగ్రెస్ అభ్యర్థి కొప్పునూరు ప్రవీణ్ గెలిపించాలని విజ్ఞప్తి..**

**ఆదరణ అద్భుతం.. కాంగ్రెస్ విజయం ఖాయం: శ్యాంసుందర్ రెడ్డి**



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 07(విజన్ ఆంధ్ర): వార్డులో కొప్పునూరు విజయం కోటి కాంతుల ప్రగతిని తెస్తుందని, కాంగ్రెస్ కు ఓటు వేసి వార్డు ప్రగతికి ప్రాణం పోయాలని మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఏడవ వార్డులో ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏడవ వార్డులో రహదారులు, కాలువలు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి చేశారన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి కొప్పునూరు ప్రవీణ్ ను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అభ్యర్థి కొప్పునూరు ప్రవీణ్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పిస్తే నిరంతరం ప్రజల మధ్య ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, వీరేశం, జగదీశ్వర్, రాయికల్ శీను, జీవీఎస్ శీను, నెహ్రూ, బాలరాజ్, శ్రీధర్, కిశోర్, రమేష్ పాల్గొన్నారు.

## శ్రీ లలిత సహస్రనామ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శివదీక్షా స్వాములకు అన్నప్రసాద పంపిణీ...



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 07 జిల్లా కేంద్రంలోని ఓం నగర్ కాలనీ లో శ్రీలలితా సహస్ర నామ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో 14వ వార్షికోత్సవం సందర్భంగా ఓంనగర్ కాలనీ బోర్డు దగ్గరశివదీక్ష స్వాములకు, కాలినడకన వెళుతున్న శివ భక్తులకు ప్రతిరోజు మడితో కూడిన అన్న ప్రసాదం మధ్యాహ్న సమయంలో,రాత్రి సమయంలో అల్పాహారం, పండ్ల పంపిణీ చేస్తున్నట్లు అధ్యక్షురాలు మిడిదొడ్డి వరలక్ష్మితెలిపారు. ఈనెల12వ తేదీ వరకు శివ స్వాములకు పండ్ల పంపిణీ,ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు,అన్న ప్రసాదం అల్పాహార వసతి ట్రస్ట్ ద్వారా మహిళాభక్తులచే పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. వివరాలకు 9247425889 లో సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ట్రస్టు సభ్యులు, మహిళలు,కాలనీవాసులు,శివ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గులాబీ పార్టీకి భారీ షాక్

**కాంగ్రెస్‌లో చేరిన ఉద్యమకారులు**
**జమ్రుద్ ఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన ఉద్యమకారులు**
**పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిలు**
**11వ వార్డు ప్రచారంలో భాగంగా పార్టీలోకి వచ్చిన నేతలు**
**గుడిపల్లి వినోద బీరప్ప గెలుపు కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తదితర కాంగ్రెస్ నేతలు**

రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 07(విజన్ ఆంధ్ర): షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దశాబ్ద కాలంగా పార్టీని నమ్ముకున్న ఉద్యమకారులు ఇప్పుడు కాంగ్రెస్ బాట పట్టారు. 11వ వార్డు పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా



జమ్రుద్ ఖాన్ నేతృత్వంలో భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఘనంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిలు .స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పార్టీలోకి వచ్చిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో, అభివృద్ధిని వేగవంతం చేయడంలో కాంగ్రెస్ పార్టీ చూపిస్తున్న చొరవను మెచ్చి వీరంతా పార్టీలో చేరినట్లు వారు ప్రకటించారు.

విజయమే లక్ష్యంగా ప్రచారం : 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడిపల్లి వినోద బీరప్ప గెలుపు కోసం ఈ సందర్భంగా నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి లు మాట్లాడుతూ.. ఉద్యమ కాలం నుండి కష్టపడిన నేతలకు బీఆర్ఎస్ పార్టీలో గుర్తింపు లేకపోవడం వల్లే వారంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. 11వ వార్డులో గుడిపల్లి వినోద గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని తద్వారా అభివృద్ధికి బాటలు వేయాలని వారు ప్రజలను కోరారు. ప్రజా పాలనలో ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందన్నారు.

జమ్రుద్ ఖాన్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా చేరికలు : పార్టీ సీనియర్ నేత ఃజమ్రుద్ ఖాన్ నేతృత్వంలో జరిగిన ఈ చేరికలతో 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మరింత బలోపేతమైంది. అభ్యర్థి విజయానికి తమ వంతు కృషి చేస్తామని, వార్డులోని ప్రతి ఓటరును కలిసి ప్రభుత్వ పథకాలను వివరిస్తామని చేరిన నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

పార్టీ లో చేరిన వారు వీరే... : బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారిలో ఎం. శివకుమార్, జి. రమేష్, కె. మహేందర్, జి. రంజిత్ కుమార్, కె. మల్లేష్, ఎండీ. సలీమ్, ఎండీ.ఇక్బాల్, ఎ. మహేష్, ఎం. శ్రీను, యాదిరెడ్డి, చోటు, అశోక్ లతో పాటు మరో 10 మంది కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వార్డు ప్రజలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని సందడి చేశారు.

## తెలంగాణ లో మున్సిపల్ ఎన్నికల్లో 75% పైగా గెలుస్తాం

షాద్ నగర్: తెలంగాణలో జరగనున్న మునిసిపల్ ఎన్నికల్లో 75 శాతం పైగా గెలుస్తామని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. షాద్ నగర్ లో అయన ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు. సంక్షేమ మే మా అభ్యర్థులను గెలిపిస్తుందని అన్నారు. అమ్మా.. బాగున్నారా.. మా పాలన ఎలా ఉంది.. పథకాలు అందుతున్నాయా.. మీ ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉంది.. అంటూ మంత్రి ఓటర్లను పలకరించారు. 14వ వార్డు అభ్యర్థి అందెమోహన్ తరపున ఇంటింటి ప్రచారానికి వచ్చిన ఆయన స్థానిక భవాని మాత ఆలయం వద్ద రచ్చబండ ఏర్పాటు చేసి మహిళలతో మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పలువీధుల్లో తిరిగి కాంగ్రెస్ పాలన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. తమ అభ్యర్థి అందెమోహన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో 75% పైగా గెలుస్తుందని అన్నారు. ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తుందన్నారు. సీఎం పని తీరుతో ప్రజలు సంతృప్తి గా ఉన్నారన్నారు.

## అభివృద్ధి చూసి ఆదరించండి కాంగ్రెస్ పార్టీని గెలిపించండి ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) ఫిబ్రవరి 07: నాగర్ కర్నూల్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 24 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ఇంటింటా ప్రచారం. పట్టణంలో ప్రతి ఒక్కరూ విద్యావంతులు విద్యార్థులు మేధావులు జర్నలిస్టులు వ్యాపారవేతలు పారిశ్రామికవేతలు ఉద్యోగస్తులు మహిళా సంఘాల నేతలు వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన నాయకులు అందరూ కూడా పట్టణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషిచేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరే విధంగా ప్రతి పేద కుటుంబం అభివృద్ధి చెందే విధంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. కొందరు గత పది సంవత్సరాల కాలంలో అనేక అవినీతి కి పాల్పడి డబ్బులు సంపాదించుకొని వ్యాపారమే రాజకీయం అనే విధంగా కొనసాగిన గత పాలకులు మరోసారి పట్టణ ప్రజలను మభ్య పెట్టే విధంగా కొనసాగుతున్నారు గతం నీ దృష్టిలో ఉంచుకొని ప్రజా పాలన మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు దృష్టిలో ఉంచుకొని హస్తము గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో అన్ని వార్డులను గెలిపించాలని ఆయన కోరారు. సీనియర్ జర్నలిస్టులు పి విజయ్ కుమార్ మాజీ కౌన్సిలర్ జక్కా రాజ్ కుమార్ రెడ్డి, తెలకపల్లి మండల మాజీ ఎంపీపీ బండ పర్వతాలు గౌరిడిపల్లి ఉపసర్పంచ్ బాలగౌడ్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు,

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ శాఖ
**(ఫారం-7)**
(ప్రాథమిక ప్రకటన)
(భూసేకరణ, పునరుపాధి,పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013
(కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1)రూల్ (25)(1)అనుసరించి)

నెం.జి2/20/2017 తేది: 28.01.2026

(భూసేకరణ, పునరావాస,పున:స్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టం-2013 (చట్టం30/2013) సెక్షన్19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పున:స్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25(1) ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం,శాత్రాజ్‌పల్లి గ్రామ శివారు నందలి విస్తీర్ణం ఎ.31.30 1/2 గుం.లు భూమి ప్రజా ప్రయోజనార్థం నిమిత్తము అనగా కొత్త బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ మనోహరాబాద్ నుండి కొత్తపల్లి రైల్వేలైన్ నిర్మాణము కొరకు ఈ దిగువ చూపిన భూమి అవపరమైయున్నదని జిల్లా కలెక్టర్,రాజన్న సిరిసిల్ల గారు భావించినందున, భూసేకరణ, పునరావాస, పున:స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టం,2013 (చట్టం 30/2013)

కావున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం,శాత్రాజ్‌పల్లి గ్రామ శివారు నందలి విస్తీర్ణం ఎ.31.301/2 గుం.లు భూమికి కొంచం ఎక్కువగా గాని,తక్కువగా గాని ఇట్టి భూసేకరణ చట్టంలోని సెక్షన్ 19(1) ప్రకారము డిక్లరేషన్ జారీ చేయనైనది.ఇట్టి భూమి మరియు భూయజమానుల వివరములు ఈ క్రింద తెలిపిన విధముగా ప్రకటించనైనది.

షెడ్యూల్

గ్రామము పేరు: శాత్రాజ్‌పల్లి మండలం: వేములవాడ జిల్లా:రాజన్న సిరిసిల్ల

| క్రమ సంఖ్య | సర్వే నెం. | భూమి విధం (పట్టా/ ప్రభుత్వ ఇనాం | (భూమి రకం (ఖుష్కి/ తరి) | పట్టాదారు/ అనుభవదారు పేరు మరియు తండ్రి లేదా తల్లి పేరు | విస్తీర్ణం | ఇతర వివరములు (బావులు, నిర్మాణములు,చెట్లు వగైరా |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 275 | పట్టా | Dry | మేడుదుల రాజేష్ s/o ఎల్లయ్య | 0.01 | - |
| 2 | 275 | పట్టా | Dry | మాదిరమల్లేష్ s/o కొమురయ్య (Ac.0-04 1/4) మాదిర పోచమల్లయ్య కొమురయ్య (Ac.0-04 1/4) | 0.08 1/2 | - |
| 3 | 275 | పట్టా | Dry | మేడుదుల దేవవ్వ w/o కొమురయ్య | 0.231/2 | - |
| 4 | 275 | పట్టా | Dry | చిత్రంప్రసాద్ s/o చిన్నభూమయ్య | 1.22 | - |
| 5 | 275 | పట్టా | Dry | నాగుల నిర్మల w/o శంకర్ | 0.12 | - |
| 6 | 275 | పట్టా | Dry | చిత్రం ఎల్లమ్మ s/o మల్లయ్య | 0.011/2 | - |
| 7 | 275 | పట్టా | Dry | నాగుల లచయ్య s/o భూమయ్య | 0.311/2 | - |
| 8 | 275 | పట్టా | Dry | రాచర్ల శ్రీనివాస్ s/o నర్సయ్య | 0.331/2 | - |
| 9 | 277 | పట్టా | Dry | ఏనుగు కిషన్‌రెడ్డి s/o లచ్చిరెడ్డి | 2.27 | పైపు లైన్,వేప-1త |
| 10 | 278 | పట్టా | Dry | గుంటి లచ్చయ్య s/o మల్లయ్య | 0.31 | - |
| 11 | 278 | పట్టా | Dry | చల్ల నారాయణ s/o భూమయ్య | 1.06 | బావి,పైపు లైన్, (బావి వివాదం-చల్ల రాములు భూమయ్య & చల్ల చంద్రయ్య భూమయ్య కొబ్బరి-1,చింత-1, వేప-1,అరటి -2 |
| 12 | 278 | పట్టా | Dry | చల్ల నారాయణ s/o భూమయ్య | 0.05 | - |
| 13 | 279 | పట్టా | Dry | చేన్నడి ప్రభాకర్‌రావు s/o రంగారావు | 0.031/2 | - |
| 14 | 280 | పట్టా | Dry | సురికంటి లక్ష్మి w/o మాధవరెడ్డి | 2.24 | బోర్-2,పైపులైన్ చింత, cc floor (కళ్ళం) |
| 15 | 280 | పట్టా | Dry | చేన్నడి ప్రభాకర్‌రావు s/o రంగారావు | 0.14 | వేవ - 1 |
| 16 | 280 | పట్టా | Dry | శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కాలువ | 1.26 | - |
| 17 | 281 | పట్టా | Dry | సురికంటి లక్ష్మి w/o మాధవరెడ్డి | 0.27 | - |
| 18 | 451 | పట్టా | Dry | అక్కేనపల్లి మహిపాల్ s/oసంజీవ్ | 1.01 | వేవ -3 |
| 19 | 451 | పట్టా | Dry | బావండ్ల మల్లవ్వ w/o ఎల్లయ్య | 0.18 | - |
| 20 | 451 | పట్టా | Dry | బావండ్ల స్వామి s/o మల్లయ్య | 0.291/2 | - |
| 21 | 451 | పట్టా | Dry | ఎడపెల్లి రామయ్య s/o భూమయ్య | 0.271/2 | - |
| 22 | 451 | పట్టా | Dry | పబ్బ వనజ w/o రామచంద్రం | 0.24 | - |
| 23 | 451 | పట్టా | Dry | బండ మహేందర్ s/o పోచయ్య | 0.27 | గోరీలు-2,వేప-1 |
| 24 | 451 | పట్టా | Dry | గుడిసె పున్నమయ్య s/oమల్లయ్య | 0.07 | - |
| 25 | 451 | పట్టా | Dry | గుడిసె రాజవ్వ w/o నర్సయ్య | 0.19 | బావిబొంద-1,వేప-1 మోతుకు-1 |
| 26 | 451 | పట్టా | Dry | బండ రవి s/o చంద్రయ్య | 0.11 | - |
| 27 | 451 | పట్టా | Dry | శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కాలువ | 0.34 | - |
| 28 | 467 | పట్టా | Dry | గుడిసె దేవయ్య s/o మల్లయ్య | 1.03 | - |
| 29 | 467 | పట్టా | Dry | పబ్బ వనజ w/o రామచంద్రం (Ac.0-19) గుడిసె దేవయ్య s/o మల్లయ్య (Ac.0-10) | 1.29 | - |
| 30 | 468 | పట్టా | Dry | గుడిసె ఎల్లయ్య గుడిసె నర్సయ్య | 0.06 | వేప-2,ఈత-1 దుర్శేడ్-1, తుమ్మ -1 |
| 31 | 468 | పట్టా | Dry | గుడిసె ఎల్లయ్య గుడిసె నర్సయ్య గుడిసె రాజయ్య | 0.05 | బావి-1,బోర్-1 (Within the Well) బోర్-1 వేప-2, దుర్శేడ్-1,తుమ్మ -1 |
| 32 | 468 | పట్టా | Dry | గుడిసె ఎల్లయ్య | 0.10 | పైప్ లైన్-1 |
| 33 | 468 | పట్టా | Dry | గుడిసె రాజయ్య | 0.01 | - |
| 34 | 468 | పట్టా | Dry | గుడిసె ఎల్లయ్య | 0.01 | - |
| 35 | 469 | పట్టా | Dry | ఎగుర్ల ఎల్లయ్య s/o కొమురయ్య | 0.17 | వేప-1 |
| 36 | 474 | పట్టా | Dry | గుడిసె రాజవ్వ w/o నర్సయ్య | 0.15 | - |
| 37 | 475 | పట్టా | Dry | కొలపురం రాజయ్య s/o పోచయ్య | 1.18 1/2 | బావి-1బోర్-1 (Within the Well) పైప్ లైన్,వేప-2 తుమ్మ -1 |
| 38 | 475 | పట్టా | Dry | గుడిసె తుమ్మల శాంతమ్మ w/o శివయ్య | 0.26 | వేప -2 |
| 39 | 475 | పట్టా | Dry | గుడిసె తుమ్మల శాంతమ్మ w/o శివయ్య | 0.22 | నీలగిరి-2 |
| 40 | 475 | పట్టా | Dry | గుడిసె రాజశేఖర్ s/o హన్మయ్య (Ac.0-14) గుడిసె లక్ష్మిరాజం s/o లింగయ్య (Ac.0-07) గుడిసె కనకమ్మ w/o దేవరాజు (Ac.0-07) గుడిసె మనోహర్ s/o లింగయ్య (Ac.0-14) | 1.02 | - |
| 41 | 475 | పట్టా | Dry | గుడిసె ఎల్లయ్య s/o లింగయ్య | 0.27 | - |
| 42 | 475 | పట్టా | Dry | గుడిసె దేవయ్య s/o నర్సయ్య | 0.25 | - |
| 43 | 475 | పట్టా | Dry | గుడిసె మల్లయ్య s/o రామయ్య | 0.01 | - |
| 44 | 475 | పట్టా | Dry | గుడిసె లింగయ్య s/o రాజయ్య | 0.19 | - |
| 45 | 475 | పట్టా | Dry | గుడిసె ఎల్లయ్య s/o లింగయ్య (Ac.0-02) గుడిసె దేవయ్య s/o నర్సయ్య(Ac.0-02) గుడిసె లింగయ్య s/o రాజయ్య (Ac.0-02) | 0.06 | బావి-1,బోర్-1 (Within the Well ) పైప్ లైన్-1,వేప-2 సుబాబుల్-5 |
| 46 | 476 | పట్టా | Dry | గుడిసె లింగయ్య s/o రాజయ్య | 0.05 | - |
| 47 | 476 | పట్టా | Dry | గుడిసె నర్సవ్వ w/o కొండయ్య | 0.24 | వేప-2,పులిచింత-1 |
| 48 | 476 | పట్టా | Dry | గుడిసె నర్సయ్య s/o రాజయ్య (Ac.0-17) గుడిసె లచ్చయ్య s/o రాజయ్య (Ac.0-17) | 0.34 | ఉమ్మడి బావి-1, వేప-6 (గుడిసె మల్లేశం s/o నర్సయ్య గుడిసె నర్సయ్య s/o రాజయ్య గుడిసె లచయ్య s/o రాజయ్య గుడిసె నర్సవ్వ w/o కొండయ్య రెండుమిద్దేల శంకరయ్య s/o మల్లయ్య రెండుమిద్దేల వెంకట నర్సయ్య s/o మల్లయ్య రెండుమిద్దేల చంద్రయ్య s/o నర్సయ్య రెండుమిద్దేల నాంపల్లి s/o నర్సయ్య) |
| 49 | 476 | పట్టా | Dry | రెండుమిద్దేల నర్సయ్య s/o రామయ్య | 0.31 | వేప-5,నవిలినారా-2 శీతఫలం-3 |
| 50 | 476 | పట్టా | Dry | గుడిసె మల్లయ్య s/o రామయ్య | 0.02 | వేప-4, నవిలినారా-1 |
| 51 | ఒర్రె | | | ఒర్రె | 0.06 | - |
| | | | | మొత్తము విస్తీర్ణం | 31.30 1/2 | - |

ప్రతిపాదిత భూసేకరణ చట్టం 2013 (కేంద్ర చట్టం 30/2013)లోని సెక్షన్ 15 (1) ప్రకారం సంబంధిత భూయాజమానుల చేయబడుతున్నది.

ఇట్టి భూసేకరణ క్రింద తక్కువ మొత్తములో భూమిని సేకరించుట వలన ఏ వ్యక్తి కూడా జీవనోపాధి కోల్పోలేదు మరియు ఏ ఒక్క కుటుంబము కూడా నిర్వాసితులు కాలేదు. కావున ఏ కుటుంబమునకు కూడా ఇట్టి భూసేకరణ క్రింద పునరావాసం మరియు పునరుపాధి కల్పన వర్తించదు.

ప్రతిపాదిత భూసేకరణ భూమిలో బొగ్గు,ఇనుము,స్లేటు మరియు ఇతరత్రా ఖనిజములు ఇట్టి భూమిలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును,లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాను మరియు వివరములు ఏదేని పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో రెవెన్యూ డివిజనల్ అధికారి, సిరిసిల్ల గారి కార్యాల యములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి,సిరిసిల్ల | అదనపు కలెక్టర్ రాజన్న సిరిసిల్ల | జిల్లా కలెక్టర్ రాజన్న సిరిసిల్ల

DIPR RO.No.1107 -LA/PP/ADVT/PUB/2025-26, dt:07.02.2026

## డ్రైనేజీ పనులకు నిధులు కేటాయించాలి

### కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి



మల్కాజిగిరి, ఫిబ్రవరి 7,(విజన్ ఆంధ్ర): పలు కాలనీలలో నెలకున్న డ్రైనేజీ సమస్యలు గుర్తించి ఈ పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని నేరేడ్ మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి కోరారు. శనివారం ఆమె, హెచ్ఎమ్ డబ్ల్యూఎస్ ఉ ఎస్‌బి జీహెచ్ఎంసీ మ్యానేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ఐఏ ఎస్ ను కలిసి అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లా డుతూ.. నేరేడ్ మెట్ డివిజ న్ లోని రామహౌసింగ్ కాలనీ, సాయికృష్ణ ఫేజ్2 లలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. దీనికి సంబంధించి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ రాసిన రిఫరెన్స్ లేఖ ఆధారంగా ఈ రెండు కాలనీలలో డ్రైనేజీ పనులకు తక్షణమే నిధులు మంజూ రు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. నేరేడ్ మెట్, యాప్రాల్ పరిధిలో ఉన్న పెండింగ్, అత్యవసరమైన పనులకు కూడా తగిన నిధులు మంజూరు చేయా లని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఆదిత్య, శ్యామ్, అకారం సాయి, సునంద, సతీష్, జయప్రకాశ్, శుభ మీనన్ పాల్గొన్నారు.

### జగిత్యాల జిల్లాలో దారుణం..భార్యను గొడ్డలితో నరికి చంపిన భర్త

హైదరాబాద్ : జగిత్యాల జిల్లాలోదారుణం చోటు చేసుకుంది. కట్టుకున్న భార్తను భర్త దారుణంగా హతమార్చాడు. ఈ విషాదకర సంఘటన జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో జరిగిం ది. వివరాల్లోకి వెళ్తే.. మల్లయ్య, సత్తవ్వ దంపతుల మధ్య కొంతకాలం గా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం సత్తవ్వను మల్లయ్య గొడ్డలితో నరికి చంపి పారిపోయాడు. సమాచారం అందు కున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎమ్మెల్యే సారు మా మీద దయవుంచి మాకు బడి కట్టించరూ...!

**ఎలుకలొడ్డు ఆదివాసీ బిడ్డల ఆవేదనను ఆలోసించండి**
**మండల ప్రజా ప్రతినిధులను కోరుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు**




జూలూరుపాడు ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర )జూలూరుపాడు మండలం గుడ్లరేవు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఎలుకలొడ్డు గ్రామానికి చెందిన బుడతలు పైన ఉన్న చిత్రపటంలో మీరు చూస్తున్న ఈ పసికందులు ప్రతి రోజు తమ చదువుల కోసం రెండు మూడు కిలో మీటర్ల దూరం నడిచి వెళ్లి రావాలంటే ఎంత కష్టాన్ని అనుభవిస్తు ఉన్నారో పాపం చూచారా! ఎండాకాలం వడగాలులు ఒంటి గంట వరకు తమ చదువులు ముగించుకొని వస్తున్న సమయంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న రోజు పిల్లలు ఇంటికి వచ్చిన తర్వాత వడదెబ్బకు గురై సొమ్మసిల్లి పోయిన రోజులు కూడా ఉన్నాయి , అని పిల్లల తల్లి తండ్రులు వాపోతున్నారు. వర్షాకాలం వస్తుందంటే పిల్లలు ప్రతి రోజూ తడవటం మూలంగా జలుబు దగ్గు, వైరల్ ఫీవర్, తో అంటూ వ్యాధులు బారిన పడుతున్నారు. పిల్లలు విద్యను పూర్తిగా ఆపేసే పరిస్థితి వచ్చింది. మాకు పూట గడిపే శక్తి స్థోమత లేనీ పేద ప్రజలమ్ ఆటో లో బస్సు లో బడికి పంపే స్తోమత లేదు తక్షణమే పిల్లలను కనుకరించి అందరికీ ఉచిత విద్య అనే విషయాన్ని గుర్తించి మా ఆదివాసి బిడ్డల పై ఆలోసించండి అని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.మండల ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఎలుకలొడ్డు గ్రామంలో చిన్న ప్రైమరీ స్కూలు మంజూరు చేయవలసిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు సమైక్య వాదనలు వినిపిస్తున్నారు.

## హెలెన్ కెల్లర్స్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్

### 40 వసంతాలు పూర్తయిన సందర్భంగాబధిర విద్యార్థులకు ఆటల పోటీలు



మల్కాజిగిరి, ఫిబ్రవరి 7, (విజన్ ఆంధ్ర): హెలెన్ కెల్లర్స్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు జరిగాయి. ఈ నెల 5,6, 7వ తేదీలలో ఆ కళాశాలలో పాఠశాలల్లో ఇంటర్మీడియట్, బీఎస్సీ, బీకాం, ఎంఎస్సీ, బీ.ఈడీ హెచ్ ఐ విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను 5, 6 తేదీలలో ఈసిఐల్ క్రికెట్ గ్రౌండ్, అలాగే 6, 7 తేదీలలో భవన్స్ డిగ్రీ కాలేజీ క్రికెట్, స్పోర్ట్స్ గ్రౌండ్ లలో నిర్వహించారు. జూనియర్ బధిర విద్యార్థులకు కోకో, కబడ్డీ, టెన్నిస్, టెన్నికాయిట్, క్యారమ్స్, చెస్, గేమ్స్ లను నిర్వహించారు.సీనియర్స్ కు క్రికెట్ వాలీబాల్ బ్యాడ్మింటన్ ఆటలు ఆడించారు విజేత లకు ఐబీఎం కార్పొరేట్ సంస్థ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐబీఎం సీనియర్ మేనేజర్ అనిల్, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ నిరంజన్, భవన్స్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్‌ప్రసాద్, హెలెన్ కెల్లర్స్ స్కూల్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ పటాన్ ఉమర్ ఖాన్, డాక్టర్ ఆరుముగం, డాక్టర్ శశిధర్ రెడ్డి, ప్రొఫెసర్ అంజయ్య, శ్రీధర్, శ్రీనివాస్, శైలజ, లెనిన్, బాబు, పాఠశాల, కళాశాల బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొ న్నారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను ఈనెల 14వ తేదీన జరగ బోయే 41 వ ఫౌండేషన్ రోజు సందర్భంగా అందజేస్తామని విద్యార్థులకు, సంస్థ అధినేత ఉమర్ ఖాన్ తెలియజేశారు. అనిల్ మాట్లాడుతూ.. చెవిటి, మూగ విద్యార్థుల ప్రతిభను చూసి తన తోటి ఐవియం స్టాఫ్, వారితో ఆడుటవల్ల మంచి అనుభూతిని పంచు కున్నామని తెలియజేశారు అడ్వకేట్ ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులలో స్పెషల్ టాలెంట్ దాగి ఉందని వారి టాలెంట్ ను వెలికి తీయాలని, వారిని వికలాంగులతో కాకుండా సకలాంగులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండేలా కృషి చేస్తున్న ఈ హెలెన్ కెల్లర్ సంస్థ అందులో పని చేయు ఉపాధ్యాయుల కమిట్మెంట్ వర్క్ ను ఈ సందర్భంగా అభినందించారు. అదే విధంగా భవన్ కాలేజీ ప్రిన్సిపాల్ మధిర విద్యార్థులకు కూడా అన్ని రంగాలలో ముందుండి దేశాభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషించాలని అటువంటి దివ్యాంగులకు చేయూతనందించాలన్నారు.

బీకాం ఫైనల్ ఇయర్ చదువుతున్న విజయ భాస్కర్ రెడ్డి కబడ్డీ కెప్టెన్ గాను, క్రికెట్లోనూ వాలీబాల్ లోను, కబడ్డీ ఆటలో ఆల్ రౌండర్ గా నిలిచి బిఎస్సి ఏ సెల్ఫీ నార్మల్ స్టూడెంట్స్ తో ఆడి తన టీం ను గెలిపించు కొని ఈ పోటీలో హీరోగా నిలిచి అందరి ప్రశంసలను పొందాడు.

## బాక్స్ డ్రైన్ తో వరద నీటి సమస్య శాశ్వత పరిష్కారం కార్పొరేటర్ రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, ఫిబ్రవరి 7, (విజన్ ఆంధ్ర): బాక్స్ డ్రైన్ నిర్మాణం పూర్తి అయితే వరద నీటి ముంపు సమస్య శాశ్వతంగా దూరమైనట్లేనని కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మి అన్నారు. శనివారం ఆమె, వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని జె కె కాలనీలో రూ 1.32 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించ తలపెట్టిన బాక్స్ డ్రైన్ పనులకు కార్పొరేటర్, కాలనీ వాసులతో కలసి కొబరి కాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ఈ బాక్స్ డ్రెయిన్ పూర్తి అయితే,వర్షాకాలంలో జేకే కాలనీ ప్రజలకు వరద నీటి ముంపు సమస్యల నుండి చాలా ఉపశమనం కలిగిస్తుంద న్నారు. జిహెచ్ఎంసి నుండి 1కోటి 32 లక్షల కార్పొరేటర్ బడ్జెట్‌ను తీసుకువచ్చి ఈ పనులు చేపట్టడంతో, కాలనీలో తమకున్న ఈ సమస్య పరిష్కారం అయి నందుకు కాలనీ ప్రజలు చాలా సంతోషిస్తున్నారని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు, కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ స్టాఫ్ ఏఈ నవీన్ కుమార్, సూపర్వైజర్లు వెంకటేష్, సాగర్, కాలనీ వాసులు టిల్లు యాదవ్, రాముయాదవ్, సాయి సురేష్, దరమేష్ యాదవ్, లత, ఝాన్సీ, దీపక్, బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, జగదీష్ చారి, సోమనాథ్ చారి, వెంకటేష్, సుమలత, గోపాల్ యాదవ్, శ్రీధర్ రావు, నరేందర్, మల్లేష్ యాదవ్, పంజా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో జనమా ప్రభంజనమా..!

**పేద ప్రజల గుండెల నిండా..**
**ఎగిరింది కాంగ్రెస్ జెండా..**
**15వ వార్డులో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రచారం..**
**అభ్యర్థి మరియంబేగం సాధిక్‌లను గెలిపించాలని విజ్ఞప్తి..**
**15వ వార్డులో భారీ ర్యాలీ..**
**ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, జమ్రుద్ ఖాన్, శివశంకర్ గౌడ్..**

రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 07(విజన్ ఆంధ్ర): ఆ వార్డులో కనిపించేది ఎక్కువగా నిరుపేదలే.. దశాబ్దాలుగా పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు.. అలాంటి వార్డుకు ప్రగతి వెలుగులు పంచుతానని, ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముందడుగు వేశారు. షాద్ నగర్ 15వ వార్డు అభ్యర్థి మరియం బేగం సాధిక్ తరపున ఇంటింటి



ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనారిటీ నేత జమ్రుద్ ఖాన్, మాజీ కౌన్సిలర్ మహమూదా బేగం, యువ నాయకుడు సాదిక్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున మహిళలు, యువకులతో వార్డులో భారీ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి తమ అభ్యర్థి మరియం బేగం చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి కూడా ఎమ్మెల్యేతో పాటుగా ప్రచారంలో పాల్గొన్నారు. పట్టణంలోని పాత జాతీయ రహదారి మీదుగా మొదలై అంబేద్కర్ కాలనీలోని పురవీధులన్నీ తిరిగి కాంగ్రెస్ నాయకులు తమ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా నేతలు, కార్యకర్తలు భారీ నినాదాలతో ముందడుగు వేశారు. కాంగ్రెస్ నిర్వహించిన ఈ ర్యాలీకి వార్డు ప్రజల నుంచి భారీ స్పందన వచ్చింది. మరియం బేగం కే తమ ఓటు వేసి గెలిపిస్తావని ఈ సందర్భంగా వార్డు ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

అంబేద్కర్ కాలనీ ఆదర్శం కావాలి.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ : అప్పుడెప్పుడో 70వ దశకంలో ప్రధానమంత్రి హోదాలో ఇందిరాగాంధీ నిర్మించి ఇచ్చిన సొంత ఇల్లు తప్ప వారిలో మరే అభివృద్ధి పనులు జరగకపోవడం శోచనీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గతంలో పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ నాయకులు వార్డుకు అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. తమ అభ్యర్థిని గెలిపిస్తే వార్డులో చిన్న సమస్య కూడా లేకుండా తీర్చి వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతర్గత కాలువలే నిర్మాణాలు, సిసి రోడ్లు, తాగునీరు ఇతర సమస్యలపై దృష్టి పెడతానని స్పష్టం చేశారు. మరియంబేగంలో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలను మొదటి నుంచి పట్టించుకోని వారి సమస్యలు తీర్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు. గతంలో ఇందిరాగాంధీ ఇచ్చిన ఇళ్ళలోనే నేటికి ప్రజలు నివాసం ఉంటున్నారని, ఆ ఇల్లు అస్తవ్యస్త పరిస్థితుల్లో ఉంటే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

జనమా ప్రభంజమా : షాద్ నగర్ 15వ వార్డులో జనం ప్రభంజనంలా కనిపించింది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి జమ్రుద్ ఖాన్, శివ శంకర్ గౌడ్
తదితరులు హాజరు కావడంతో పెద్ద ఎత్తున బస్తి జనాలు తరలివచ్చారు. వార్డులో ప్రచారానికి ఇంటికి ఒకరిద్దరు చొప్పున తల్లి రావడంతో వందలాది మంది ప్రజలు ప్రభంజనంలా తరలివచ్చారు. భారీ ఎత్తున నేతలు కార్యకర్తలు, కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడే జయశంకర్ జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి రాక



భూపాలపల్లి జిల్లా 07 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపవరం మండలంలోని చెల్పూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేసన భారీ బహిరంగ సభకు రావడం జరుగుతుంది. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొని రేగొండ మండలం, కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించు కుంటారు. వీరి వెంట ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ,మంత్రులు కార్యకర్తల ప్రజలు పాల్గొన్నారు.

## జ్యోతిర్లింగాల దర్శనంకు బయలుదేరిన వాసవి సంఘం సభ్యులు




కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7(విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా బిబిపేట ఆర్యవైశ్య సంఘం సభ్యులు కుటుంబ సమేతంగా ఇండిగా ట్రావెల్స్ ద్వారా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ గుజరాత్ లో గల జ్యోతిర్లింగాలను పంచ ద్వారకలను దర్శించడానికి వెళ్లారు. వాసవి క్లబ్ కార్యదర్శి శ్రీనివాస్, వైస్ గవర్నర్ బాశెట్టి నాగేశ్వర్, నీల బైరయ్య, ఉప్పల అనంత్ కుమార్, ఏదుల రవీందర్ కుటుంబ సమేతంగా వెళ్లారు.

## నష్టపోయిన వారికి ప్రత్యామ్నాయం చూపించాలి

**ప్రతపనేని శోభ డిమాండ్ , వినతి పత్రం**




ఖమ్మం, ఫిబ్రవరి 7 ( విజన్ ఆంధ్ర): గత కొన్ని సంవత్సరాల నుండి ఖమ్మం కాలువ వొద్దు ప్రాంతంలో మసీదు కాంప్లెక్సోలో షాపులు పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్న సుమారు 60 కుటుంబాలు ఈరోజు బజారున పడె పరిస్థితి ఉన్నది వీరికి ప్రత్యమ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించవలసిన బాధ్యత ఖమ్మం నగర పాలక సంస్థపై ఉన్నదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం నగర కార్యదర్శి ప్రతాపనేని శోభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ రోజు ఖమ్మం మున్సిపల్ కమిషనర్ , అధికారులు ఆ ప్రాంతంలో ప్రజల్ని పరామర్శించడానికి వచ్చిన సమయంలో పార్టీ నాయకులు వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం శోభ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలనుండి షాపుల మీదనే జీవనోపాధి కొనసాగిస్తూ కుటుంబాలను బ్రతికిస్తున్నటువంటి షాపు యాజమాన్యాలకు ఖమ్మం నగరపాలక సంస్థ, మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మీద ప్రధాన బాధ్యత ఉన్నదని వారికీ ఉపాధి అవకాశాలు కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని వారి డిమాండ్ చేయడం జరిగింది లేనియెడలో ఖమ్మంలో ఉన్నటువంటి పేద ప్రజల్ని అందరిని సమైక్యపరిచి ప్రజా ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది.

## ఉపాధి పనుల వద్ద కూలీలకు కరువైన కనీస సౌకర్యాలు

**కుర్చీలకే పరిమితమైన సంబంధిత అధికారులు**

**సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు పేరం శ్రీనివాస్**



జన్నారం, ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర) : ఉపాధి ప నుల వద్ద కూలీలకు కనీస సౌకర్యాలు కరువయ్యాయని సంబంధిత అధికారులు కుర్చీలకే పరిమితమయ్యారని శనివారం రోజున సర్పంచుల ఫోరమ్ జన్నారం మండల అధ్యక్షుడు పేరం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం ఇప్పుడిప్పుడే తన ప్రతాపాన్ని చూపిస్తోందని ఉష్ణోగ్రతలు రోజురో జుకూ పెరుగుతున్నా ఉపాధి హామీ పనుల వద్ద కూలీల క్షేమ సమాచారాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం కింద పని చేసే కూలీలా కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనుల వద్ద త్రాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు కనీస సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని అన్నా రు. ప్రస్తుత పరిస్థితుల్లో కూలీలు తాగడానికి గుక్కె డు మంచి నీరు సైతం ఇంటి నుంచే తెచ్చుకోవాల్సి న దుస్థితి నెలకొందని ఎండ తీవ్రతకు ఎవరైనా కూ లీలు స్పృహ తప్పి పడిపోతే కనీసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో లేకపోవడం అధి కారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని విమర్శించారు. పనులను పర్యవేక్షించాల్సిన ఫీల్డ్ అసిస్టెంట్లు ఇతర సిబ్బంది కేవలం హాజరు నమోదుకే పరిమితమవుతున్నారు తప్ప కూలీల ఇబ్బందులను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో పూర్తిగా విఫలమవుతున్నారని అన్నారు. అంతేకాకుండా సంబం ధిత అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి పనుల నాణ్యతను కూలీల సౌకర్యాలను సమీక్షించాల్సి ఉండగా కేవలం కార్యాలయంలో కుర్చీలకే పరి మితమ వుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నా యని అన్నారు. ఎండలు మరింత ముదిరే లోపే ఉన్నతాధికారులు స్పందించి ప్రతి పని ప్రదేశంలో మంచినీరు, టెంట్ ఏర్పాటు చేసి మెడికల్ కిట్లు , ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అదేవిధంగా నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ

**- సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6(విజన్ ఆంధ్ర) : శనివారం 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం కౌంటింగ్ ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలి : సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ లు పాల్గొని కౌంటింగ్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, కౌంటింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. కౌంటింగ్ సమయంలో ప్రతి దశలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సమన్వయంతో పని చేయాలని కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. అలాగే ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, తమ విధులను నిబద్ధతతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్లు తడ్వాయి శ్రీనివాస్, నర్సింగరావు పాల్గొని, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు, విధి విధానాలు, చెక్ లిస్టులు, వివిధ ఫారాలు, లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లోపాలు తలెత్తకుండా పాటించాల్సిన అంశాలను సవివరంగా వివరించి అవగాహన కల్పించారు.

## అందర్నీ ఆకట్టుకుంటున్న కాంగ్రెస్ అభ్యర్థి అనిత ప్రచారం



ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర): పాలేరు నియోజకవర్గ ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురం వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోకబత్తిన అనిత అందర్నీ ఆకట్టుకుంటుంది. గత వారం రోజులుగా అనునిత్యం ప్రజల్లో ఉంటూ తన ఆప్యాయత అనురాగాలతో పలకరిస్తున్న తీరు ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంటుంది. అమ్మమ్మ నానమ్మ అక్క చెల్లి అంటూ ఓటర్లను పలకరిస్తున్న తీరు తమ కుటుంబ సభ్యులు పలకరిస్తున్నట్టుగా ఓటర్లు భావిస్తున్నారు. చిరునవ్వుతో అనిత పలకరింపు స్థానిక ఓటర్లను ఆకట్టుకుంటూ తమ ఆడపడుచు గా ఆదరిస్తున్నారు. తమ కాలనీకి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి అనితకు స్వచ్ఛందంగా మహిళలు ముందుకు వచ్చి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్నారు. ఇందిరమ్మ కాలనీ సత్యనారాయణపురం వంటి ప్రాంతాలలో దళిత బడుగు బలహీన మైనార్టీ ప్రజలు అనిత కు అండగా ఉంటామని స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. సాయి నగర్ వెంచర్ రాఘవేంద్ర నగర్ గాయత్రీ నగర్ వంటి ఉద్యోగస్తుల ప్రాంతాలలో కాంగ్రెస్ అభ్యర్థికి తమ మద్దతు ఇచ్చి తమ కాలనీలలోని సమస్యలను పరిష్కరించుకుంటామని ఓటర్లు పేర్కొంటున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు ఐక్యతతో అభ్యర్థి గెలుపు కోసం మరింత ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనితను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఒక బత్తిన అనిత మాట్లాడుతూ సత్యనారాయణపురం వార్డులో అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో వార్డు పరిధిలోని ప్రతి కాలనీలో బస్తీలో రోడ్లన్నింటిని ఆధునికరిస్తామని హామీ ఇచ్చారు. సత్యనారాయణపురం వార్డ్ పరిధిలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని, ముస్లిం, క్రిస్టియన్ ,హిందూ దేవాలయాలకు స్థలాలను కేటాయించి వాటి నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. శాంతి భద్రతలకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ మహిళలకు రక్షణ కల్పిస్తామని అనిత పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు నిండిన స్థానిక ప్రజలకు అందే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా అనిత ఓటర్లకు హామీ ఇచ్చారు.

## రామంతాపూర్ ప్రెస్ క్లబ్‌కు నూతన కార్యవర్గం..!!

**- అధ్యక్షుడిగా ధూపాటి సురేష్ ఎన్నిక**



ఉప్పల్, ఫిబ్రవరి 07(విజన్ ఆంధ్ర): రామంతాపూర్, వెంకట్ రెడ్డి నగర్, హబ్సిగూడ పరిధిలోని రామంతాపూర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా ధూపాటి సురేష్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎ. విజయేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎం. ఆశోక్, ప్రధాన కార్యదర్శిగా ఎం.డి. జక్రియా, కార్యదర్శిగా పి. నర్సిములు, కోశాధికారిగా యాదగిరి గౌడ్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ముత్యం రెడ్డి, కె. రాజు, షేక్ పాషా లను ఎన్నుకున్నారు. అధ్యక్షుడు ధూపాటి సురేష్ మాట్లాడుతూ జర్నలిజం విలువలకు కట్టుబడి క్లబ్‌ను నడుపుతామని, జర్నలిస్టుల సంక్షేమంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.

## శివపార్వతుల కళ్యాణం పనులను పై భక్తి శ్రద్ధలు చూపుతున్న శివ భక్తులు

**పార్టీలకు అతీతంగా స్వామి వారి కళ్యాణం**
**సోమన్న ఆలయ కమిటీ**



జూలూరుపాడు ఫిబ్రవరి 8 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండలం బేతాళ పాడు గ్రామ పంచాయతీలో మూడు కిలోమీటర్ల దూరంలో సోమన్న గుట్ట లో స్వయంభుగా వెలిసిన శ్రీ సోమలింగేశ్వర స్వామి (సోమన్న) ఆలయ ప్రాంగణంలో ఫిబ్రవరి 15 వ తేదీన రాబోయే మహాశివరాత్రి రోజున ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం లాగానే శివ పార్వతి పెళ్ళి వేడుకలు అంగ రంగ వైభవంగా జరిపించాలని సోమన్న ఆలయ కమిటీ బేతాళ పాడు గ్రామ పంచాయతీ మూడు తండాల సంబంధించి పెద్దలతో కలిసి పెళ్లి పనులు ప్రారంభించి భక్తి శ్రద్ధల నడమ దగ్గర ఉండి పనులను పరీక్షిస్తున్న శివ భక్తులు లలో చిత్రం లో కనిపిస్తున్న ఇద్దరు సుగుణరావు, చిన్న పార్టీ లకు అతీతంగా స్వామి వారి కళ్యాణం జరిపించాలనే కొందరి సహకారంతో ముందుకు వస్తున్న వారి భక్తి శ్రద్ధల పట్ల బేతాళపాడు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రెండు లక్షల ఖర్చు వచ్చే స్వామివారి కల్యాణం పనులకు శ్రీకారం చుట్టడం సాహసానికి చిహ్నంగా చెప్పుకోవాలి. ప్రతి సంవత్సరం లాగానే మహాశివరాత్రి రోజున అత్యంత వైభవంగా స్వామివారి కల్యాణ మహోత్సవాలు జరుగుతాయని ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున వచ్చి స్వామివారి ఆశీస్సులను పొంది కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి 16 వ తారీకు ఉదయం నుండి శివ పార్వతి ల దర్శన నిమిత్తం తీర్థ ప్రసాదాల కార్యక్రమంలను జయప్రదం చేయవలసిందిగా ఆలయ కమిటీ కోరారు. ప్రజాదరణతోనే దేవాలయాలు అభివృద్ధి చెందుతాయని కమిటి సభ్యులు అన్నారు. రానున్న కాలంలో బేతాళ పాడు గ్రామపంచాయతీ ప్రజలు కలసి సమిష్టి పోరాటంతో సోమన్న ఆలయం ప్రభుత్వ గుర్తింపు పొందే అవకాశం ఉంటుంది. దీనికోసం గ్రామపంచాయతీ ప్రజల మద్దతు కావాలని సోమన్న ఆలయ కమిటీ కోరారు. ఈ కార్యక్రమం లో భాగస్వాములుగా బేతాళ పాడు గ్రామ పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొనబోతున్నారు.

## గల్ఫ్ కార్మికుని కుటుంబానికి అర్థిక సహాయం



జన్నారం, ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర) : గల్ఫ్ కార్మికుని కుటుంబానికి తోటి గల్ఫ్ కార్మికులు 86 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఉదారత చాటుకున్నారు. జన్నారం మండలంలోని రోటీగూడ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు ఉ ప్పు గంగన్న పెద్ద కుమారుడు ఉప్పు అనిల్ కు గత నెలలో బైక్ యాక్సిడెంట్ జరిగి తలకు తీవ్ర గాయం కావడంతో కుటుంబ సభ్యులు కరీంనగర్ పట్టణంలోనీ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి తలకు ఆపరేషన్ చేయించారు. ఈ చికిత్సకు ఖర్చులు ఎక్కువై ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సభ్యులు మానవత్వంతో స్పందించి సభ్యులు పోగు చేసిన 86 వేల రూపాయలను శనివారం రోజున బా ధిత కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో రోటిగూడ గల్ఫ్ కమిటీ అధ్యక్షులు ఉప్పు తిరుపతి, వ్యవస్థాపకులు సేపూరి గోపాల్, జాలపెల్లి మ ల్లారెడ్డి, శివనూరి శ్రీనివాస్ ఉప్పు నరేష్, ఉప్పు స తీష్, ఉప్పు సురేష్, ఒడ్డేటి రమేష్, బోదాసు మల్లేష్, కుంట నాగేష్, పురంశెట్టి గోపాల్, ముత్యాల రాజేందర్ పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి దరఖాస్తుల ఆహ్వానం - డి పి ఆర్ ఓ తిరుమల

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7(విజన్ ఆంధ్ర): సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి 02-02-2026 న డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ (డి పి ఆర్) విభాగం వెబ్‌సైట్‌తో పాటు అక్రిడిటేషన్ మాడ్యూల్‌ను అధికారికంగా ప్రారంభించారు. 2026 28 సంవత్సరాలకు సంబంధించి అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం సమాచార & పౌర సంబంధాల శాఖ ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటు 28-02-2026 న ముగియనున్నందున, అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలియజేసింది. రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు పంపే జర్నలిస్టుల పేర్ల జాబితాను సమాచార మరియు ప్రజా సంబంధాల కమిషనర్, హైదరాబాద్ వారికి పంపాల్సి ఉంటుంది. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం సంబంధిత జిల్లాల జిల్లా పౌర సంబంధాల అధికారులు (డిపిఆర్‌ఓలు) కు పేర్ల జాబితాను పంపవచ్చు. మీడియా యాజమాన్యాలు సూచించిన జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డుల కోసం డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్ http://or.telangana.gov.inల ను సందర్శించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను సమర్పించాలి. రాష్ట్ర స్థాయి ,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ 09-02-2026 నుండి ప్రారంభమవుతుంది.

## పేదవాడి మెతుకు కార్డుపై అధికారుల నిర్లక్ష్యం

ఇటిక్యాల : కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వందలాదిమంది నిరుపేదల ఆశలు అడియాశలవుతున్నాయి. గత పది ఏళ్ల తరబడి రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలకు దేవుడు కరుణించిన కానీ అధికారులు కనికరించరన్న అపవాదిని రెవెన్యూ అధికారులు మూటగట్టుకుంటున్నారు. రేషన్ కార్డు కోసం మీ సేవలో దరఖాస్తు చేసుకున్న నిరుపేదలు నెలలు తరబడి రేషన్ కార్డుల కోసం అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా ఫలితం లేకపోవడంతో సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయి కార్యాలయాల్లో ఫైళ్లు కదలాలంటే ‘చేతులు తడవాల్సిందే’ అన్న విమర్శలు కార్యాలయ వెలుపల్లో వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల ప్రక్రియను ప్రారంభించినప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు తీరు దారుణంగా ఉంది. అర్హులైన నిరుపేదలు మీ-సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు చేసుకుని నెలలు గడుస్తున్నా, అవి నేటికీ ఎమ్మార్వో లాగిన్‌లలోనే మూలుగుతున్నాయి. విచారణ పేరుతో కాలయాపన చేయడం, సాంకేతిక కారణాలు చెప్పి దరఖాస్తులను తిరస్కరించడం అధికారులకు పరిపాటిగా మారింది. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం ఎమ్మార్వో కార్యాలయంలో సిబ్బంది అవినీతి అవతారమెత్తిన ‘అప్రూవల్’ కొందరు అధికారులు, సిబ్బంది పేదవాడి ఆకలిని పెట్టుబడిగా మార్చుకుంటున్నారు. అర్హత ఉన్నా సరే, రేషన్ కార్డు ఆమోదం పొందాలంటే మధ్యవర్తుల ద్వారా వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ‘డబ్బులు ఇస్తేనే పని జరుగుతుందని లేదంటే ఫైల్ పెండింగ్‌లో ఉంటుందనే ధోరణి ఎమ్మార్వో ఆఫీసుల్లో బహిరంగ రహస్యంగా మారింది.

## నాచారం డివిజన్‌లో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

### రూ.40 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం



ఉప్పల్, ఫిబ్రవరి 07(విజన్ ఆంధ్ర): నాచారం డివిజన్‌లో మురుగు నీటి సమస్యకు పరిష్కారంగా రూ.40 లక్షలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్తో కలిసి ప్రారంభించారు. భవాని నగర్ రోడ్ నెంబర్ 1, వివిస్టి కాలనీ టెంపుల్ ఎదురుగా ఉన్న రెండు లైన్లు, అలాగే ఎర్రగుంటలోని లాల్ బహుదూర్ శాస్త్రి సామాజిక భవనం రోడ్డులో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజ్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# 6వ వార్డు సమగ్ర అభివృద్ధికి వారధినై ఉంటా

**నేనావత్ రాజ్ కుమార్ (రాజ్ సర్కార్)**
**'సింహం' గుర్తుతో ఎన్నికల బరిలోకి విద్యావంతుడు**
**ఐఏఎస్ అధికారి వద్ద పనిచేసిన అనుభవంతో ప్రజా సేవలోకి..**
**అధికారులతో పని చేయించి, సమస్యలు తీర్చడమే లక్ష్యం**

రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 07(విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పట్ల పూర్తి అవగాహన, పరిపాలనలో అనుభవం కలిగిన వ్యక్తులు రాజకీయాల్లోకి వచ్చినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని 6వ వార్డు అభ్యర్థి నేనావత్ రాజ్ కుమార్ (రాజ్ సర్కార్) అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా



ఆయన వార్డులోని పలు ప్రాంతాల్లో పర్యటించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఎన్నికల్లో ఆయన 'సింహం' గుర్తుతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

అనుభవం కలిగిన నాయకత్వం : రాజ్ కుమార్ సాధారణ వ్యక్తిగా కాకుండా, ప్రభుత్వ యంత్రాంగంపై పూర్తి పట్టున్న వ్యక్తిగా ఎన్నికల బరిలో నిలిచారు. గతంలో కీలక ప్రజాప్రతినిధులకు పర్సనల్ సెక్రెటరీగా బాధ్యతలు నిర్వహించిన ఆయన, ప్రస్తుతం ఒక ఐఏఎస్ అధికారి వద్ద విధుల్లో ఉండి, ప్రజలకు నేరుగా సేవ చేయాలనే తపనతో రాజకీయాల్లోకి రావడం అందరినీ ఆకట్టుకుంటోంది. అధికారుల నుండి పనులు ఎలా సాధించుకోవాలో, ఫైళ్లు ఎలా కదలాలో తెలిసిన వ్యక్తి కావడంతో వార్డు అభివృద్ధి వేగవంతం అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ప్రజల కష్టాలే నాఎజెండా : ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ.. చదువుకున్న వారు రాజకీయాల్లోకి రావడం వల్ల క్లిష్టమైన సమస్యలకు కూడా సులభమైన పరిష్కారాలు చూపవచ్చు. నేను కేవలం ఓట్ల కోసం రావడం లేదని, ప్రజలకు, అధికారులకు మధ్య ఒక దృఢమైన వారధిలా ఉండి వార్డును అభివృద్ధి పథంలో నడిపించడమే నా లక్ష్యమని ఆయన అన్నారు. ప్రజా సేవ చేయాలనే దృఢ సంకల్పంతోనే ఈ నిర్ణయం తీసుకున్నాను" అని స్పష్టం చేశారు. వార్డులో మౌలిక వసతుల కల్పన, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యాలను మెరుగుపరచడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ఆయన హామీ ఇచ్చారు. విద్యావంతుడనైనా తనను ఆశీర్వదించి, సింహం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు.

# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించాలి - ప్రశాంత్ కుమార్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి (విజన్ఆంధ్ర) : శనివారం పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించాలి మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని మైక్రో అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించాలని సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ అన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆయన తెలిపారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో పోలింగ్ తీరుతెన్నులను సూక్ష్మ స్థాయిలో పరిశీలించేందుకు నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మధ్యాహ్నం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్ల కు ఆయా ప్రాంతాల పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. పోలింగ్‌కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకుంటేనే పోలింగ్ నిర్వహణను సమర్థవంతంగా పర్యవేక్షించగలుగుతారని తెలిపారు. ముఖ్యంగా పోలింగ్‌కు ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు చేరుకుని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా చేరుకుందా లేదా పరిశీలించాలని, పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని నిబంధనలకు అనుగుణంగా మాక్ పోలింగ్ నిర్వహించారా లేదా అన్నది పరిశీలించాలని, మాక్ పోలింగ్ అనంతరం చేపట్టే పోలింగ్ ప్రక్రియలు పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల నిబంధనల మేరకు జరుగుతున్నాయా లేదా అన్నది నిశితంగా గమనించాలని తెలిపారు. గమనించిన అంశాలను తక్షణమే జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల పై ఆరా తీయాలని, పోలింగ్ కేంద్రాలలో ప్రిసైడింగ్ అధికారి, సహాయ ప్రిసైడింగ్ అధికారి , ఇతర పోలింగ్ సిబ్బంది విధులను గమనించాలని తెలిపారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టి సారించాలని,పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అందించిన శిక్షణ తరగతుల్లో సూచించిన అంశాలను సమగ్రంగా అవగాహన చేసుకుని సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. మాస్టర్ ట్రైనర్ తడ్వాయి శ్రీనివాస్ పోలింగ్ ప్రక్రియ, మైక్రో ఆబ్జర్వర్ల విధులు బాధ్యతలు, ప్రిసైడింగ్ అధికారులతో సమన్వయం, నివేదికల ప్రాధాన్యత తదితర అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం వేస్తే ప్రజలే బుద్ధి చెప్తారు

### ముఖ్యమంత్రి, మంత్రుల మీద మాట్లాడం నీ స్థాయి కాదు, కుర్మిల శ్రీనివాస్





భూపాలపల్లి జిల్లా 07 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థి కురుమల శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ 19వవార్డులో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న మాల హరీష్ రెడ్డి మొదట నీది ఏ పార్టీ అనే విషయం తేల్చుకో ఒకసారి జాగృతి పార్టీ అంటారు మరి బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ ఎలా చేస్తారో చెప్పాలి. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత టిఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ని తిడుతుంటే మీరు ఏ విధంగా బిఆర్ఎస్ టికెట్ పై పోటీ చేస్తారు.ముఖ్యమంత్రి మంత్రుల గురించి నీ స్థాయికి మించి మాడ హరీష్ రెడ్డి మాట్లాడడం సరికాదు. నాపై కొన్ని ఆరోపణలు చేసినారు అవి అవాస్తవం ఒకవేళ నేను డబుల్ బెడ్ రూమ్లో అమ్ముకుంటే షాక్ష్యాలతో నిరూపించాలి సాక్షాలతో నిరూపిస్తే ఈ 19 వ వార్డు కౌన్సిలర్ పోటీ నుంచి తప్పుకుంటాను. లేదా మీరు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ వాళ్ల దగ్గర డబ్బులు తీసుకున్నారు ఆవివరాలు నా దగ్గర ఉన్నాయి నేను నిరూపిస్తే మీరు పోటీ నుంచి తప్పుకుంటాడా అని సవాల్ విసిరారు. లేదా నీవు నమ్ముకున్న దుర్గామాత అమ్మవారిని దగ్గరికి తడిబట్ట తానాలతో వచ్చి ప్రమాణం చేస్తావా చెప్పాలి. లేదా నేను నిరూపిస్తాను మీరు పోటీ నుంచి తప్పుకుంటారా అని సవాల్ విసురుతున్న నీవు స్వీకరిస్తావా చెప్పాలి అని మాట్లాడారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెట్టి ఓటర్లను ఓట్లు తమ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకే వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. రేపు 8 తారీకు ముఖ్యమంత్రి ఘనపూర్ చిలుకూరు గ్రామ లోని 1000 కోటర్స్ ముందుగల స్థలంలో బారి బహిరంగ సభ ఉంది కావున ప్రజలందరూ తప్పకుండా ఆ సభకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయితే ప్రకాష్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల ప్రచార భేరి షబ్బీర్ అలీ, అజారుద్దీన్ బిజెపి బిఆర్ఎస్ పార్టీల పై ధ్వజం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర): కామారెడ్డిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార భేరి షబ్బీర్ అలీ, అజారుద్దీన్ బిజెపి బిఆర్ఎస్ పార్టీల పై ధ్వజం, ఈ ప్రచారంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ పాల్గొన్నారు.ఎపట్టణంలోని 19, 20, 21, 22, 23, 24, 25 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహారుద్దీన్ ఉధృత ప్రచారం నిర్వహించారు.ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న నాయకులు, హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ ఎఅహంకారం వీడితేనే అభివృద్ధి సాధ్యం స్థానిక ఎమ్మెల్యేపై నిప్పులు చెరిగారు. ఎఎమ్మెల్యే గారు గెలిచినప్పటి నుండి ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదు. గతంలో ఏమీ చేయని వ్యక్తి, రేపు చేస్తాడనే నమ్మకం మాకు లేదు, ప్రజలకు అసలే లేదు. అధికార గర్వం ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించానని చెప్పుకోవడం తప్ప, కామారెడ్డి కోసం ఆయన సాధించిన ఘనత ఒక్కటీ లేదు. అధికార అహం నెత్తికెక్కితే చిన్న, పెద్ద అనే వ్యత్యాసం ఉండదు. కేసీఆర్ అంతటి వాడే తన అహంకారంతో నేడు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందని గుర్తుంచుకోవాలి.ఎప్రజా సేవకులే గెలవాలి ఎన్నికల్లో గెలిచే అభ్యర్థులు మృదు స్వభావులై ఉండాలి. వార్డులోని ప్రతి సమస్యను తమ ఇంటి సమస్యగా భావించి పరిష్కరించే వారికే ప్రజలు పట్టం కట్టాలి.ఎఅభివృద్ధికి ఓటు వేయండి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే సమన్వయ లోపంతో అభివృద్ధి కుంటుపడుతుంది. ప్రతి ఒక్కరూ ఆలోచించి, అభివృద్ధిని కోరుతూ కాంగ్రెస్‌కు ఓటు వేయాలి.ఎరేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ స్వర్ణయుగం,ఎమంత్రి మహమ్మద్ అజహారుద్దీన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు.ఎతెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తోంది. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి.ఎరైతు భరోసా రైతులకు ఎకరాకు రూ. 6,000 చొప్పున పెట్టుబడి సాయం అందిస్తూ వ్యవసాయాన్ని పండుగ చేస్తున్నారు. ఉద్యోగ నియామకాలు: గత రెండేళ్లలో దాదాపు 51,000 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల ఆశాజ్యోతిగా నిలిచారు.ఎమైనారిటీ సంక్షేమం కోసం మైనారిటీల విద్య, ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి, వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు.ఎఅభివృద్ధి కొనసాగాలంటే స్థానిక సంస్థల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలిఅని అజారుద్దీన్ ప్రజలకు పిలుపునిచ్చారు. నేరేళ్ల శారద గారు మాట్లాడుతూ నాడు ఇందిరమ్మ పాలనలో మహిళలకు అండగా ఉన్న కాంగ్రెస్ పార్టీ,నేడు తెలంగాణలో మళ్ళీ అభయహస్తం గ్యారంటీల ద్వారా మహిళా సాధికారతకు బాటలు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మన ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాకుండా,చేతల్లో మహిళల ఆర్థిక, సామాజిక భద్రతను చాటుతోంది. అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు, స్థానిక నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్. అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించండి : గండ్ర జ్యోతి

### 19వ వార్డులోని సమస్యలు నా సమస్యలుగా అనుకొని తీరుస్తా :మాడ హరీష్ రెడ్డి

భూపాలపల్లి జిల్లా 07ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): భూపాలపల్లి బి ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మాట్లాడుతూ.. ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో 19వ వార్డులో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాడ హరీష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో ప్రజలు ఓట్లు వేసి ఆశీర్వదించి గెలిపించాలని కోరుతున్నాను అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హయాంలో చేసిన అభివృద్ధి తప్ప ఎలాంటి అభివృద్ధి పనులు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏమి అభివృద్ధి కాలేదని అన్నారు. భూపాలపల్లి 19వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాడ హరీష్ రెడ్డి 19వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ బొట్టు పెట్టి ఓటర్లను ఓట్లు అడగడం జరిగింది. గతంలో 30వ వార్డులో తాము చేసిన అభివృద్ధి పనులు 10 డబుల్ బెడ్ రూమ్ లు ఇండ్లు, సుమారు100 రేషన్ కార్డులు, 50 మందికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, 50 మందికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు, 150 మందికి వితంతు వృద్ధాప్య ఒంటరి మహిళ వికలాంగుల పెన్షన్ ఇప్పియడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మాడ హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. తాను చేసిన పనులు వివరిస్తూ ఈసారి 19వ వార్డులోని ఓటర్లకు తమ అమూల్యమైన ఓటు ను బిఆర్ఎస్ పార్టీకి కారు గుర్తుకు వేసి గెలిపించాలని అభ్యర్థించాడు. కాలనీలోని సమస్యలను మీ ఇంటి పెద్ద కొడుకుల వ్యవహరించి పరిష్కరిస్తామని మరియు అర్హులందరికీ రేషన్ కార్డులు,డబల్ బెడ్ రూమ్ ఇండ్లు , వృద్ధాప్య వికలాంగులు వితంతువుల పెన్షన్లు ఇప్పిస్తానని, ఇప్పిస్తానని అన్నారు. అవసరం ఉన్నచోట్ల రోడ్లు, డ్రైనేజీలు మరియు తాగునీటి సమస్యను తీరుస్తానని వాగ్దానం చేశారు.

# గ్రామ అభివృదే నా లక్ష్యంగా ముందుకు సాగుదాం

**పడమటి నర్సాపురం గ్రామ నూతన సర్పంచ్ సంఘం లక్ష్మి కుమారి వైస్ సర్పంచ్ ఆళ్ల ప్రవీణ్ కుమార్**



జూలూరుపాడు ఫిబ్రవరి 8 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండలం పరిధిలో ఉన్న పడమటి నర్సాపురం గ్రామ పంచాయతీ నిధులతో మంజూరు అయిన సీసీ రోడ్లు ను కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన పడమటి నర్సాపురం గ్రామ సర్పంచ్ సంఘం లక్ష్మి కుమారి వైస్ సర్పంచ్ ఆళ్ల ప్రవీణ్ కుమార్ ఈ కార్యక్రమంలో లక్ష్మి కుమారి మాట్లాడుతూ ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గ్రామాల అభివృద్ధి చేసే దిశగా ప్రజా ప్రభుత్వం గ్రామ పంచాయతీ లను మట్టి రోడ్లు లేకుండా చేసే ఆలోచన విధానాల్లో భాగమే ఈ సి సి రోడ్ల నిర్మాణ పనులు. గ్రామ పట్టణ అందరికి సమపానలో అభివృద్ధి పనులు జరుగుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాయిస్ సర్పంచ్ వాళ్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిందే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదల సొంతింటి కల నెరవేరింది అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి హారిక రామాలయ కమిటీ చైర్మన్ లేళ్లఅప్పిరెడ్డి వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు యువకులు గ్రామ మహిళల లు నర్సాపురం గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఓడించేందుకు బిజెపి కాంగ్రెస్ పార్టీల కుట్ర

### -- మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్


మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 7 విజన్ ఆంధ్ర మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు కాంగ్రెస్ బిజెపి పార్టీలు కుట్రలు చేస్తున్నాయని మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస్ కాలనీ, పద్మావతి కాలనీ, మెట్టుగడ్డ, వెంటకటేశ్వర కాలనీలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహబూబ్ నగర్ లో బీజేపీ..కాంగ్రెస్ కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. బీ ఆర్ ఎస్ అభ్యర్థుల ఓటమికి రెండు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కాంగ్రెస్ వచ్చిన తరువాత అభివృద్ధి చూపిస్తారా..మేము చేసిన అభివృద్ధి మహబూబ్ నగర్ లో అడుగు అడుగున కన్పిస్తుంది.ఒక జిల్లా ఆస్పత్రి ఉండగా మళ్ల 1000 పడకల ఆస్పత్రి పేద ప్రజల కోసం తీసుకువచ్చాము .పట్టణ ఇమ్మేజ్ పెంచడానికి ఐటీ టవర్.. అమర్ రాజా కంపెనీ తీసుకువచ్చాము.రైతులకు సాగు నీరు అందించేందుకు పాలమూరు ప్రాజెక్ట్ 90 శాతం పూర్తి చేసాం..10 శాతం పనులు చేస్తే నీళ్లు పొలాలకు వస్తాయి.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయడం లేదు. వచ్చే ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి



వస్తుంది.. మహబూబ్ నగర్ లో నిలిచినా అభివృద్ధితో పాటు కాలనీల్లో ఉన్న సమస్యలు గుర్తించి వాటిని పరిష్కారం చేస్తాం, మహబూబ్ నగర్ అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ చేసి మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం నిధులు తీసుకువచ్చాము, మేము ఇండ్లు కట్టి ఇస్తే కాంగ్రెస్ నాయకులూ వాటిని కూలగొట్టారు..అంధుల గృహాలను కూడా కూలగొట్టారు. మహబూబ్ నగర్ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసాము.. రోడ్ల వెడల్పు..ప్రతిరోజు నీరు.. మురుగు కాలువల నిర్మాణం వంటి కనీస వసతులు వార్డులో కల్పించాము.కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకై పకడ్బందీ ఏర్పాట్లు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర) పగడ్బందీ ఏర్పాట్ల నడుమ మున్సిపల్ ఎన్నికలు విజయవంతం చేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ 11వ తేదీన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జనగామ, ఘన్పూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట మున్సిపాలిటీలకు జరిగే ఎన్నికల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయములో అధికారులతో సమావేశనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు చేపట్టిన చర్యలపై సంబందిత పోలీస్ అధికారుల వివరణనిచ్చారు. ఈ సమావేశం లో ఎన్నికల ముందు, ఎన్నికల రోజు, కౌంటింగ్ రోజున చేపట్టిన పోలీస్ బందోబస్తు వివరాలను కూడా పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను అక్రమ మద్యం మద్యం కట్టడి చేయడంతో పాటు, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా అందించే తాయిలాలపై పోలీస్ అధికారులు నిఘా పెట్టాలని, ఎవరైనా, ఎక్కడైనా ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసే విధంగా వ్యవహరించే వారి పట్ల కఠినంగా వుండాలని. బ్యాలెట్ పత్రాల పంపిణీ, ఎన్నికల రోజున, చివరగా కౌంటింగ్ రోజున పెద్ద సంఖ్యలో బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని, సంబంధిత ఉన్నతాధికారులు ఎన్నికల నిర్వహణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని. ఎన్నికల వేళ ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించే విధంగా పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, పోలీస్ సిబ్బంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సీపీ తెలిపారు. ఈ సమావేశం డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్రనాయక్, కవిత, ఏ.ఎస్పీలు శుభం, చేతన్, ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా తో పాటు ఏసీపీలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# సాగులో ఉన్న భూములకే రైతు భరోసా.!

## వచ్చే యాసంగి నుంచే కొత్త విధానం

**వచ్చే యాసంగి నుంచే కొత్త విధానం.. శాటిలైట్ మ్యాపింగ్ ఆధారంగా సాయం**
**సర్వే , గ్రౌండ్ ట్రూత్ వివరాలతో పెట్టుబడి సాయం ఇచ్చే యోచనలో సర్కారు**
**వానాకాలం డేటానే ప్రామాణికం..**
**ఇప్పటికే అందుబాటులోకి వచ్చిన సర్వే వివరాలు**
**రాష్ట్రంలో ఉన్న పట్టా భూమిలో 20 లక్షల ఎకరాల్లో సాగు తేడా**
**త్వరలోనే ప్రభుత్వానికి అగ్రికల్చర్ వర్సిటీ తుది నివేదిక**

హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర ): రాష్ట్రంలో 'రైతు భరోసా' పంపిణీపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతున్నది. ఇకపై పట్టా ఉన్న ప్రతి భూమికీ కాకుండా, వాస్తవంగా సాగులో ఉన్న భూములకు మాత్రమే పెట్టుబడి సాయం అందించాలని యోచిస్తున్నది. రాబోయే యాసంగి సీజన్ నుంచే ఈ కొత్త నిబంధనలను అమలు చేసేందుకు కసరత్తు వేగవంతం చేసింది. వానాకాలం సీజన్‌లో జరిగిన సాగు వివరాలను ప్రాతిపదికగా తీసుకొని, అర్హులైన రైతులకు నగదు జమ చేయాలని భావిస్తున్నది. కేవలం కాగితాల్లో ఉన్న లెక్కలకే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతికతను ప్రభుత్వం రంగంలోకి దింపింది. అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన శాటిలైట్ మ్యాపింగ్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. రాష్ట్రంలో ఉన్న పట్టాభూమిలో 8–12% సాగులో తేడా(20 లక్షల ఎకరాలు) కనిపిస్తున్నట్టు తేలింది. శాటిలైట్ సర్వే వివరాలను సర్కారుకు అగ్రికల్చర్ యూనివర్సిటీ త్వరలోనే అందించనున్న నేపథ్యంలో ఈ డేటా కీలకంగా మారనున్నది. శాటిలైట్ ఆధారిత మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించడంతోపాటు గ్రౌండ్ లెవెల్‌లో పక్కాగా గుర్తించి, అర్హులకు మాత్రమే సాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది.




20 లక్షల ఎకరాలు ఖాళీ : అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 10,600 రెవెన్యూ గ్రామాల్లో పంటల విస్తీర్ణం లెక్కలు పూర్తి చేశారు. విలేజ్ రెవెన్యూ మ్యాప్‌లు లేని 870 గ్రామాలను మినహాయించి మిగిలిన ప్రాంతాల్లో విశ్లేషణ పూర్తిచేశారు. రాష్ట్రంలో సాగుకు యోగ్యమైన మొత్తం భూమి 1.53 కోట్ల ఎకరాలు కాగా, ఇందులో 8 నుంచి 12 శాతం వరకు అంటే సుమారు 20 లక్షల ఎకరాలకు పైగా భూమిని పంటలు వేయకుండా ఖాళీగా ఉంచినట్టు సర్వేలో తేలింది. గత వానాకాలం పంటల విస్తీర్ణానికి సంబంధించిన పూర్తి నివేదిక త్వరలోనే ప్రభుత్వం చేతికి అందనున్నది.

దేశంలోనే మొదటిసారిగా శాటిలైట్ ఆధారిత టెక్నాలజీతో పంటల విస్తీర్ణం లెక్కింపును చేపట్టగా.. నీటి లభ్యత తక్కువగా ఉన్న జిల్లాల్లో ఖాళీ భూముల శాతం అధికంగా ఉన్నట్టు తేలింది.

ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో సాగునీటి సౌకర్యాలు తక్కువ కావడంతో అక్కడ ఖాళీ భూములు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

నీటి వసతి మెరుగ్గా ఉన్న జిల్లాల్లో సాగు చేయకుండా ఉంచిన భూములు తక్కువగా ఉన్నట్టు అధ్యయనంలో తేలింది. ఒక గ్రామంలో 500 ఎకరాల సాగు యోగ్య భూమి ఉంటే, 400 నుంచి 450 ఎకరాల్లో మాత్రమే పంటలు వేస్తున్నారని శాటిలైట్ ఇమేజెస్ స్పష్టం చేశాయి.

92 శాతం కచ్చితత్వం: శాటిలైట్ సర్వేకు యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ఇమేజెస్‌ను ప్రతి 12 రోజులకు సేకరిస్తున్నారు. స్విట్జర్లాండ్‌కు చెందిన సార్ మ్యాప్ (ఎస్ఏఆర్ ఎంఏపీ) సంస్థతో ఒప్పందం చేసుకుని, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా డేటాను విశ్లేషిస్తున్నారు.

4 నెలల పంట కాలంలో 10 సార్లు శాటిలైట్ ఇమేజెస్ ఆధారంగా విశ్లేషణ చేసి, 92 శాతం కచ్చితత్వాన్ని సాధిస్తున్నట్టు క్షేత్ర స్థాయి పరిశీలనల్లో తేలింది.

ప్రభుత్వ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ సెంటర్లు, రిమోట్ సెన్సింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేసి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక సహకారంతో ఈ టెక్నాలజీని అమలు చేస్తున్నారు.

మున్ముందు సొంతంగానే ఈ వ్యవస్థను నడపాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

పంటల బీమా నుంచి పారదర్శకత వరకు : ఈ శాటిలైట్ మ్యాపింగ్‌తో పంట బీమా అమలులో రైతులకు నష్టపరిహారం సకాలంలో అందడమే కాకుండా, వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, కొనుగోళ్లు, అమ్మకాల్లో పారదర్శకత తీసుకురావడానికి ఉపయోగపడనుంది. ప్రభుత్వ పథకాలు అర్హులైన రైతులకే చేరేలా ఈ లెక్కలు సహాయపడతాయి. సాగు భూములను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవడానికి క్షేత్ర స్థాయి అధికారులు విశ్లేషణ చేస్తారని అధికారులు చెప్తున్నారు. చీడపీడలు, వరదలు, తుఫానుల వల్ల జరిగే పంట నష్టాన్ని అంచనా వేయడానికి కూడా ఈ టెక్నాలజీని వినియోగిస్తారు.

పైలెట్ ప్రాజెక్టు సక్సెస్.. రాష్ట్రవ్యాప్త అమలుకు సన్నాహాలు.. : గతంలో పంటల నమోదు కోసం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం.. 20 జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా శాటిలైట్ సర్వే నిర్వహించింది.

నిరుడు డిసెంబర్ 20 నుంచి 23 వరకు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, ఖమ్మం, కొత్తగూడెం, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట్, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఈ సర్వే జరిగింది. 144 మండలాల్లోని 318 క్లస్టర్లలో ప్రక్రియ పూర్తి చేసి, సాగు భూములను కచ్చితంగా లెక్కించారు.బి

ఇదివరకే నిర్ణయం : సాగులో ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించింది.

ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఇప్పటికే స్పష్టం చేశారు. సాగు భూముల గుర్తింపు కోసం శాటిలైట్ సర్వే నిర్వహిస్తారని, గ్రామాల్లో సర్వే నంబర్లవారీగా ఏఈవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి కచ్చిత వివరాలు సేకరించి లోటు పాట్లు సరిచేస్తారని సమాచారం. అగ్రికల్చర్ యూనివర్సిటీ రూపొందించిన పంటల వివరాలను ఈనెల 14 తర్వాత సర్కారుకు అందిస్తే, టెక్నికల్ కమిటీలో చర్చించి దీనిపై నిర్ణయం తీసుకోనున్నది.

# హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువుకు కొత్త కళ...!!

**- రూ.30 కోట్లతో సుందరీకరణ**
**కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్**



ఉప్పల్, ఫిబ్రవరి 07 ( విజన్ ఆంధ్ర):హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువును సమగ్రంగా అభివృద్ధి చేయడానికి చర్యలు ప్రారంభమయ్యాయి. రూ. 30 కోట్ల అంచనా వ్యయంతో ఉప్పల్ నల్లచెరువు తరహాలో సుందరీకరణ పనులు చేపట్టనున్నట్లు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు. ఈ మేరకు కాంట్రాక్ట్ పొందిన ఏజెన్సీ ప్రతినిధులు చెరువు పరిసర ప్రాంతాల్లో సర్వే నిర్వహించారు. చెరువులోకి మురుగు నీరు చేరకుండా ముందుగా డైవర్షన్ నాలా నిర్మాణం చేపట్టి, ఆపై వాకింగ్ ట్రాక్, సైక్లింగ్ ట్రాక్, గ్రీనరీ అభివృద్ధి, ఓపెన్ జిమ్‌లు, చెరువు మధ్యలో ఐలాండ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, హెచ్ఎంటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్దన్ యాదగిరి రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఫిబ్రవరి 11న పబ్లిక్ హాలిడే : కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి అర్బన్ : మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు, జిల్లాలో ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11, బుధవారం ప్రభుత్వ సెలవుగా ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఈ నెల 11న ఎన్నికలు జరగనున్న సంగారెడ్డి, సదాశివపేట, కోహీర్, జహీరాబాద్, నారాయణఖేడ్, జిన్నారం, ఆందోల్–జోగిపేట, ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ–ప్రైవేటు సంస్థలు, వ్యాపార సంస్థలకు పబ్లిక్ హాలిడే వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు జరగనున్న సంబంధిత మున్సిపాలిటీల పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు, వ్యాపార సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్, 1881 ప్రకారం వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని సంబంధిత యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.

# పది పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత శాతం సాధించాలి

**– జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 7 విజన్ ఆంధ్ర 10 వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత తో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు జిల్లాలోని అన్ని మండలాల విద్యాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని పాఠశాలల్లో చదువుతున్న ప్రతి పదవ తరగతి విద్యార్థి తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో వంద శాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పని చేయాలని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సంబంధిత సబ్జెక్ట్ ఉపాధ్యాయులు పాఠశాల వారీగా, సబ్జెక్ట్ వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఎస్ఎస్‌సీ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఈ నెల రోజుల పాటు ఏ విధమైన ప్రణాళికతో ముందుకు సాగుతారో వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని, దానికి అనుగుణంగా చర్యలు అమలు చేయాలని సూచించారు. పదవ తరగతి పాస్ కాకపోతే విద్యార్థుల భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని, అందువల్ల ప్రతి పాఠశాలలోని ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు బాధ్యతగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మాత్రమే కాకుండా, వాటిని మించేటట్లు ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, తరచూ పాఠశాలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపేలా ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా గణితం, భౌతిక శాస్త్రం, సైన్స్ వంటి సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. ఎఫ్ఏ–1 పరీక్షల్లో తక్కువ ఉత్తీర్ణత శాతం ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ప్రశ్నిస్తూ, విద్యార్థులు ఎందుకు ఫెయిల్ అవుతున్నారనే విషయంపై చర్చించారు. విద్యార్థులు రెగ్యులర్‌గా తరగతులకు హాజరు కావడం లేదని అధికారులు చెప్పగా,



దీనిపై స్పందించిన కలెక్టర్ పిల్లలు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి నెల రోజుల పాటు వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, దూర ప్రాంతాల నుంచి వచ్చే పదవ తరగతి విద్యార్థులకు అవసరమైతే నెల రోజుల పాటు హాస్టల్ వసతి కల్పించాలని సూచించారు. విద్యార్థులకు ఏ సబ్జెక్టులు కఠినంగా ఉన్నాయో గుర్తించి, సరైన ప్రణాళికతో ముందుకు సాగితే తప్పకుండా 100 శాతం ఉత్తీర్ణత సాధించవచ్చని అన్నారు. కేజీబీవీ పాఠశాలలు ఎట్టి పరిస్థితుల్లోనూ 100 శాతం ఫలితాలు సాధించాలని స్పష్టం చేశారు. విద్యార్థులు రెగ్యులర్‌గా పాఠశాలకు వచ్చేలా గ్రామ పంచాయతీ సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, స్వయం సహాయక సంఘాలతో సమన్వయం చేసుకొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని చెప్పారు. వెనుకబడిన విద్యార్థులకు తగినంత ప్రాక్టీస్ మెటీరియల్ అందించి, మోడల్ పేపర్లతో సాధన చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు ప్రతి పాఠశాలను సందర్శించి విద్యార్థుల పురోగతిని పర్యవేక్షించాలని, అలాగే ప్రీ–మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు 100 శాతం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల కుల, ఆదాయ ధ్రువపత్రాల కోసం తహశీల్దార్లతో సమన్వయం చేసుకొని ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంఓ సుధాకర్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ ప్రశాంత్, జిసిడివో అశ్రాఖాద్రి, అన్ని మండలాల విద్యాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం వినియోగించుకోవాలి...

**జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్**
**ఫిబ్రవరి 8న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్**

ఖమ్మం ఆర్ సి ఫిబ్రవరి –07 ( విజన్ ఆంధ్ర ): మున్సిపాలిటీల పరిధిలో ఓటరుగా నమోదై ఉండి, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న జిల్లా, ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగిం చుకునేందుకు వీలుగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు (ఫిబ్రవరి 8న) ఆదివారం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు మునిసిపాలిటీల పరిధిలో కేటాయించిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఖమ్మం రూరల్ ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్ లో, మధిర మున్సిపాలిటీలో మధిర ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్ లో, కల్లూరు మున్సిపాలిటీలో కల్లూరు జిహెచ్ఎస్ లో, వైరా మున్సిపాలిటీలో వైరా తహసీల్దార్ కార్యాల యంలో, సత్తుపల్లి మున్సిపాలి టీలో సత్తుపల్లి మున్సిపల్ కార్యా లయంలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఆయా మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తమకు కేటాయించిన కేంద్రాలలో తప్పనిసరిగా హాజరై పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత శాఖాధికారులు ఈ సమాచారాన్ని తమ శాఖ సిబ్బందికి అత్యవసరంగా తెలియజేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సుదీర్ఘ చరిత్రతో ప్రకాశిస్తున్న స్థానిక స్వపరిపాలన వ్యవస్థ


## సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి.సూర్యనారాయణ



ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర): స్థానిక స్వపరిపాలన సంస్థలైన గ్రామపంచాయతీలు, మునిసిపాలిటీలకు సుదీర్ఘ చరిత్ర ఉందని,ఆంధ్ర ప్రదేశ్ లో మునిసిపల్ (పట్టణ స్వపరిపాలన) వ్యవస్థ బ్రిటిష్ కాలంలోనే ప్రారంభమైనదని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ తెలిపారు. 1861 లో ఏర్పడిన భీమునిపట్నం మునిసిపాలిటీ దేశంలోనే రెండవ పురాతన మునిసిపాలిటీగా గుర్తింపు పొందిందని, 1867లో ఏర్పడిన ఆదోని మునిసిపాలిటీ రాయలసీమలో అత్యంత పురాతనమైనదని ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 1965లో 'ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం' ద్వారా పట్టణ పాలన క్రమబద్దం చేయబడింది. 1992లో జరిగిన 74 వ రాజ్యాంగ సవరణ ద్వారా పట్టణ స్థానిక సంస్థలకు( అర్బన్ లోకల్ బాడీస్) రాజ్యాంగ హోదా లభించింది. పట్టణ జనాభా ఆధారంగా మూడు రకాల సంస్థలు వున్నాయి. గ్రామం నుండి పట్టణంగా మారుతున్న ప్రాంతాలు నగర పంచాయతీలుగా,చిన్న పట్టణాలు పురపాలక సంఘాలు గా( మునిసిపాలిటీలు) గా, పెద్ద నగరాలు నగర పాలక సంస్థలు (మునిసిపల్ కార్పొరేషన్) గా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994 గ్రామీణ సంస్థల ఏర్పాటుకు, వాటి నిర్వహణకు వెన్నెముక వంటిది. 73వ రాజ్యాంగ సవరణకు అనుగుణంగా ఈ చట్టాన్ని రూపొందించారు. దీని ప్రకారం మూడంచెల వ్యవస్థ అమల్లో ఉంది. స్థానిక పరిపాలనలో ప్రాథమిక స్థాయి గ్రామపంచాయతీ, కొన్ని గ్రామపంచాయతీల కలయికతో మండల స్థాయిలో మండల పరిషత్ ఏర్పడుతుంది. స్థానిక స్వపరిపాలన వ్యవస్థలో జిల్లా పరిషత్ అత్యున్నత స్థాయిగా పేర్కొనవచ్చు. గ్రామపంచాయతీలో సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ఉంటారు. మండల పరిషత్ లో మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉంటారు. జిల్లా పరిషత్ లో జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) ఉంటారు. వీధి దీపాలు,పారిశుధ్యం, మంచినీటి సరఫరా, ప్రాథమిక విద్య,ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణ మొదలగు విధులను స్థానిక పరిపాలన సంస్థలు నిర్వహిస్తాయి. గ్రామపంచాయతీ వ్యవస్థను పరిశీలిస్తే స్వాతంత్ర్యనంతరం మద్రాసు గ్రామపంచాయతీల చట్టం 1950, హైదరాబాద్ గ్రామపంచాయతీ చట్టం 1956 అమల్లో ఉండేవి. బలవంతరాయ్ మెహతా కమిటీ సిఫార్సుల మేరకు 1959 నవంబర్ 1 వ తేదీన అప్పటి భారత ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ షాద్ నగర్ లో పంచాయితీరాజ్ వ్యవస్థను ప్రారంభించారు. దీంతో రాజస్థాన్ తర్వాత ఈ వ్యవస్థను అమలు చేసిన రెండవ రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ నిలిచింది. అప్పట్లో గ్రామపంచాయతీ, పంచాయతీ సమితి (బ్లాక్ ), జిల్లా పరిషత్ అనే మూడంచెల వ్యవస్థ ఉండేది. 1986లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హయాంలో పంచాయతీ సమితి (బ్లాక్) వ్యవస్థను రద్దుచేసి పరిపాలనను ప్రజలకు దగ్గర చేసేందుకు మండల ప్రజా పరిషత్ వ్యవస్థను ప్రవేశపెట్టారు.

# ఆశీర్వదించండి.. కార్పొరేటర్ గా గెలిపించండి

### 43 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి చిలువేరు జ్యోతి శ్రీనివాస్



మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 07,(విజన్ ఆంధ్ర) ఆశీర్వదించండి కార్పొరేటర్ గా గెలిపించండి అని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ నుంచి 43 వ డివిజన్ లో కార్పొరేటర్ గా పోటీ చేస్తున్న చిలువేరు జ్యోతి శ్రీనివాస్ ప్రజలను కోరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను డివిజన్లోని అర్హులైన ప్రజలకు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో ప్రజా పాలన ప్రగతి పథంలో దూసుకుపోతుందని అన్నారు. 43వ డివిజన్లో కార్పొరేటర్ గా పోటీ చేస్తున్న తమకు ఓటర్లు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. మంచిర్యాల పట్టణంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రజలకోసం మహాప్రస్థాన నిర్మాణం, సూపర్ స్పెషాలిటీ, మాతా శిశు హాస్పిటల్ భవనాల నిర్మాణం, కరకట్టల నిర్మాణం చేపట్టడమే కాకుండా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అరులైన వారికి అందిస్తున్నారని అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో 43 వ డివిజన్ నుండి పోటీ చేస్తున్న తమకు చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.


# కదం కదం కలుపుదాం.. కారు గుర్తుకు ఓటేద్దాం

### 57 వ డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేషన్ అభ్యర్థి శ్రీ రాముల మల్లేష్

మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 07,(విజన్ ఆంధ్ర)మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 57 వ డివిజన్ లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీరాముల మల్లేష్ ప్రచారం హోరేత్తుతుంది. కార్పొరేషన్ ఎన్నికల్లో 57 వ డివిజన్ నుంచి పోటీ చేస్తున్న శ్రీ రాముల మల్లేష్ కు ఓటర్లు బ్రాహ్మ రథం పడుతున్నారు. కారు గుర్తుకు ఓటేసి, భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెబుతున్నారు. ఈ సందర్భంగా 57 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేషన్ అభ్యర్థి మల్లేష్ మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని, మంచిర్యాల నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు చేసిన అభివృద్ధి మర్చిపోలేనిదన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ లో రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రోడ్లు, డ్రైనేజి లు, అధ్వణ్ణంగా మారాయని ఆరోపించారు. కార్పొరేషన్ ఎన్నికల్లో 57 వ డివిజన్ నుంచి గెలిపిస్తే వార్డుల్లో అభివృద్ధి ఏంటో చూపిస్తానని తెలిపారు. వార్డుల్లో త్రాగునిరు, డ్రైనేజిలు, సిసి రోడ్లు, విద్యుత్ దీపాలు, సంక్షేమ పథకాలు, పెన్షన్ లు తో పాటు అర్హులైన పేదలకు ఇండ్లు ఇచ్చే భాధ్యత తీసుకుంటానని భరోసా కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేకపొగ సామాన్యులపై దాడులు చేస్తూ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లో మంజూరైనా గోదావరి వంతెనను రద్దు చేయించిన ఘనత మన ఎమ్మెల్యేది అని పేర్కొన్నారు. 57 వ డివిజన్ లోకదం కదం కలుపుదాం కారు గుర్తుకు ఓటేద్దాం అన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి; జిల్లా కలెక్టర్ సత్యశారద

వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి07(విజన్ ఆంధ్ర);–మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్ధన్నపేట, నర్సంపేట మునిసిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల సామగ్రిని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్లు, సీల్స్, స్టేషనరీ, పోలింగ్‌కు అవసరమైన ఇతర సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఎక్కడా లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ నుంచి పోలింగ్ ముగిసే వరకు ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు అనుకూలంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల సామగ్రి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, స్ట్రాంగ్ రూములు, పోలింగ్ కేంద్రాల్లో



భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. అలాగే ఎన్నికల విధుల్లో నియమితులైన సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఎన్నికల శిక్షణలో ఇచ్చిన సూచనలను పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, మునిసిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్, ఆర్డీఓ కార్యాలయ డిఏఓ ఫణి కుమార్, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్, ఫిబ్రవరి 07, (విజన్ ఆంధ్రా); జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తులు స్వీకరిన్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్‌తో కూడిన వెబ్‌సైట్‌ను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. 2026-28 సంవత్సరాలకు గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయబడతాయని పేర్కొన్నారు. మీడియా యాజమాన్యాలు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని సూచించారు. ,ఆ జాబితాలో ఉన్న అభ్యర్థులు https://ipr.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 9వ తేదీ నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలో చీకట్లు తప్పవు

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**
**6వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కేతావత్ రాజేందర్ సింగ్ ప్రచార హోరు**
**చందు నాయక్ వ్యూహరచనతో తిరుగులేని శక్తిగా రాజు నాయక్..**
**గెలుపు మాదేనని ధీమా వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్**

రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 97(విజన్ ఆంధ్ర): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని, కాంగ్రెస్ అంటేనే కటిక చీకటి అని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 6వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి కేతావత్ రాజేందర్ సింగ్ (రాజు నాయక్) గెలుపును కాంక్షిస్తూ నిర్వహించిన భారీ ప్రచార ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎఈ సందర్భంగా వార్డు అంతటా గులాబీ జెండాలతో ప్రదర్శన నిర్వహించగా, బీఆర్ఎస్ శ్రేణులు, స్థానిక ప్రజలు డప్పు వాయిద్యాలతో, కోలాటాలతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు అపూర్వ స్వాగతం పలికారు. ఈ ప్రచార కార్యక్రమానికి మార్కెట్



కమిటీ మాజీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ ఈటె గణేష్, మిట్టు నాయక్, రాంపల్లి నాయక్ తదితర ముఖ్య నాయకులు హాజరయ్యారు.

అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం.. : ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. "గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ వెలుగులు జిమ్మగా, నేడు కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోతలు, ప్రజా సమస్యలు రాజ్యమేలుతున్నాయన్నారు. ముఖ్యంగా అన్ని వర్గాల వారిని నమ్మించి మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన విమర్శించారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని షాద్నగర్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఏ వార్డుకి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, బీఆర్ఎస్ పార్టీ మళ్ళీ రావాలని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. 6వ వార్డు సమగ్ర అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుపై ఓటు వేసి రాజేందర్ సింగ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి" అని పిలుపునిచ్చారు.

చందు నాయక్ వ్యూహంతో క్లీన్ స్వీప్.. : వార్డు ఇంచార్జ్, ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్ అత్యంత చాకచక్యంగా ప్రచార వ్యూహాలను రూపొందిస్తూ వార్డులో పార్టీని పటిష్టం చేస్తున్నారు. గల్లీ గల్లీలో తిరుగుతూ ప్రతి ఓటరును స్వయంగా కలుస్తూ అభ్యర్థి రాజు నాయక్ చేసిన సేవా కార్యక్రమాలను, మంచి తనాన్ని ప్రజలకు వివరిస్తున్నారు. ఎసర్పంచ్ చందు నాయక్ మాట్లాడుతూ.. రాజేందర్ సింగ్ (టిప్పర్ రాజు) గెలుపు ఇప్పటికే ఖాయమైందన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుండి వస్తున్న స్పందన చూస్తుంటే ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా దక్కవని అర్థమవుతోందన్నారు. వార్డు ప్రజల సమస్యలను తీర్చడమే లక్ష్యంగా పనిచేసే నాయకుడు రాజేందర్ సింగ్. ఆయనను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి వార్డు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారు" అని ధీమా వ్యక్తం చేశారు.

ప్రచారంలో వెల్లువెత్తిన జనసందోహం.. : ఈ కార్యక్రమంలో అభ్యర్థి కేతావత్ రాజేందర్ సింగ్ మాట్లాడుతూ.. తనకు అవకాశం ఇస్తే వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ ర్యాలీలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ రాజు నాయక్, మాజీ సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి, శేరిగూడ సర్పంచ్ రాజు నాయక్ అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చి "జై తెలంగాణ.. జై జై బీఆర్ఎస్" నినాదాలతో వార్డును హోరెత్తించారు.

# నిధులు కావాలంటే.. శ్రావణి గెలవాలి..

**జమ్మద్ ఖాన్, శ్రావణిల తోనే 10వ వార్డు అభివృద్ధి సాధ్యం..**
**వారిని దీవించండి.. గెలిపించండి..**
**పదవ వార్డులో ప్రజలతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**
**వార్డులో ఇంటింటి ప్రచారం చేసిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి, భీష్మ కిష్టయ్య**
**10వ వార్డులో ప్రజల బ్రహ్మరథం**



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 07(విజన్ ఆంధ్ర): వార్డు అభివృద్ధికి గతంలో ఎంతో చేశాం.. భవిష్యత్తులో ఇంకా చేస్తాం.. మీకు నిధులు కావాలంటే శ్రావణి రావాలి.. ఆమెను గెలిపించండి.. వార్డు అభివృద్ధిని నాకు వదిలిపెట్టండి.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. 10వ వార్డు అభ్యర్థి నడికూడ శ్రావణికి మద్దతుగా మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, భీష్మ కిష్టయ్యలతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సిలర్ గా శ్రావణి, కాంగ్రెస్ నేతగా జమ్రుద్ ఖాన్ నిరంతరం వార్డులోనే ఉండి వార్డు ప్రగతికి అంకిత భావంతో పని చేస్తారని అన్నారు. అభివృద్ధికి నిధులు ఇవ్వకపోతే తనతో కొట్లాడి నిధులు తీసుకువచ్చే సామర్థ్యం ఆ ఇద్దరికీ ఉందని పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి దిశగా పయనించాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సూచించారు. గతంలో బీఆర్ఎస్ కు ఓటు వేస్తే అభివృద్ధి పక్కన పెట్టారని, కౌన్సిలర్లకు రూపాయి నిధులు కూడా ఇవ్వలేదని ఆరోపించారు.

దున్నపోతుకు గడ్డి వేసి ఆవుపాలు పిండవద్దు
ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తూ..
కెసిఆర్ భాషలో చెప్పాలంటే దున్నపోతుకు గడ్డి వేసి ఆవుపాలు పిండవద్దు. అలాగే అధికారంలో లేని బీఆర్ఎస్ కు ఓటు వేస్తే అభివృద్ధి చేయదని, కాంగ్రెస్ మాత్రమే అభివృద్ధి చేయగలదని ఆయన పేర్కొన్నారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరించడంలో తాను ముందుంటానని, తనను నమ్మి తన అభ్యర్థులందరినీ గెలిపించాలని ఆయన కోరారు. ఈ విడత షాద్ నగర్‌లో చైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీ దేనని ఆయన స్పష్టం చేశారు. నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారుల ఆనందం : పదవ వార్డులో ఇందిరమ్మ లబ్ధిదారుల వద్దకు ఎమ్మెల్యే శంకర్ వెళ్ళినప్పుడు వారు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు సౌకర్యం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ లాంటి సంక్షేమ ఫలాలు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు ప్రచారం సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ వార్డులో సిసి రోడ్లు పూర్తి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల తర్వాత మరిన్ని ఇందిర ఇండ్లు వచ్చేలా చూస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జమ్మత్ ఖాన్, శ్రావణి, కాలనీ పెద్దలు పార్టీ అభిమానులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

**-అధికారం కోసం కాదు అభివృద్ధి కోసం మీ ముందుకు వస్తున్నా**
**- వార్డులో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా**
**- కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరుస్తా**
**- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో వార్డును అభివృద్ధి చేస్తా**
**- బిజెపి పార్టీ 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వి. స్రవంతి శ్యామ్ రెడ్డి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07 ( విజన్ ఆంధ్ర ) ;: మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుకు వేసి ఆశీర్వదించాలని 5వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి వి స్రవంతి శ్యామ్ రెడ్డి అన్నారు. శనివారం బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వి స్రవంతి శ్యామ్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని పేదవారికి అందేలా నా శాయ శక్తుల కృషి చేస్తానని అమె స్పష్టం చేశారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధికి అత్యధిక నిధులు తెస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు ఫార్మేషన్ రోడ్లు నిర్మాణం చేస్తానని స్పష్టం చేశారు. మీ కుటుంబంలో ఒక వ్యక్తిగా ఉంటానని అన్నారు. వార్డు ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. వార్డు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని వెల్లడించారు. నేను ఆశతో రావడం లేదని ఆశయంతో వస్తున్నానని ఆమె అన్నారు. ప్రపంచం మొత్తం నరేంద్ర మోడీ వైపు చూస్తుందని తెలిపారు. కౌన్సిలర్ గా ఆశీర్వదిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో 5వ వార్డుకు చెందిన బిజెపి నాయకులు, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్, ఫిబ్రవరి 07,(విజన్ ఆంధ్రా); ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని మాతా, శిశు ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌పేషంట్, ఔట్‌పేషంట్ వార్డులు, ఆపరేషన్ థియేటర్, రక్తపరీక్షల గది, స్కానింగ్ కేంద్రం, టీకాల గది, చిన్నారులకు పాలిచ్చే గది, మందుల గది, మరుగుదొడ్లు తదితర విభాగాలను పరిశీలించారు. పలు రిజిస్టర్లను తనిఖీ చేసి, అన్ని విభాగాల్లో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అవసరమైన టీకాలు, మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్నపిల్లల వైద్య విభాగాన్ని పరిశీలించి, నవజాత శిశువులకు మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. చికిత్సల కోసం వచ్చిన మహిళలతో మాట్లాడిన కలెక్టర్, ఆసుపత్రి లో అందుతున్న వైద్య సేవలపై వాకబు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలతో మెరుగైన వైద్యం అందుతుందని భరోసా కల్పించారు. పార్కింగ్ సమస్యలు లేకుండా చూడాలని, భద్రతా బందోబస్తు పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ తనిఖీలో ఆర్ఎంవో రమేష్, విభాగాధిపతి సరోజ, ప్రోగ్రాం ఆఫీసర్ సౌమ్య, డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ ధనలక్ష్మి, తహసిల్దార్ రాజు, వైద్యులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

నిర్మల్,ఫిబ్రవరి 07,(విజన్ ఆంధ్రా); మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై సంబంధిత నోడల్ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశ కీలకమని పేర్కొన్న కలెక్టర్, ఎన్నికలు నిష్పక్షపాతంగా, ఎటువంటి అంతరాయాలు లేకుండా జరిగేలా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ సిబ్బందికి సమగ్ర శిక్షణ ఇవ్వాలని, కౌంటింగ్ సిబ్బంది రాండమైజేషన్‌ను ఎన్నికల నిబంధనల ప్రకారం ఖచ్చితంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యాలెట్ బాక్సుల రవాణా, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, ఎన్నికల సామగ్రి సరఫరా వంటి అంశాల్లో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లో నిఘా వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, సీసీ కెమెరాలు, వీడియోగ్రఫీ, వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లను ముందుగానే తనిఖీ చేసి సిద్ధం చేయాలని ఆదేశించారు. సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు,



కౌంటింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు, వారి ప్రతినిధులు, సిబ్బందికి సౌకర్యార్థం హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ నెల 8, 9 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అన్ని సదుపాయాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, వివిధ శాఖల నోడల్ అధికారులు భోజన్న, శ్రీనివాస్, శంకర్, రమణ, విష్ణువర్ధన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సర్వరాజ్, ఈ డి ఎం నదీమ్, సిబ్బంది, పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి : జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు ఆసక్తి చూపేలా అవగాహన కల్పించాలని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ, అరణ్య శాశ్వత వ్యవసాయ సంస్థ ఆధ్వర్యంలో సి ఆర్ పి లు, కృషి సఖి లకు ఏర్పాటు చేసిన 5 రోజుల శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి సిద్ధమైన వ్యవసాయం చేసేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. ఆ దిశగా వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళిక రూపొందించాలని, ప్రకృతి సేద్యం చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కలుషితమైన పంటలు పండించడం, వాటిని ఆహార రూపంలో తీసుకోవడం ద్వారా మనిషి ఆరోగ్యం క్షీణించి రోగాల బారిన పడుతున్నారని, అధిక మోతాదులో యూరియా, డి ఏ పి ల వాడకాన్ని నియంత్రించుకోవాలని, పశువుల పేడ, ఇతర సేంద్రియ ఎరువులను వినియోగించి పంట సాగు చేయడం ద్వారా అధిక దిగుబడి సాధించాలని తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, సహాయ సంచాలకులు మనోహర్, మిలింద్ కుమార్, వ్యవసాయ, విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఫిబ్రవరి 11న పబ్లిక్ హాలిడే

**ఓటు హక్కు వినియోగానికి వేతనంతో కూడిన సెలవు**
**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.యం. సంతోష్**

గద్వాల ఫిబ్రవరి 07(విజన్ ఆంధ్ర): రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు, జిల్లాలో ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11 (బుధవారం) నాడు పబ్లిక్ హాలిడే ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11న ఎన్నికలు జరగనున్న గద్వాల, అలంపూర్, అయిజ, వడ్డేపల్లి మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ ˙ప్రైవేటు సంస్థలు, వ్యాపార సంస్థలకు పబ్లిక్ హాలిడే వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు జరగనున్న సంబంధిత మున్సిపాలిటీల పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు, వ్యాపార సంస్థల (ఫర్మ్‌లు)లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని సంబంధిత యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణకు వినియోగించే అన్ని ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థలకు ఫిబ్రవరి 10 (మంగళవారం) రోజు కూడా సెలవు ప్రకటించినట్లు తెలిపారు. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు కోసం వినియోగించే ప్రభుత్వ విద్యా సంస్థల భవనాలకు లెక్కింపుకు ముందు రోజు అయిన ఫిబ్రవరి 12 (గురువారం), లెక్కింపు రోజు ఫిబ్రవరి 13 (శుక్రవారం) రెండు రోజుల పాటు లోకల్ హాలిడే వర్తిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోరారు.

## ప్రైవేట్ పాఠశాలలలో బయోమెట్రిక్ క్ అప్డేట్లను త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 7 విజన్ ఆంధ్ర అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఉచిత బయోమెట్రిక్ అప్డేట్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని పాఠశాల విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారుజిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్‌డేషన్ అంశాలపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధ్యక్షతన శనివారం కలెక్టర్ కార్యాలయం లో వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ (ఖూాఏీజ) సమావేశం నిర్వహించారు. పాఠశాల విద్యాశాఖకు సంబంధించిన విద్యార్థుల ఆధార్ కవరేజ్ మరియు మ్యాశీడెటరీ బయో మెట్రిక్ అప్డేట్ (వీడీఖ) పై ప్రత్యేకంగా కలెక్టర్ సమీక్షించారుఅనాథ మరియు ఆశ్రయం గృహాల్లో ఉన్న ప్రతి పిల్లవాడికి ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఆధార్ నమోదు పూర్తి చేయాలని సూచించారు. 0-6 సంవత్సరాల పిల్లలలో. ప్రధానంగా జనన సర్టిఫికేట్ లేకపోవడం కారణంగా నమోదు జరగలేదని గుర్తించారు. జనన సర్టిఫికేట్లు జారీ చేసే శాఖలు వేగవంతం చేయడంతో పాటు సర్టిఫికేట్ తీసుకునే సమయంలోనే ఆధార్ నమోదు చేపట్టాలని సమావేశం లో నిర్ణయించారు. 18




సంవత్సరాల పైబడిన వారి ఆధార్ ధృవీకరణ కేసులు రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్నట్లు గమనించి, తహసీల్దార్లు రాష్ట్ర ధృవీకరణ పోర్టల్‌లో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో క్రింది అంశాలపై కూడా చర్చించారు సోషల్ వెల్ఫేర్ , మైనారిటీ శాఖల స్కాలర్‌షిప్‌లలో ఆధార్ సమస్యలుపీవీటీజీ (ఘు+) సముదాయాల ఆధార్ నమోదుట్రాన్స్‌జెండర్ వ్యక్తుల కొత్త నమోదు మరియు జెండర్ అప్డేట్100 సంవత్సరాలు పైబడిన వారి ఆధార్ ధృవీకరణప్రభుత్వ పథకాలు, పరీక్షలు మరియు ఇతర సేవల సమయంలో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రతి పౌరుడు తన ఆధార్ నమోదు మరియు అప్డేట్ పూర్తి చేసుకోవాలని జ ప్రజలకు విజ్ఞప్తి చేశారు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ప్రత్యేక శిబిరాలు మరియు సమీప ఆధార్ కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లాలో ప్రస్తుతం మీసేవ , జూజ, పోస్టల్ , బ్యాంక్స్ మరియు పాఠశాల విద్యాశాఖల ద్వారా వివిధ మండలాలలో కలిపి మొత్తం 118 ఆధార్ నమోదు/అప్డేట్ కేంద్రాలు పనిచేస్తున్నట్లు సమీక్షలో అధికారులు కలెక్టర్ కు వివరించారు. తహసీల్దార్ కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాలు, పిహెచ్‌సీలు మరియు ప్రభుత్వ కార్యాలయాలలో ఉన్న శాశ్వత నమోదు కేంద్రాల పనితీరును సమావేశంలో సమీక్షించారు ప్రస్తుతం పనిచేయని కేంద్రాలను తక్షణం ప్రారంభించేందుకు సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు అలాగే అడ్డాకల్,భూత్పూర్,మూసాపేట,మహబూబ్ నగర్ రూరల్,మహమ్మదాబాద్,కౌకుంట్ల మండలాలలో కొత్త శాశ్వత ఆధార్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, తెలంగాణ ఆధార్ ప్రాజెక్ట్ అధికారి నరేష్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా మహిళా,శిశుసంక్షేమ అధికారిణిజరీనా బేగం, సీపీఓ రవీందర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్రశేఖర్, పోలీస్, పోస్టల్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారులకు శిక్షణ

జయశంకర్ భూపాలపల్లి. ఫిబ్రవరి 7: మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు సంబంధించిన రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఐడిఓసి కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత పిఓలు, ఏపిఓలపై ఉందని పేర్కొన్నారు. పోలింగ్ రోజున ఎదురయ్యే పరిస్థితులు, ఓటింగ్ యంత్రాల నిర్వహణ, పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, ఎన్నికల నిబంధనలపై అధికారులకు విస్తృతంగా అవగాహన కల్పించారు.

# రైతు భరోసా : రైతు భరోసాపై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం..

**రైతుల ఖాతాల్లో డబ్బులు పడేది అప్పుడే..**
**వారికి మాత్రం షాక్..**
**రైతు భరోసాపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం**
**సాగులో ఉన్న భూములకే రైతు భరోసా**
**శాటిలైట్ మ్యాపింగ్ ఆధారంగా సాయం**
**వచ్చే యాసంగి నుంచే కొత్త విధానం**




హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర ): వానాకాలం, యాసంగి పంటల సాగు సమయంలో రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు తెలంగాణ సర్కార్ 'రైతు భరోసా' పేరిట అర్హులైన రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ. 6వేల చొప్పున జమ చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం యాసంగి సీజన్‌కు సంబంధించి రైతుల ఖాతాల్లో నగదు జమ కావాల్సి ఉంది. ఆ నగదు కోసం రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు. అయితే, రైతుభరోసా డబ్బులు ఎప్పుడు పడతాయనే అంశంపై ప్రభుత్వం ఇప్పటి వరకు స్పష్టమైన ప్రకటన చేయలేదు.. కానీ, తాజాగా.. రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలో రైతు భరోసా పంపిణీపై కీలక నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇకపై పట్టా ఉన్న ప్రతి భూమికీ కాకుండా, వాస్తవంగా సాగులో ఉన్న భూములకు మాత్రమే పెట్టుబడి సాయం అందించాలని ప్రభుత్వం యోచిస్తోంది. రాబోయే యాసంగి సీజన్ నుంచే ఈ కొత్త నిబంధనలను అమలు చేసేందుకు కసరత్తు వేగవంతం చేసింది. వానాకాలం సీజన్లో జరిగిన సాగు వివరాలను ప్రాతిపదికగా తీసుకొని అర్హులైన రైతులకు నగదు జమ చేయాలని భావిస్తున్నది. కేవలం కాగితాల్లో ఉన్న లెక్కలకే పరిమితం కాకుండా, ఆధునిక సాంకేతికతను ప్రభుత్వం రంగంలోకి దించింది. అగ్రికల్చర్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన శాటిలైట్ మ్యాపింగ్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. రాష్ట్రంలో ఉన్న పట్టా భూమిలో 8-12శాతం సాగులో తేడా (20లక్షల ఎకరాలు) కనిపిస్తున్నట్లు తెలిసింది. ఈ డేటా ఆధారంగా అర్హులకు మాత్రమే రైతు భరోసా నిధులు జమ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దేశంలోనే తొలిసారిగా శాటిలైట్ ఆధారిత టెక్నాలజీతో పంటల విస్తీర్ణం లెక్కింపును చేపట్టగా.. నీటి లభ్యత తక్కువగా ఉన్న జిల్లాల్లో ఖాళీ భూముల శాతం అధికంగా ఉన్నట్లు తేలింది. ఒక గ్రామంలో 500 ఎకరాల సాగు యోగ్యభూమి ఉంటే.. 400 నుంచి 450 ఎకరాల్లో మాత్రమే పంటలు వేస్తున్నారని శాటిలైట్ ఇమేజెస్ స్పష్టం చేశాయి. అయితే, ఈ శాటిలైట్ మ్యాపింగ్ తో పంట బీమా అమలులో రైతులకు నష్టపరిహారం సకాలంలో అందడమే కాకుండా, వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, కొనుగోళ్లు, అమ్మకాల్లో పారదర్శకత తీసుకురావడానికి ఉపయోగపడనుంది. సాగులో ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే స్పష్టం చేశారు.సాగు భూముల గుర్తింపు కోసం శాటిలైట్ సర్వే నిర్వహిస్తారని, గ్రామాల్లో సర్వే నెంబర్లవారీగా ఏఈవోలు క్షేత్ర స్థాయిలో పర్యటించి కచ్చిత వివరాలు సేకరించి లోటుపాట్లు సరిచేస్తారని సమాచారం. అగ్రికల్చర్ యూనివర్శిటీ రూపొందించిన పంట వివరాలను ఈనెల 14 తరువాత ప్రభుత్వానికి అందిస్తే.. టెక్నికల్ కమిటీలో చర్చించి దీనిపై నిర్ణయం తీసుకోనుంది.

## ౨౫ వ డివిజన్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అనునిత్యం కాలనీ అభివృద్ధికి కృషి చేస్తాను

### వేల్పురి శ్రావణి భరత్



ములుగు ఫిబ్రవరి 07;విజన్ ఆంధ్ర ప్రతినిధిమంత్రి సీతక్క నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతి కుటుంబ అభివృద్ధి సంక్షేమం కోసం పనిచేస్తుందని ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 09 వ వార్డు అభ్యర్థి వేల్పురి శ్రావణి భరత్ మాట్లాడుతూ 9వ వార్డులో వీధిలైట్లు, డ్రైనేజీ క్లియరెన్స్, వీధుల్లోని సమస్యలన్నింటినీ పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే మీకు కావాల్సిన అభివృద్ధి సంక్షేమం బాధ్యత మేము తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమం, అభివృద్ధి చేయాలనే తలంపుతో ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ ప్రతి ఒక్కరికి సంక్షేమానికి కృషి చేస్తుందని కొనియాడారు. మహా లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ఉచిత బస్ ప్రయాణం తో పాటు పేదలకు గృహ లక్ష్మీ పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు.నూతన మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు.ఎన్నికలు పూర్తికాగానే ఈ నిధులతో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల అభివృద్ధి కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి పాటుపడతానని, ప్రజలకు కుటుంబ సభ్యుల్లో ఒకడిగా ఉంటూ సమస్యల సాధనకు కృషి చేస్తానన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరి 11న సెలవు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : వనపర్తి జిల్లాలోని మున్సిపాలిటీలకు జరగనున్న రెండో సాధారణ ఎన్నికల దృష్ట్యా, పోలింగ్ రోజైన ఫిబ్రవరి 11 నాడు స్థానిక సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11 తేదీన మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా ప్రాంతాల్లో ఈ స్థానిక సెలవును ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలు జరగనున్న వనపర్తి జిల్లాలోని వనపర్తి, కొత్తకోట, పెబ్బేరు, ఆత్మకూరు, అమరచింత 5 మున్సిపాలిటీల పరిధిలో ఈ సెలవు వర్తిస్తుందన్నారు. పోలింగ్ రోజున అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ విద్యాసంస్థలతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థలకు (పాఠశాలలు మరియు కళాశాలలు) సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు ఎటువంటి ఆటంకం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## ఓట్ల లెక్కింపు పారదర్శకంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా నిర్వహించాలని, లెక్కింపు సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్త పడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం వనపర్తి జిల్లా ఐడిఓసి మీటింగ్ హాల్‌లో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియపై కౌంటింగ్ సూపర్‌వైజర్లు మరియు అసిస్టెంట్లకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ కౌంటింగ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా నిర్వహించాలని, లెక్కింపు సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. చెల్లుబాటు అయ్యే ఓట్లను, చెల్లుబాటు కాని ఓట్లను చాలా జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. ఒకసారి రిటర్నింగ్ అధికారి ఏదైనా ఓటును ఇన్వాల్యూడ్ ఓటుగా పరిగణిస్తే , దానిని మళ్ళీ పరిగణనలోకి తీసుకోకూడదని చెప్పారు. అభ్యర్థులు సరైన కారణాలతో లిఖితపూర్వక నోటీసు ఇచ్చినప్పుడు మాత్రమే రీ-కౌంటింగ్‌పై నిర్ణయం తీసుకోవాలని, దీనిపై తుది నిర్ణయం రిటర్నింగ్ అధికారిదేనని తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి అభ్యర్థి తరపున ఒక వ్యక్తికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ, కౌంటింగ్ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో టిఓటి శ్రీనివాసులు, ఆర్వోలు, ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాతో పిల్లల్లో ఏకాగ్రత లోపం!

### తాజా అధ్యయనంలో వెల్లడి



న్యూఢిల్లీ, : సోషల్ మీడియాపై గంటల తరబడి గడిపే పిల్లల్లో మానసిక ఆరోగ్యం, శక్తి సామర్థ్యాలు దెబ్బతింటున్నాయని, ఏకాగ్రత లోపిస్తున్నదని తాజా అధ్యయనం ఒకటి తేల్చింది. అమెరికా వ్యాప్తంగా పిల్లలపై జరిగిన ఓ అధ్యయనం ప్రకారం, స్మార్ట్‌ఫోన్‌పై తరుచూ స్క్రోలింగ్, నోటిఫికేషన్‌లను చూస్తూ గడపటం.. పిల్లల్లో 'ఏడీహెచ్‌డీ' వంటి లక్షణాల్ని (చంచల స్వభావం, పనిపై శ్రద్ధ లేకుండుట) పెంచుతున్నదని పరిశోధకులు గుర్తించారు. అమెరికాలో సగటున ప్రతి పిల్లాడు టీవీ, ఆన్‌లైన్ వీడియోలపై రోజూ సగటున 2.3 గంటలు, సోషల్ మీడియా కోసం 1.4 గంటలు, వీడియో గేమ్స్‌పై 1.5 గంటలు గడుపుతున్నాడట. అయితే ఇందులో సోషల్ మీడియా ఒక్కటే పిల్లల ఏకాగ్రతను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నట్టు పరిశోధకులు గుర్తించారు. అన్ని రకాల 'స్క్రీన్ టైమ్' పిల్లలపై ఒకేవిధమైన ప్రభావం చూపటం లేదన్న విషయం వీరి పరిశోధనలో తేలింది. స్వీడన్‌కు చెందిన కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్, యూఎస్‌కు చెందిన ఒరేగావ్ హెల్త్, సైన్స్ వర్సిటీ పరిశోధకులు సంయుక్తంగా ఈ అధ్యయనాన్ని నిర్వహించారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏం.ఆర్ సునీత

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :సైబర్ నేరాల పట్ల, బ్యాంకింగ్ వ్యవస్థ పనితీరు పట్ల అందరూ కూడా అవగాహన కలిగి ఉండాలి అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏం. ఆర్ సునీత అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన న్యాయస్థానంలోని ఉద్యోగస్తులకు సైబర్ క్రైమ్స్, డిజిటల్ సేఫ్టీ మరియు బ్యాంకింగ్ స్కీమ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత గారు మాట్లాడుతూ సైబర్ మోసగాళ్లు వీడియో కాల్స్ ద్వారా డిజిటల్ గా అరెస్టు చేశామని భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు కాజేస్తారు అని డిజిటల్ అరెస్టులు ఉండవు అని తెలియజేశారు. సులభంగా డబ్బు పొందాలని భావించి సైబర్ నేరస్తుల చేతిలో మోసపోవద్దని తెలియజేశారు. అదేవిధంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ గుర్తుతెలియని ఫోన్ కాల్స్ కు వన్ టైం పాస్వర్డ్ చెప్పవద్దని తెలియజేశారు. సైబర్ మోసానికి గురి అయిన వ్యక్తులు గంటలోపు 1930 కు కాల్ చేసి గోల్డెన్ అవర్ ను వినియోగించుకోవాలని సూచించారు. బార్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ఎత్తుకు పై ఎత్తు వేస్తూ, మోసాలకి పాల్పడుతున్నారని, బ్యాంకు వారు ప్రజలకి అవగాహన కల్పించి, వారిని సైబర్ నేరాల పట్ల అప్రమత్తం చేయాలని కోరారు. మరియు యూనియన్




బ్యాంక్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ మురళీకృష్ణ మాట్లాడుతూ పలు అంశాలు డిజిటల్ సేఫ్టీ, సైబర్ క్రైమ్స్ మరియు బ్యాంకింగ్ స్కీమ్స్ గురించి వివరించారు. అలాగే లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్, బ్యాంక్ మేనేజర్ లోకేష్ మరియు యూనియన్ బ్యాంక్ సిబ్బంది, బ్యాంకులోని పలు పొదుపు పథకాల గురించి, లోన్స్ గురించి మరియు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జ్ కళార్చన, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కార్తీక్ రెడ్డి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీలత, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ అశ్విని , బార్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, యూనియన్ బ్యాంక్ పానెల్ అడ్వకేట్ మోహన్ కుమార్, రిటైల్ హెడ్ నరేందర్ వర్మ, అసిస్టెంట్ ఎల్.డి.ఎం సాయి మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారథులు యువకులు

### కేయూ ప్రొఫెసర్ స్వర్ణలత




హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర)జానపద సాహిత్య సాంస్కృతిక కళలను భవిష్యత్ తరాలకు అందించే సాంస్కృతిక వారధులు యువకులేనని కాకతీయ యూనివర్సిటీ సమాజ శాస్త్ర ప్రొఫెసర్ స్వర్ణలత పిలుపునిచ్చారు. యువజన వ్యవహారాల శాఖ కేంద్ర ప్రభుత్వంమేరా యువ భారత్ డిపార్ట్మెంట్ వరంగల్ ఆధ్వర్యంలో హనుమకొండలోని బాలసముద్రంలో గల యూత్ హాస్టల్లో ఐదు రోజుల పాటు కేరళ రాష్ట్రానికి చెందిన యువత యువకులతో యువజన సమ్మేళన కార్యక్రమం గత మూడు రోజుల నుండి జరుగుతుంది. మూడవరోజు కార్యక్రమంలో భాగంగా కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మరియు సైన్ కళాశాల (కిట్స్) లో కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ మరియు కేరళ రాష్ట్రానికి చెందిన జానపద సాంస్కృతిక కళలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో కేరళ రాష్ట్రం నుంచి 37 మంది యువతి, యువకులు కేరళ సాంస్కృతిక కళలను ప్రదర్శించగా, కిట్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తెలంగాణ కళలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి మీరా యువభారత్ డిప్యూటీ డైరెక్టర్ అన్వే చింతల అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాకతీయ యూనివర్సిటీ సమాజ శాస్త్ర ప్రొఫెసర్ స్వర్ణలత హాజరై మాట్లాడుతూ ఇలాంటి అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమాల ద్వారా ఒక రాష్ట్రంలోని సంస్కృతి సంప్రదాయాలు మరియు ఆహారపు అలవాట్లు, కట్టుబాట్లు లాంటి అనేక విషయాలు మరొక రాష్ట్రానికి చాలా బాగా అర్థం అవుతాయి అని, ఒక రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలను మరొక రాష్ట్రం గౌరవించవలసిన అవసరం ఉందని, దీనివల్ల జాతీయ సమైక్యత, సోదర భావం, భిన్నత్వంలో ఏకత్వం లాంటి విషయాలు యువతకు అలవాడతాయని చెప్పారు. కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి, స్టూడెంట్ అఫైర్స్ డిన్ డాక్టర్.కే. శ్రీధర్, ఏన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. సతీష్ చంద్ర, మై భారత్ ఏపిఏ బానోత్ దేవి లాల్, మై భారత్ వాలంటీర్లు నవిన్ యాదవ్ , సురేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కేరళ బృందం కొత్తవాడలోని జరీ వస్త్రాల తయారీ విధానాన్ని తెలుసుకొని , చారిత్రక నగరమైన ఓరుగల్లు కోటను సందర్శించి, అక్కడనుండి రంగసాయిపేట లోని వారాహి హోం ఫుడ్ లో పిండి వంటల తయారీ విధానాన్ని తెలుసుకొన్నారు.

# ప్రజా ప్రభుత్వంతోనే పెబ్బేరు అభివృద్ధి

**పెబ్బేరు సంత స్థలాన్ని కబ్జా చేసిన అహంకారుల మాటలు నమ్మకండి**
**రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కేవలం పెబ్బేరు మున్సిపాలిటీకే 54 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టాం**
**మరో 10 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది**
**కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను అఖండ మెజారిటీతో గెలిపించాలని**
**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపు**





వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో పెబ్బేరు మున్సిపాలిటీలోని 12 వార్డులకు సంబంధించి 12 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని దాంతో పెబ్బేరు మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శు క్రవారం పెబ్బేరు పట్టణంలోని ఆరవ వార్డు ఏడు వార్డు,ఎనిమిది వార్డు,తొమ్మిది వార్డ్, పది వార్డ్, పదకొండు వార్డ్,12వ వార్డువార్డ్,వార్డులలో ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆరో వార్డు అభ్యర్థి ం.కృష్ణయ్య , ఏడో వార్డ్ అభ్యర్థి శివన్న, ఎనిమిది వార్డు అభ్యర్థి ం. సత్యనారాయణ , తొమ్మిది వార్డు అభ్యర్థి అక్కి శ్రీనివాస్ గౌడ్ ని, పది వార్డు అభ్యర్థి ఎం. బాలరాజుని, పదకొండు వార్డ్ అభ్యర్థి పర్వీనా బేగం గారిని, 12వ వార్డు అభ్యర్థి కే. లక్ష్మి గారిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శివసేన రెడ్డి, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ రావు తో కలిసి అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెబ్బేరు పట్టణంలోని 30 ఎకరాల సంత స్థలాన్ని కబ్జా చేసి విలువైన భూమిని సొంతం చేసుకోవాలని చూసిన ఓ మాజీ మంత్రి నేడు పెబ్బేరు పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేయడం సిగ్గుచేటుని ఆయన అన్నారు. పెబ్బేరు పట్టణంలో పదేళ్ల టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిందేమీ లేదని ఇందిరమ్మ రాజ్యం రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చాక కేవలం రెండు సంవత్సరాల లోనే పెబ్బేరు మునిసిపాలిటీలో కేవలం పెబ్బేరు మున్సిపాలిటీలోనే 54 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. పెబ్బేరు పట్టణంలోని మున్సిపాలిటీలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఉచిత విద్యుత్తు సన్న బియ్యం పంపిణీ మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం లాంటి అనేక సంక్షేమ పథకాలు నేడు ఇంటింటికి అందుతున్నాయని అన్నారు. అవినీతిపరుల మోసపూరిత మాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే పెబ్బేరు మున్సిపాలిటీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని వారు సూచించారు. కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేరు పట్టణ మాజీ అధ్యక్షులు వెంకట్రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలత, రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, గంధం రాజశేఖర్, సురేందర్ గౌడ్, రామచంద్ర రెడ్డి, సాయిచరణ్ రెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, యుగేందర్ రెడ్డి, యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకటరామిరెడ్డి, శ్రీహరి రాజు, రాజశేఖర్ రెడ్డి, పట్టణ మాజీ కౌన్సిలర్, మహిళలు,యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ శ్రమదానంలో పాల్గొనాలి

### గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7( విజన్ ఆంధ్ర ):ప్రతి ఒక్కరూ శ్రమదానంలో చురుకుగా పాల్గొని తమ చుట్టుపక్కల ఉన్న పరిసరాల పరిశుభ్రతకు బాధ్యత వహించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అన్నారు.శనివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనం నిర్వహించారు.

ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ యువతి-యువకులతో కలిసి పబ్లిక్ గార్డెన్ పరిసరాలలో శ్రమదానంలో పాల్గొని, పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ, వరంగల్‌ను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. శుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ కోఆర్డినేటర్ అన్వేష్, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, జీడబ్ల్యూఎంసీ అధికారులు, ఇతర శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో యువతి--యువకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడి అప్రజాస్వామికం

**కోదాడ పట్టణం 7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అనుచరుల దాష్టీకం.**
**డబ్బులు పంచుతుండగా వీడియోలు తీసిన కోదాడ జర్నలిస్టులు.**
**జర్నలిస్టులపై మూకుమ్మడిగా దాడి.**
**సెల్ ఫోన్లు గుంజుకుని వీడియోల తొలగింపు.**
**ఇద్దరు పారిపోగా ఒకరిపై విచక్షణ రహితంగా దాడి.**
**ఖండించిన జర్నలిస్ట్ సంఘాలు.**



కోదాడ, ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర):కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు మున్సిపల్ ఎన్నికల ప్రచారం సందర్భంగా డబ్బు పంపిణీ జరుగుతున్న దృశ్యాలను వీడియోల రూపంలో చిత్రీకరిస్తున్న జర్నలిస్టులపై అభ్యర్థుల అనుచరులు దాడికి పాల్పడిన ఘటన పట్టణంలో శనివారం కలకలం రేపింది. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు పంపిణీ చేస్తున్న దృశ్యాలను ప్రజల ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో జర్నలిస్టులు వీడియోలు తీస్తుండగా, అడ్డుకునేందుకు కొందరు దుండగులు దాడి చేసి భయభ్రాంతులకు గురిచేశారు. ఈ దాడిలో పలువురు జర్నలిస్టులు గాయపడ్డారు. ఈ ఘటనకు నిరసనగా బాధిత జర్నలిస్టులు కోదాడ పట్టణంలో శాంతియుత ర్యాలీ నిర్వహించి,జర్నలిస్టులపై దాడి చేసిన నిందితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో సిఐ ,డి ఎస్పీ కి వినతి పత్రాన్ని అందించి, ఫిర్యాదు చేశారు. జర్నలిస్టులపై దాడి ప్రజాస్వామ్యానికి ముప్పు అని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల వేళ జర్నలిస్టులపై దాడులు జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే ఇలాంటి చర్యలను సహించబోమని జర్నలిస్టు సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

# మధిరలో కాంగ్రెస్ రోడ్ షోకు అపూర్వ స్పందన





భట్టి విక్రమార్క రాకతో జనసంద్రంగా మారిన మధిర పట్టణమధిర, ఫిబ్రవరి 7, మధిర మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పాల్గొన్న రోడ్ షోకు పట్టణ ప్రజలు అపూర్వమైన స్పందన అందించారు.ఆయన రాకతో మధిర పట్టణం మొత్తం జనసంద్రంగా మారి పండుగ వాతావరణాన్ని తలపించింది.రోడ్ షో ప్రారంభమైన క్షణం నుంచే ప్రధాన రహదారులు ప్రజలతో కిటకిటలాడాయి.ప్రధాన జంక్షన్లు జనజాతరను తలపిస్తూ కాంగ్రెస్ అనుకూల నినాదాలతో మార్మోగాయి.ఎటు చూసినా ఉత్సాహం,భావోద్వేగాలు వెల్లివిరిశాయి.కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై రోడ్ షోకు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ జెండాలు రెపరెపలాడుతూ మధిర ప్రధాన రహదారులకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి.మహిళలు హారతులతో స్వాగతం పలుకగా, ఆడబిడ్డలు కోలాటాలతో ఆనందాన్ని పంచుకున్నారు. డప్పుల మోతలు,జనజేజేలు పట్టణాన్ని మార్మోగించాయి.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రోడ్ షో వెంట ప్రజలు బారులు తీరగా, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తామని ప్రజలు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు.ఈ రోడ్ షోతో మధిర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జోరు స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## టిజివో సంఘం డైరీ ని ఆవిష్కరించిన రవాణా శాఖ కమీషనర్ కె. ఇలశీబర్తి ఐఏఎస్, జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రమేష్



హైదరాబాద్, ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర ) : అధికారులకు, ఉద్యోగులకు మాత్రమే గాక ప్రతి ఒక్కరికి దైనందిని ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణా యాదవ్ అన్నారు. శనివారం ఆయన 2026 టిజివో హైదరాబాద్ జిల్లా దైనందిని రవాణా శాఖ కమీషనర్ కె. ఇలశీబర్తి ఐఏఎస్ కి, జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ రమేష్,శివలింగయ్య, చంద్రశేఖర్ గౌడ్ లకు బహుకరించారు. ఈ సందర్భంగా కృష్ణా యాదవ్ మాట్లాడుతూ.. నియమ నిబంధనలు, సాధారణ సెలవులు, వేతన వివరాల తో పాటు వ్యక్తిగత సమాచారాన్ని కూడా దైనందినిలో నిక్షిప్తం చేయడం ఓ హార్డ్ కాపీ లా ఉపయోగపడు తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టి జి ఓ హైదరాబాద్ జిల్లా శాఖ మహిళా అధ్యక్షురాలు మరియు వైస్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ మొబైల్ యాప్ ద్వారా తీసుకోవాలి

## జిల్లా వ్యవసాయ అధికారి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర):ఈ ఫర్టిలైజర్ యూరియా యాప్ అనేది మన జిల్లాలో రేపటినుండి అమలు లోకి వస్తుందనీ జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమీ మొబైల్ నెంబర్ ను ఉపయోగించి రైతులు యూరియా బుకింగ్ అప్ లో సులభంగా లాగిన్ అవ్వవచ్చు అని అన్నారు. జిల్లాలోని రిటైలర్ల వారీగా అందుబాటులో ఉన్న యూరియా బ్యాగులో ప్రస్తుత స్టాక్ ను ఎవరైనా తనిఖీ చేయవచ్చు అని యూరియా బుకింగ్ను పూర్తి చేయడానికి పట్టా భూ యజమానులు ఆర్వోఎఫ్ ఆర్ పట్టాదారులు నాన్ పట్టా రైతులు మరియు కౌలుదారులు మాత్రమే అర్హులు అని సూచించారు. మీ గుర్తింపును నిర్ధారించడానికి మరియు బుకింగ్ సురక్షితం చేయడానికి మీ పట్టా పాస్ బుక్ తో లింక్ చేయబడిన మొబైల్ నెంబర్ కు ఒక వన్ టైం పాస్వర్డ్ పంపబడుతుంద నీ తెలిపారు. రిటైలర్లు నివేదించిన రియల్ టైం స్టాక్ లభ్యత ఆధారంగా రైతులు యూరియా బ్యాగులను బుక్ చేసుకోవచ్చు అని అన్నారు. మీ బుకింగ్ విజయవంతంగా పూర్తి అయిన తర్వాత మీరు రిఫరెన్స్ కోసం ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడి రూపొందించబడుతుంది. మీ భూమిలో నమోదు చేయబడిన సాగు విస్తీర్ణం ఆధారంగా బుక్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయించబడుతుంది. పంపిణీ సమర్థవంతంగా నిర్వహించడానికి మీ సాగు విస్తీర్ణం ప్రకారం బుకింగ్లు నిర్దిష్ట విరామాలతో బహుళ విడతలుగా విభజించబడతాయి అని అన్నారు. జిల్లాలోని ఏదైనా రిటైలర్ లేదా పి ఎ సి ఎస్ నుండి బుక్ చేసుకున్న యూరియాను కొనుగోలు చేసే సౌలభ్యం మీకు ఉంది. మీరు మీ మొత్తం బుకింగ్ పరిమాణాన్ని వివిధ రిటైలర్ల నుండి పొందవచ్చు. సాగు ట్యాబ్ లో భూమి విస్తీర్ణం నమోదు చేసిన తర్వాత దానిని మార్చడానికి వీల్లేదు. బుకింగ్ కేవలం 24 గంటలు మాత్రమే యాక్టివ్ గా ఉంటుంది ఆ తర్వాత ఉపయోగించకపోతే స్టాక్ ను తిరిగి సిస్టం లోకి విడుదల చేయడానికి బుకింగ్ ఆటోమేటిక్గా గడువు ముగుస్తుంది. రైతులు గమనించాల్సింది ఏమనగా రేపటినుండి యూరియా కేవలం ఆప్ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉంటుంది . భౌతికంగా యూరియా డిస్ట్రిబ్యూషన్ జరగదు. అని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన ఆహారం అందించాలి

## జిల్లా కలెక్టర్ కె. హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర):ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శనివారం జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి వంటశాల, తరగతి గదులు, హాజరు పట్టికలు, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, భోజనశాల, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని, ఉత్తమ ఫలితాల సాధన దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో పాటు శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఉపాధి హామీ కార్యాలయాన్ని సందర్శించి కూలీలకు కల్పిస్తున్న పని దినాల రిజిస్టరు పరిశీలించి, పని దినాల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీలకు అర్హత ప్రకారం పని దినాలు కల్పించాలని తెలిపారు. మండలంలోని లక్ష్మీపూర్ గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలోని నర్సరీ నిర్వహణను పరిశీలించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల రక్షణకు చర్యలు తీసుకోవాలని, సకాలంలో నీటిని అందించి మొక్కలను సంరక్షించాలని నిర్వాహకులకు సూచించారు. మండలంలోని పులికుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉండాలని సూచించారు. గర్భిణులు, బాలింతలకు సమయానుసారంగా పరీక్షలు నిర్వహించి పోషక ఆహారం, అవసరమైన మందులు అందించాలని తెలిపారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. భూ భారతి రికార్డులు, వివిధ ధ్రువపత్రాలు, కళ్యాణ లక్ష్మి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, వివిధ పనుల కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కొండపల్లి గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలోని నర్సరీ నిర్వహణ పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలలో తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, వైద్యులు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాల అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం ప్రత్యేక నిధులు

**-రైల్వేస్టేషన్ అభివృద్ధి కోసం రూ.60 కోట్ల నిధులు తీసుకువచ్చానని**
**-మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్**




కాగజ్ నగర్ ఫిబ్రవరి07(విజన్ ఆంధ్ర):కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఎస్పీయం క్రికెట్ గ్రౌండ్లో ఈ రోజు మున్సిపల్ ఎన్నికల ప్రచార నిమిత్తం ఏర్పాటుచేసిన విజయ సంకల్ప సభలో ముఖ్యఅతిథిగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వమే మున్సిపాలిటీలకు నిధులు ఇస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీల అభివృద్ధి కోసం రాష్ట్రం చేసిందేమీలేదని తెలిపారు. కేవలం గ్రామాల అభివృద్ధి కాకుండా పట్టణాల అభివృద్ధి మీద ప్రత్యేక దృష్టి సారించి 15వ ఆర్థిక సంఘం మరియు అమృత్ పథకాల కింద కేంద్రం నిధులు కేటాయిస్తుందని తెలిపారు. డ్రైనేజ్ వ్యవస్థ మెరుగు పరచడం కోసం మరియు పారిశుద్ధ్య నిర్వహణ కోసం భారీగా నిధులు కేటాయిస్తుందని తెలిపారు.అనంతరం ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ గోడం నాగేష్ మాట్లాడుతూ తాను రైల్వేస్టేషన్ అభివృద్ధి కోసం రూ.60 కోట్ల నిధులు తీసుకువచ్చానని, పలు రైళ్లకు హాల్టింగ్ కల్పించామని, రైల్వే అండర్ బ్రిడ్జితో పాటు ఓవర్ బ్రిడ్జిలు కూడా నిర్మిస్తున్నామని తెలిపారు.అనంతరం సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఒకసారి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని,తద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులు సక్రమంగా వినియోగించుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో గాని 2 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో గాని పట్టణంలో ఒరిగింది ఏమీ లేదని, పట్టణం మురికివాడ లాగా తయారైందని తెలిపారు.ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణం కోసం మహారాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించి ప్రాజెక్టు నిర్మాణం కోసం కృషి చేయాలని, అలాగే బెల్లంపల్లి నుండి గడ్చిరోలి వరకు జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ గారికి ఎమ్మెల్యే గారు వినతి పత్రం అందజేశారు.ఈ విజయ సంకల్ప సభకు ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, మాజీ జిల్లా అధ్యక్షులు డా.కొత్తపల్లి శ్రీనివాస్, ప్రదీప్ రావు, మున్సిపల్ ఇంచార్జి భూమన్న, ఎస్టీ మూర్ఛ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట్నాక విజయ్, మాజీ జడ్పీటీసీ అరిగేలా నాగేశ్వర్ రావు, పీవీ రెడ్డి, సుహాసిని సిద్ధంశెట్టి, పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ కుమార్, మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ కొంద్ర మనోహర్ గౌడ్, కో కన్వీనర్ కొప్పుల శంకర్, గజానన్ అశోక్, చిలువేరు ప్రవీణ్, అరుణ్ లోయ, ప్రశాంత్, గంగాధర్ అన్ని వార్డుల భాజపా కౌన్సిలర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# విజయం వైపు దూసుకుపోతున్న కారు

## 7వ వార్డులో విజయం మాదే అంటున్న బైకని సునీత ఓదెలు



ములుగు ఫిబ్రవరి 07;విజన్ ఆంధ్ర ప్రతినిధి విద్య, విజ్ఞానం, యువత ఉత్సాహం ఈ మూడింటి సమ్మేళనమే బైకనీ సునీత ఓదెలు సత్యవతి రాథోడ్ ఆశీసులతో 07 వ వార్డ్ లో బీ ఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న యువ నాయకురాలు బైకని సునీత ఓదెలు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇంటింటి ప్రచారాన్ని ప్రధాన ఆయుధంగా చేసుకున్న ఆమె, ప్రతి గడపను తట్టుతూ ప్రజా సమస్యలను నేరుగా వింటూ ముందుకు సాగుతున్నారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, యువత ఉపాధి వంటి అంశాలపై స్పష్టమైన ప్రణాళికతో మాట్లాడుతున్న బైకని సునీత ఓదెలు ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోంది. ప్రత్యేకంగా మహిళలు, యువత ఆమె వెంట నడవడానికి ఆసక్తి చూపుతుండటం 07 వ డివిజన్ రాజకీయ వాతావరణాన్ని పూర్తిగా మార్చేస్తోంది. యువ నాయకురాలిగా సమస్యలను అధ్యయనం చేసి పరిష్కార మార్గాలు సూచించగల నాయకురాలిగా ఆమెపై ప్రజల్లో విశ్వాసం రోజురోజుకూ పెరుగుతోంది. "మాటలకే కాదు... పనికే ఓటు" అన్న నినాదాన్ని ఆచరణలో పెట్టాలన్న దృఢ సంకల్పంతో బైకని సునీత ఓదెలు ముందుకు సాగుతున్నారు. గతంలో కనిపించని కొత్త రాజకీయ సంస్కృతి, పారదర్శక పాలనకు నాంది పలుకుతానని ఆమె ప్రజలకు భరోసా ఇస్తున్నారు. ఇంటింటి ప్రచారంలో ప్రజలు స్వయంగా ముందుకు వచ్చి సమస్యలు చెప్పడం, ఆశీర్వాదాలు ఇవ్వడం బీ ఆర్ ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ స్పందనే 07 వ డివిజన్లో మార్పు తప్పదన్న సంకేతంగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. బైకనీ సునీత ఓదెలు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించి అభివృద్ధికి పాటుపడగలరని వార్డులో సిసి రోడ్లు, వేస్తామని మురికి నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని డ్రైనేజీలు ఏర్పాటు చేసి వీధులను అభివృద్ధి చేస్తామన్నారు పేదవారికి ఇండ్లు వచ్చేలా కృషి చేస్తామని చెప్పారు.

# ఈ నెల 9న కేటీఆర్ రాక..!

పరకాల : రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాన్ని ప్రజలు అప్పగిస్తే మోసం, దగా కోరు, చేతకాని పరిపాలన చేస్తున్న ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని మాజీ స్పీకర్, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదన చారి అన్నారు. శనివారం పట్టణంలోని లలిత కన్వెన్షన్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పరిపాలన ,చేతకాని పరిపాలనకు ఓట్లు వేసి ప్రజలు మోసపోతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో పరకాల ఎంతో అభివృద్ధి సాధిస్తే నేటి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాలనలో అభివృద్ధి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలనలో పరకాలకు వందల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి శంకుస్థాపనలు చేస్తే నేటి ఎమ్మెల్యే వచ్చిన నిధులను పక్కనపెట్టి తన ఇష్టమైన రీతిలో మార్చుకుంటూ అభివృద్ధి శిలాఫలకాలు వేస్తున్నారని అన్నారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కంటే పెద్ద మోసకారు ఎమ్మెల్యే రేవూరి అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీకి ఎక్కడ కారు కనపడిన ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. ఈనెల 9న పరకాల మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్నట్లు తెలుపుతూ ఉదయం 11:30 నుంచి స్థానిక బస్టాండ్ కూడలి నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సమావేశం పాల్గొని మాట్లాడుతారని అన్నారు.

## వేములవాడ మున్సిపాలిటీ 17వ వార్డులో బీజేపీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి

**బీజేపీ అభ్యర్థి కొండ్లెపు ముత్యం గెలుపే ధ్యేయంగా వికాస్ రావు గడపగడప ప్రచారం**




వేములవాడ ఆర్ సి ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర)వేములవాడ మున్సిపాలిటీ 17వ వార్డులో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం కొనసాగుతోంది. బీజేపీ నాయకుడు వికాస్ రావు ఆధ్వర్యంలో గడప గడపకు కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజలతో నేరుగా మమేకమవుతున్నారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి కొండ్లెపు ముత్యం గెలుపే ధ్యేయంగా పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయి. ఇంటింటికి వెళ్లి పార్టీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, స్థానిక సమస్యలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోందని, ఈ ఎన్నికల్లో 17వ వార్డులో బీజేపీ ఖచ్చితంగా విజయం సాధిస్తుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ప్రచారాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరాల నియంత్రనకు సిసి కెమెరాల ఏర్పాటు

## కెమెరాలను ప్రారంభించిన డిఎస్పీ సైదా నాయక్

సంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : నేరాలను అదుపు చేయడానికి ప్రత్యేక ప్రణాళికలు వేస్తూ నేరాలను నియంత్రించడానికి, జరిగిన నేరాలను నివృత్తి చేయడానికి కీలకంగా ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాదాన్యాతను ప్రజలకు వివరిస్తూ సిసి టివి కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని హద్నూర్ ఎస్ఐ సుజిత్ తెలిపారు. ఇందులో భాగంగానే న్యాల్కల్ మండలం చాల్కి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో 12 సీసీ కెమెరాలను జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ జహీరాబాద్ సబ్ డివిజన్ పరిధిలో భద్రతను మరింత పటిష్టం చేయాలనే ఉద్దేశంతో సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సీసీ కెమెరాలు నేరాలను నియంత్రించడంలో, ప్రజల భద్రతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని డిఎస్పీ తెలిపారు. ఈ ప్రారంభోత్స కార్యక్రమంలో జహీరాబాద్ రూరల్ సర్కిల్ సీఐ హన్మంతు, చాల్కి గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల నివారణకు అవగాహన ఒక్కటే మార్గం

**అత్యాశకు పోయి ఇబ్బందులకు గురి కావోద్దు**
**సైబర్ నేరాల నివారణకు జిల్లా పోలీసులతో కలిసి నడవండి : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

సంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 7 ( విజన్ ఆంధ్ర ప్రతినిధి) ప్రస్తుతం సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలలో ఆన్లైన్ మోసాలు అతిపెద్ద సమస్యగా మారాయి. సైబర్ నేరాల నుండి ప్రజలను రక్షించేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ, సైబర్ సెక్యూరిటీ బ్రాంచ్ ఆధ్వర్యంలో "సైబర్ జాగృత దివాస్", ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. గడిచిన సంవత్సర కాలంలో సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 1050 సైబర్ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన రూ. 35.72 కోట్లలో నుండి రూ. 7.36 కోట్లను హోల్డ్ చేసి, తిరిగి బాధితులకు అందించేలా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రకటనలో తెలిపారు. అమాయక ప్రజల బలహీనతే, సైబర్ నేరాగాళ్ల బలంగా వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ను వినియోగించి కొత్త పద్ధతుల్లో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు అన్నారు. సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని అనవసర లింక్ లను ఓపెన్ చేసి, ఇబ్బందులకు గురి కావొద్దని అన్నారు. ఈజీ మనికి అలవాటు పడి, అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడవద్దని, ఈజీ మని అంటే మోసం అని గుర్తించాలని అన్నారు. సైబర్ నేరాలకు గురిఅవుతున్న వారిలో విధ్యావంతులే అధికం అని, మల్టీ లెవెల్ మార్కెటింగ్, నకిలీ ట్రేడింగ్, పార్ట్టైమ్ ఉద్యోగాల, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ వంటి ఆన్లైన్ మోసాల పట్ల అవగాహ కలిగి ఉండాలని, మొదట డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపించి, ఆతర్వాత ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని గుర్తించాలన్నారు. డిజిటల్ అరెస్ట్ అంటే ఎవ్వరూ బయపడాల్సిన అవ్యయం లేదని, అసలు డిజిటల్ అరెస్ట్ ఉండదని అన్నారు. ఆన్లైన్ లో అపరిచిత్తులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, తెలియని లింక్స్, ఫిల్స్ ఓపెన్ చేసి మోసపోవద్దని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్)/48 గంటలలోపు 1930 కు కాల్ చేసి గాని, యన్.సి.ఆర్.బి. (https://www.cybercrime.gov.in) పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని ఎస్పీ గారు సూచించారు.

# బిజెపి బీఆర్ఎస్ కు ఓటు వేస్తే ఆ ఓటు చెత్తబుట్టలో వేసినట్లే

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్,



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 07ఈ నెల 9 నుండి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలిరాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిబంధనల ప్రకారంగా సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ తెలిపారు.

ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఒరిజినల్) జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు.మీడియా యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైటÙhttp://ipr.telangana.gov.i≋ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు.జిల్లా స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు.

## క్షయ నివారణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలుతీసుకుంటుంది

### సర్పంచ్ అజ్మీరా కళావతి నందు నాయక్



జన్నారం, ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర) : క్షయ నివా రణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుం టుందని జన్నారం గ్రామ సర్పంచ్ అజ్మీరా కళావతి నందు నాయక్ అన్నారు. ప్రధానమంత్రి టీబీ ముక్త్ అభియాన్ లో భాగంగా శనివారంరోజున జన్నారం గ్రామపంచాయతీ ఆవరణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 88 మందికి ఎక్స్రేలు 10 మందికి థెమడ పరీక్షల తోపాటు 50 మందికి హెచ్ ఐవి పరీక్షలు చేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పం చ్ అజ్మీరా కళావతి నందునాయక్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చ ర్యలు తీసుకుంటుందని ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఉమశ్రీ, ల క్ష్మీ, పంచాయతీ కార్యదర్శి శ్రీపాల్, వార్డు సభ్యు లు ఎస్ టీఎస్ సురేష్, ఎక్స్రే టెక్నీషియన్ ప్రవీణ్, పోచయ్య, రషీద్ ఖాన్, శుభక్త తదితరులు పాల్గొ న్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమలు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర)ఫిబ్రవరి 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఫిబ్రవరి 9 తేది నుండి 13 వ తేదిన ఓట్ల లెక్కింపు ఫలితాలు ప్రకటించే వరకు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 163 దీమీూ యాక్ట్ అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఐదుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండరాదని పెర్కొన్నారు. అదేవిధంగా ఎవరూ రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం చేయరాదని సూచించారు. ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినాఅతిక్రమించినా, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా డబ్బు, మద్యం ఉచిత కానుకల ద్వారా ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడంతో పాటు ఓటర్లను భయభ్రాంతులకు గురి చేయకూడదని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసు / ఫారెస్ట్/ కేంద్ర బలగాలు ంగార్డులు మరియు ఎస్ టి ఓ లకు నిషేధ అంక్షాలు నుంచి మినహాయింపు వుంటుందన్నారు. ఏదులాపురం, మధిర, వైరా, సత్తుపల్లి, కల్లూరు మునిసిపాలిటీ పరిధిలోఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను సిద్ధం చేశామన్నారు. ఎన్నికలలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ... పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని అన్నారు.పోలింగ్ సందర్భంగా ఓటర్లకు భద్రత రీత్యా ఎలాంటి సమస్యలు ఎదురైన డయల్ 100కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. 1.పోలింగ్ స్టేషన్ పరిధిలో ఐదుగురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడటం, ఊరేగింపులు చేయడం నిషేధం2.పోలింగ్ కేంద్రాలకు కిలోమీటర్ దూరం వరకు ఆత్మరక్షణ పేరుతో కర్రలు, తుపాకులు, మారణాయుధాలతో సంచరించడం నిషేధంలి3.బ హిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదు.4.ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆంక్షల సమయంలో మైకులు, స్పీకర్ల ద్వారా పాటలు పెట్టడం, ప్రజలను ఉ ద్దేశించి ప్రసంగాలు చేయడం నిషిద్ధంలి.5 . వ్యక్తులు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం,చట్టబద్ధమైన అధికారానికి భంగం కలిగించే లేదా ధిక్కరించే నేరానికి దారితీసే అవకాశం ఉన్న ఏదైనా ప్రసంగం నిషేధం

## బిజెపి బీఆర్ఎస్ కు ఓటు వేస్తే ఆ ఓటు చెత్తబుట్టలో వేసినట్లే

**అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం**
**కోరుట్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం ఖాయం మంత్రి ఉత్తమ్ కుమార్**
**బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది. : సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
**కోరుట్ల మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి : కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు**
**కోరుట్ల అన్ని రంగాల్లో వెనుకబడి పోవడానికి కారణం గత బిఆర్ఎస్ ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు.**




జగిత్యాల, ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర) బిజెపి బీఆర్ఎస్ కు ఓటు వేస్తే ఆ ఓటు చెత్తబుట్టలో వేసినట్లేదని రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు కోరుట్ల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని పలు కార్నర్ మీటింగ్లలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ చేయబోతుందన్నారు. మనం ఏ పని చేయాలన్నా చేతితోనే కాబట్టి మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి మీ చేతులతో తమ చేతులు కలపాలన్నారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ హైదరాబాదులో రేవంత్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గం లో జువ్వాడి నర్సింగ్ రావు లు పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమ కోసం కృషి చేస్తున్నారని కోరుట్ల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే కోరుట్ల మున్సిపాలిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి అత్యధిక నిధులు ఇప్పించే బాధ్యత నాదేనన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమ కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే మహిళలకు ఉ చిత బస్సు ప్రయాణం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలు అందజేయడం అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద ప్రజలు కూడా కడుపునిండా తినాలనే సంకల్పంతో రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణలోని 33 జిల్లాల్లో 120 మున్సిపాలిటీలు కార్పొరేషన్ లకు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో కోరుట్ల నియోజకవర్గంలో చేసింది శూన్యమన్నారు ఇటీవలే కోరుట్ల నియోజకవర్గానికి 18 కోట్ల 70 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని అట్టి నిధుల ద్వారా సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద మధ్యతరగతి ప్రజలకు అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అంటేనే సెక్యులర్ పార్టీ అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 13 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా మూడు కోట్ల 17 లక్షల మందికి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియాని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 70 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందన్నారు ఇరిగేషన్ సివిల్ సప్లై విషయంలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు అన్నారు. అనంతరం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని అందులో భాగంగానే అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు ప్రొసిడింగ్ పత్రాలు అందజేయడం రేషన్ కార్డులు అందజేయడం జరిగిందని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మున్సిపాలిటీల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మరిన్ని నిధులు సమకూర్చి మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం జువ్వాడి నర్సింగ్ రావు గారు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గము అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందంటే అది కేవలం స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప గడచిన పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు కోరుట్ల పట్టణ అటుచివరణ వెటర్నరీ కాలేజ్ ఎటు చివరన పాలిటెక్నిక్ కళాశాల ఫిల్టర్ బెడ్ నిర్మాణం త్రాగునీరు రోడ్లు డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేశారని అలాగే కోరుట్ల పట్టణంలో అత్యధికంగా 4500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసిన ఘనత స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు కే దక్కుతుందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 70 ఇండ్లు మాత్రమే నిర్మించి అందులో 10 ఇండ్లను అమ్ముకుందని అన్నారు మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు 600 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని ఇంకా ఇల్లు రాని వారు ఎవరైనా ఉంటే ఎన్నికల ముగిసాక అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా కృషి చేస్తామని అరేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా రేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే కోరుట్ల మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామన్నారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు ఎకిన్ పూర్ లో నిర్మించిన బ్రిడ్జి కూలిపోవడమే కాకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు కోరుట్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది అంటే అది కేవలం స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప గడచిన పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ చేసింది ఏమీ లేదని కేవలం కల్లబొల్లి మాటలతో కాలం వెల్లదీసిందే తప్ప ప్రజా అభివృద్ధి సంక్షేమంపై ఏనాడు దృష్టి సారించలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆయా వార్డుల ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపులో నిబంధనలు తప్పనిసరి,

### ఓట్ల లెక్కింపు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి,

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్**



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 07 ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ మునిసిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కౌంటింగ్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.నాగర్‌కర్నూల్ జిల్లాపరిధిలోనినాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీలలో ఈ నెల 13న నిర్వహించనున్న మునిసిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునుపురస్కరించుకుని కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ సహాయకులు తదితర సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపులో పాటించాల్సిన నిబంధనలు,అనుసరించాల్సిన విధానాలపై అధికారులకు అవగాహన కల్పించారు. బ్యాలెట్ పత్రాల ఓట్ల లెక్కింపు విధానం, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియపై మాస్టర్ ట్రైనర్ గోపాల్ నాయక్ శిక్షణ ఇచ్చారు. కౌంటింగ్ సిబ్బంది అడిగిన సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.., వార్డు వారీగా ఓట్ల లెక్కింపు పకడ్బందీగా జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపు రోజున ఉదయం 6 గంటలకల్లా సిబ్బంది తమ తమ కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వార్డు వారీగా ఏర్పాటు చేసిన టేబుళ్ల వద్ద పోటీ చేస్తున్న అభ్యర్థుల పార్టీల గుర్తుల ప్రకారం బాక్సులను సిద్ధం చేసుకోవాలన్నారు.ప్రతి 25 ఓట్ల లెక్కింపుతో ఒక కట్టగా తయారు చేసి, చెల్లిన ఓట్లను మాత్రమే పోలైన ఓట్లను సంబంధిత అభ్యర్థి గుర్తు ఉన్న బాక్సుల్లో వేయాలని కలెక్టర్ తెలిపారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభించి, అనంతరం పోలింగ్ కేంద్రాలు, వార్డుల వారీగా బ్యాలెట్ బాక్సులను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఓపెన్ చేయాలని సూచించారు.చెల్లని ఓట్లను గుర్తించి ప్రకటించే పూర్తి బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, నిబంధనల మేరకు సాగాలని కలెక్టర్ ఆదేశించారు.శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య సేవలను మరింత మెరుగుపరచాలి

**ప్రభుత్వాసుపత్రిలో డెలివరీలపై అవగాహన కల్పించాలి**
**పీ.హెచ్.సిలో ప్రసూతి సంఖ్య పెంచాలి**
**వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**





కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజా ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వివిధ సామాజిక ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమకూర్చిన అధునాతన పరికరాలను ఉపయోగిస్తూ రోగులకు మరింత విస్తృత సేవ అందించాలని అన్నారు. ఆస్పత్రుల్లో ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఉచిత మందుల వివరాల బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గైనకాలజీ, పిల్లల వైద్యులు, మెడికల్ ఆఫీసర్ల సమన్వయంతో గర్భిణీలు, శిశువులకు సేవలు అందించాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. శుక్రవారం సభలకు వైద్యాధికారులు హాజరై ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు లభించే ఉచిత పరీక్షలు, మందులు, చికిత్స పట్ల అవగాహన కల్పించాలని ఆదేశించారు. తద్వారా ప్రభుత్వాసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచవచ్చని సూచించారు. అతిగా బరువు తక్కువ ఉన్న చిన్నారులను గుర్తించి ఎన్.ఆర్.సికి రిఫర్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆస్పత్రులకు అత్యవసరంగా కావలసిన ఇతర పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఆసుపత్రుల్లో రోగుల అటెండర్లు కూర్చునేందుకు బెంచీలు తదితర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వయసును బట్టి చిన్నారులకు, శిశువులకు ఇవ్వాల్సిన అన్ని రకాల టీకాలను సమయం ప్రకారం ఇవ్వాలని ఆదేశించారు. టీకాల సమయం విషయంలో తల్లిదండ్రులను అప్రమత్తం తెలిపారు. ఇమ్యునైజేషన్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టీబీ పరీక్షల సంఖ్య పెంచి జబ్బు ఉన్న వారిని గుర్తించాలని, మందులు అందజేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి సనా, జి.జి.హెచ్ ఆర్.ఎం.ఓ నవీన ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

## కంకి కోడలు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 07 నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎలక్షన్ల పౌరులు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అభ్యర్థి 20వ వార్డు నుంచి కపిలవాయువు మానస గోపి పోటీ లో ప్రచారం కొనసాగిస్తూ. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పైన నిరంతర పోరాటం చేస్తూ అలుపెరగని పోరాట పార్టీగా దేశవ్యాప్తంగా ఆదరించబడిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కంకి కొడవలి గుర్తుపైన వార్డు ప్రజలు విద్యార్థులు విద్యావంతులు మేధావులు వివిధ రంగాల్లో ఉద్యోగస్తులు వ్యాపారస్తులు అత్యధిక మెజార్టీతో కంకి కొడవలి గుర్తు పై ఓటేసి గెలిపిస్తారని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం విశ్వబ్రాహ్మణులంతా పార్టీలకతీతంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కంకి కొడవలి గుర్తుకు అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపిస్తామని వాళ్లు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ సిపిఐ టౌన్ కార్యదర్శి కపిలవాయి గోపి, తిరుమల గోపాల్, పూసల సుధాకర్, చిన్నపాగ శ్రీనివాసులు, డి వెంకటస్వామి,అవుటగాలన్న, తదితరులు పాల్గొన్నారు.



## 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఆభివృద్ధిని విస్మరించారు

**ప్రధాని మోడీ తోనే దేశాభివృద్ధి**
**కార్పొరేషన్ ఎన్నికల్లో మంచిర్యాల లో కమలం వికసించాలి**
**మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేందర్ ఫడ్నవీస్**



మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 07,(విజన్ ఆంధ్ర) దేశంలో 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిని విస్మరించారని, ప్రధాని నరేంద్ర మోడీ వచ్చిన తర్వాతనే దేశాభివృద్ధి జరుగుతుందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా శనివారం ఎన్నికల ప్రచారంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేందర్ ఫడ్నవిస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఐబి చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో ఆయన ప్రసంగించారు. దేశంలో 70 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో అభివృద్ధి అటకెక్కిందని ఆరోపించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి నీ చూసి కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి మేయర్ స్థానాన్ని సొంతం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, కేసీఆర్, కేటీఆర్ అంతా ఒకటేనని దుయ్యబుటారు. ఓటుకు నోటు కేసులో ముద్దాయిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కేటీఆర్ ఏమి చేయలేకపోయారని ధ్వజమెత్తారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతున్నాయని తలాపున గోదావరి ఉన్నప్పటికీ కనీసం తాగడానికి నీరు కూడా అందడం లేదని అన్నారు. ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిఆర్ఎస్ ను గెలిపించినట్లయితే నిధులు అభివృద్ధికి నోచుకోవని వారి జేబుల్లోకి వెళ్తాయని విమర్శించారు. బిజెపిని గెలిపించి మేయర్ స్థానం కైవాసం చేసుకుంటే ఢిల్లీ నుంచి నేరుగా నిధులు మంచిర్యాల కే చేరుతాయని అంతేకాకుండా ప్రధాని మోడీతో మాట్లాడి ఈ జిల్లాను మరింత అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లే విధంగా కృషి చేస్తామని భరోసా కల్పించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో కమలం వికసించాలని పిలుపునిచ్చారు. మేయర్ స్థానం కైవాసం చేసుకున్న వెంటనే తానే సొంతంగా మహారాష్ట్ర నుండి చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని తీసుకొస్తానని, అది మంచిర్యాలలో ప్రతిష్టిస్తామని అన్నారు. అంతకుముందు పట్టణంలో స్థానిక లక్ష్మీనారాయణ మందిరంలో పూజలు చేసి భారీ ర్యాలీ చేపట్టారు.ఈ కార్నర్ మీటింగుకు బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ఐటీ శాఖ మంత్రి ఆశిష్ శిలాజీ, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేరవెల్లి రఘునాథ్, మేయర్ అభ్యర్థి గాజుల ముఖేష్ గౌడ్, బిజెపి శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మూడు సంవత్సరాల క్రితం మిస్సైన వ్యక్తి తిరిగి స్వంత గూటికి..

కరీంనగర్ : మూడు సంవత్సరాల క్రితం మిస్సైన వ్యక్తి తిరిగి స్వంత గూటికి.. మూడు సంవత్సరాల క్రితం మిస్సింగ్ అయిన వ్యక్తిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కరీంనగర్ రూరల్ పోలీస్‌లు స్వంత గూటికి చేర్చారు. వివరాలోకి వెళితే.. కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .. గోదావరిఖని గౌత మీనగర్, బేడగా బుడిగజంగం కాలానికి చెందిన పస్తం సురేష్ (32)మూడు సంవత్సరాల క్రితం తన భార్య అనూషతో ఉన్న అపోహల కారణంగా కరీంనగర్ పట్టణ పరిధిలోని దుర్శేడ్‌లో ఉన్న తన అత్తవారి ఇంటి నుండి వెళ్లిపోయి కనిపించకుండాపోయాడని సీఐ తెలిపారు. బాధితుని బంధువుల ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు స్థానిక విచారణలు, సాంకేతిక విశ్లేషణ, అంతర్రాష్ట్ర సమన్వయంతో నిరంతరంగా కఠినంగా ప్రయత్నాలు చేయడంతో మిస్సింగ్ వ్యక్తి విశాఖపట్నం అలాగే నేపాల్ దేశంలోని కాఠ్మండు ప్రాంతాలలో నివసిస్తున్నట్లు గుర్తించారు. నిరంతర ఫాలోఅప్ ,ఆధు నిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సమర్థవంతమైన సమన్వయంతో మిస్సింగ్ వ్యక్తిని నేపాల్ దేశంలోని కాఠ్మండులో విజయవంతంగా ట్రేస్ చేసి సురక్షితంగా కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో హాజరుపరిచినట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ కేసులో ప్రణాళికాబద్ధమైన చర్యతో చాలా చురుగ్గా.. వ్యవహరించిన సీఐ నిరంజన్ రెడ్డిని వారి బృందాన్ని పై అధికారులు ప్రశంసించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఇబ్బంది లేకుండా వైద్యం అందించాలి : జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



నల్లగొండ ఆర్ సి, ఫిబ్రవరి 07 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఇబ్బంది లేకుండా వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు. శనివారం దేవరకొండఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఔట్‌పేషెంట్ విభాగం, ఇన్‌పేషెంట్ వార్డులు, ఎమర్జెన్సీ విభాగం, లేబొరేటరీ, ఫార్మసీ, ప్రసూతి విభాగం ఎస్ ఎన్ సి వి వార్డు భోజనశాల, స్టోర్ రూమ్ తదితర సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. విధుల్లో ఉన్న నర్సులు, డాక్టర్లతో మాట్లాడి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉన్న బెడ్లు, ఆక్సిజన్ సౌకర్యం, వైద్య పరికరాల పని తీరును పరిశీలించారు. ఆస్పత్రి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఎవరెవరు లీవ్ లో ఉన్నారు ? ఎవరెవరు హాజరయ్యారని? సూపరింటిండెంట్ ను అడిగి తెలుసుకున్నారు .ఎమర్జెన్సీ వార్డులోని రోగులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. పెద్దబాయి తండాకు చెందిన బలరాం తో మాట్లాడుతూ ఆరోగ్యం ఎలా ఉంది? ఏమైంది ?హాస్పిటల్ కి ఎందుకు వచ్చారని అడగగా జ్వరంతో హాస్పటల్ కు వచ్చానని ఆస్పత్రి వైద్యులు సిబ్బంది బాగానే చూసుకుంటున్నారని చెప్పారు .జనరల్ వార్డు ఫిమేల్ కాన్పుల వార్డు తిరిగి హాస్పటల్ సౌకర్యాలు ఏ విధంగా అందుతున్నాయని ప్రజల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా? డాక్టర్లు ఇబ్బంది పెడుతున్నారా? మందులు సరిగా ఇస్తున్నారా? మంచిగా చూసుకుంటున్నారా? అని అడిగారు. హాస్పటల్ లో సౌకర్యాలు మంచిగా కల్పిస్తున్నారని చెప్పారు. కాన్పుల వార్డులో భోజనం ఎలా ఉందని, మంచిగా పెడుతున్నారా? గుడ్డు పెడుతున్నారా? డాక్టర్లు ఎన్నిసార్లు చూస్తున్నారు? చిన్న పిల్లలకు దోమలు కుట్టకుండా కిటికీలను మూసివేయాలని బాత్రూం కూడా శుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కిచెన్ పరిశీలించారు .వంటలు వండే వంట సామాగ్రి నూనె కారం అల్లం కందిపప్పులు పసుపు అన్ని పరిశీలించారు .మెనూ ప్రకారం భోజనం పెట్టాలని చెప్పారు. ఆస్పత్రి సిబ్బందికి సెలవులు ఆన్లైన్లో చేసుకోవాలని అందరూ బయోమెట్రిక్ వాడాలని ఆన్లైన్ ద్వారానే సెలవులు పొందాలని ఆఫ్లైన్ ద్వారా పొందే అవకాశం లేదన్నారు . ఐ సి యూ వార్డును జనరల్ వార్డును సపరేట్ చేయాలి ఐసి యూ వార్డును జాగ్రత్త వాడండి మందుల కొరత లేకుండామూత్ర శాలలు శుభ్రంగా ఉంచలన్నారు ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని, రోగులు మరియు వారి సహాయకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు, చిన్నారులు, వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎమర్జెన్సీ కేసుల్లో నిర్లక్ష్యం లేకుండా తక్షణ చికిత్స అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి ,ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ రవి ప్రకాష్, డాక్టర్ శంకర్, డాక్టర్ మోతిలాల్, నర్సింగ్ సూపర్డెంట్ అంబాదేవి కలెక్టర్ వెంట ఉన్నారు .

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర) : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ మున్సిపాలిటీ 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అందె మోహన్ తరుపున ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. వార్డులో ఇలాంటి సమస్య ఉన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో అందెమోహన్ పరిష్కరిస్తారని, ఎప్పటికీ అందుబాటులో ఉంటాడని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి అందె మోహన్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి అందె మోహన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి జరుగుతుందని, సమస్యల వలయంలో ఉన్న 14వ వార్డులో నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, షాద్ నగర్ అసెంబ్లీ అధ్యక్షుడు పులిమామిడి రాజేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అందె శ్రీకాంత్, కార్యదర్శి నరేందర్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు నిడదవెల్లి ఆమేన్, గుండాల అనిల్, నందిగామ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటాచారి, కొత్తూరు మండల అధ్యక్షుడు శివ గౌడ్, చౌదరిగుడా మండల అధ్యక్షుడు కుమార్, నందిగామ మండల ఉపాధ్యక్షుడు హరీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రదీప్, ఇసాక్,రాజేష్ రాహుల్, వంశీ, ఫిరోజ్, సచిన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# 9న మాజీ సైనికుల సమస్యల పరిష్కారం కోసం మెకనైజ్డ్ ఇన్ఫెంటే, రెజిమెంట్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 7 విజన్ ఆంధ్ర మాజీ సైనికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 9న జిల్లా కేంద్రంలోని సైనిక సంక్షేమ కార్యాలయంలో మెకనైజ్డ్ ఇన్ఫెంటే, రెజిమెంట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని మాజీ సైనికులు,వీరు జువాన్ల కుటుంబ సభ్యులకు సైనిక సంక్షేమ కార్యాలయంలో సమస్యలు పరిష్కారం కోసం మెకనైజ్డ్ ఇన్ఫెంటే, రెజిమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమస్యలు పరిష్కారం కోసం సైనిక సంక్షేమ కార్యాలయానీ వస్తున్నారని సైనిక సంక్షేమ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు ఎదుర్కొంటున్న పెన్షన్ సంక్షేమ సమస్యలు ఇంటి వద్దకే వచ్చి సమస్యలను సింగిల్ విండో పరిష్కారాలను చూపించుటకు ఉద్దేశించి సైనిక సంక్షేమ కార్యాలయానికి వస్తున్నారు .సుదీర్ఘమైన సమస్యల పరిష్కారం చూపిస్తారు. మాజీ సైనికులు,వీరు జువాన్ల కుటుంబ సభ్యులు వారిపై ఆధారపడి పెన్షన్ డాక్యుమెంటేషన్, సంక్షేమ సంబంధిత ఫిర్యాదులను పరిష్కరిస్తారుని తెలిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని మాజీ సైనికుల కుటుంబ సభ్యులందరు ఈనెల 09 ఉదయం 10 గంటలకు సైనిక సంక్షేమ భవన్ బండమీద పల్లి మహబూబ్నగర్ కు వచ్చి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# ఫిబ్రవరి 11న పోలింగ్ సందర్భంగా స్థానిక సెలవు

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07, (విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఫిబ్రవరి 11 (బుధవారం)న స్థానిక సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికలు జరిగే పురపాలక సంఘాల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలు ఆ రోజున మూసివేయబడతాయని పేర్కొన్నారు. ఉద్యోగులు, కార్మికులు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా దుకాణాలు, కర్మాగారాలు, పారిశ్రామిక సంస్థలకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు భారతీయ ఎన్నికల ఆంక్షలు అమల్లో ఉంటాయని కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచి అంటే ఫిబ్రవరి 9 సాయంత్రం 5 గంటల నుంచి బహిరంగ సభలు, ఊరేగింపులు నిషేధమని, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే విధంగా సినిమాలు, టీవీ లేదా ఇతర మాధ్యమాల ద్వారా ప్రచారం చేయరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలతో పాటు రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా జరిమానా విధించే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

# ప్రతి ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకొని, జిల్లాలో 100% పోలింగ్ నమోదుకు భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07, (విజన్ ఆంధ్ర ) ఆదిలాబాద్ జిల్లాలో 100% పోలింగ్ నమోదు లక్ష్యముగా (స్వీప్) ఓటర్ చైతన్య కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణలో(స్వీప్) ఓటరు చైతన్య కార్యక్రమాల్లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటో ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించి అధికారులతో కలిసి గ్రంథాలయం వరకు ఆటోలో ప్రయాణించారు. ఈ ఆటో ర్యాలీ 120 ఆటోలతో కలెక్టరేట్ నుండి ప్రారంభమై కలెక్టరేట్ కూడలి, వినాయక్ చౌక్, దేవిచంద్ చౌక్, అంబేద్కర్ చౌక్, నెహ్రూ చౌక్ ల 6మీదుగా జిల్లా గ్రంథాలయం వరకు అవగాహన కల్పిస్తూ ముందుకు సాగింది. అంతకుముందు ఆటోలకు స్వీప్ అవగాహన స్టిక్కర్ లను కలెక్టర్ అతికించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకొని, జిల్లాలో 100% పోలింగ్ నమోదుకు భాగస్వాములు కావాలని అన్నారు. స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఓటర్ చైతన్య కార్యక్రమాలు నిర్వహించి విస్తృత అవగాహన కల్పిస్తున్నామని, అందులో భాగంగా 'స్వీప్' ఆధ్వర్యంలో ర్యాలీలు, వాహనాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ నెల 11 న జరిగే మున్సిపల్ ఎన్నికల పోలింగ్ రోజు ఓటర్లు తమ వెంట ఓటర్ స్లిప్ తో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని తప్పనిసరిగా తీసుకురావలన్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో బీూ ల ద్వారా ప్రతి ఇంటికి పోల్ చిట్టీల పంపిణీ జరుగుతోందని తెలిపారు. దివ్యాంగులు, వృద్ధుల కోసం వీల్ చైర్లు, అవసరమైన చోట ట్రాన్స్‌పోర్ట్ (ఆటో) సౌకర్యం తో పాటు జిల్లాలో 5 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఓటర్లు ఎటువంటి భయం లేదా ప్రలోభాలకు లోనుకాకుండా స్వచ్ఛందంగా, నిర్భయంగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు. ఎవరైనా ఒత్తిడికి గురిచేసినా లేదా ప్రలోభాలకు గురిచేసినా వెంటనే పోలీస్ డయల్ 100 కు లేదా కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆటో డ్రైవర్లు, విద్యార్థులు,యువత, ప్రజలు, అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యకమంలో అడిషనల్ కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, డివైఎస్ఓ శ్రీనివాస్, నోడల్ అధికారులు మనోహర్, రాజలింగు, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ హరీంద్ర కుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్వేతా, తహసీల్దార్ శ్రీనివాస్, గ్రంథాలయ అధికారులు శ్రీనివాస్ రవాణా, మున్సిపల్, గ్రంథాలయం, ఇతర శాఖల సిబ్బంది, యువత, ప్రజలు, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మేము సైతం అంటూ జూలూరుపాడు జన సైనికులు

## ప్రశ్నించే తత్వం ప్రజాసేవకు అంకితం ఇదే జేనసేన సిద్ధాంతం జన సేన మండల అధ్యక్షులు ఉసికల రమేష్

జనసేన



జూలూరుపాడు ఫిబ్రవరి 8 (విజన్ ఆంధ్ర) కొత్తగూడెం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారానికి బయలుదేరిన జూలూరుపాడు మండల జనసైనికులు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి మున్సిపాలిటీ ఎన్నికలలో జనసేన పార్టీ ఎన్నికల బరిలో నిలిచింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో జనసేన పార్టీ బీఫామ్ తో 22 స్థానాలలో పోటీలో ఉండగా వారి గెలుపు కొరకు మున్సిపాలిటీలో బరిలో జనసేన అభ్యర్థులకు అండగా నిలుస్తాము అని జూలూరుపాడు మండలం నుండి జనసైనికులు, వీర మహిళలు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభిమానులు భారీగా తరలి వెళ్లనున్నామని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఉసికల రమేష్,మండల నాయకులు తాటికొండ చలపతిరావు, చలమల విజయ్ లు తెలిపారు. ఈ సమావేశానికితాటికొండ చలపతిరావు,చలమల విజయ్, పర్స నాగరాజు,పురేటి ఉదయ్ కిరణ్,సారంగి మల్లికార్జున్, గణప సాయి,ధర్మరాజుల బన్నీ,యాస రాకేష్, రేగుముడి పుల్లారావు, నిమ్మటూరి తరుణ్, మద్దిబోయిన యల్లేశ్వరావు, చేతుల సాయి కిరణ్ లు పార్టీ కార్యకర్తలు,జన సైనికులు హాజరయ్యారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

## - ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 7 విజన్ ఆంధ్ర మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే నే అభివృద్ధి వేగవంతంగా సాగుతుందని మహబూబ్నగర్ అర్బన్ రూరల్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ ఓటర్లను కోరారు. కార్పొరేషన్ పరిధిలోని 41 డివిజన్ లో ఆయన సతీమణి స్వప్న లక్ష్మణ్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్వప్నకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. శనివారం సద్దలగుండు, శ్రీనివాస్ ఆస్పిటల్ తో పాటు డివిజన్ పరిధిలోని ఓటర్లను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్నర్ సమావేశంలో ఆయన ఓటర్లను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా మహబూబ్నగర్ శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి కొనసాగుతున్నారని ఈ విషయాన్ని ఓటర్లు దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేస్తే అభివృద్ధి మరింత ఉత్సాహంతో చేస్తారని తెలిపారు. ఇతర పార్టీల నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. పనిచేసే వారికే బాధ్యతలు అప్పగించే విధంగా ప్రజలు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో 41 డివిజన్ ప్రజలు భారీగా పాల్గొని స్వప్న లక్ష్మణ్ యాదవ్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేయడం ఓటర్లను తమ వైపు ఆకర్షించుకునేలా ప్రచారం చేపట్టడం పట్ల డివిజన్ ప్రజలు ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 07, (విజన్ ఆంధ్ర) జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆదిలాబాద్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్‌తో కూడిన వెబ్‌సైట్‌ను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. 2026 28 సంవత్సరాలకు గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిం చబడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయబడతాయని పేర్కొన్నారు. మీడియా యాజమాన్యాలు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని సూచించారు. ఆ జాబితాలో ఉన్న అభ్యర్థులు https://ipr.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 9వ తేదీ నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.







# ప్రచారంలో దూసుకుపోతున్న కరీంనగర్ 51వ డివిజన్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బండారి వేణు...






కరీంనగర్, ఫిబ్రవరి 7 (విజన్ ఆంధ్ర ) : కరీంనగర్ లోని 51వ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బండారి వేణు ఇంటింటి ప్రచారం చేస్తూ.. బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. తనను గెలిపిస్తే కరీంనగర్ కార్పొరేషన్ కు కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ నిధులు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. ఆయన వెంట ప్రచార కార్యక్రమంలో నాయకులు, వార్డు ప్రజలు, మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com